ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003

ఉదయం ★ ★ Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి: 1 సంచిక: 208 :: సికిందరాబాద్, 30-4-1961 ఆదివారం :: 8 పేజీలు: 10 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రూ. 28-00	రు 28-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు 6-25
వెలకు	రు 2-85	రు 2-25

చలవ కండ్లజోళ్లు
మా కంటి స్పెషలిస్టుచే పరీక్షించబడి అమోదాన్ని పొందిన చలవ కండ్లజోళ్లు లభించును.
అందరికీ విక్రయించి అరికులు తక్కువకు వేయబడినవి
DASTOOR & SONS REGD.
87-బి, సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్.

లావోస్ సమస్యను సమితికి తీసుకువెళ్లాలని అమెరికా యోచన

యుద్ధ విరమణలో జాప్యంపట్ల ఆందోళన

స్టీవెన్‌సన్‌తో కెన్నెడీ సంప్రదింపులు

న్యూయార్కు, ఏప్రిల్ 29

లావోస్ యుద్ధ విరమణ సాధించే విషయంలో జరుగుతున్న జాప్యానికి ఆందోళన చెందుతూన్న అమెరికా, యీ సమస్యను ఐక్యరాజ్య సమితికి తీసుకువెళ్ళేందుకు అమెరికా యోచిస్తున్నది.

సమితిలోని అమెరికా ప్రధాన ప్రతినిధి అడ్లాయ్‌స్టీవన్సన్‌తో నిన్న జరిపిన అంతరంగిక సమావేశంలో అధ్యక్షుడు కెన్నెడీ యీ విషయమై చర్చించారు.

పై సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ లావోస్ విషయమై తాము అనేక పర్యాయాలు చర్చించుకున్నట్లున్నా, కొంత కాలంగా యీ సమస్యను సమితికి నివేదించే విషయం ఆలోచనలో వున్నదని స్టీవెన్సన్ అన్నారు.

వారాంతం వరకు తనకే ఎప్పటికప్పుడు వార్తలకై సంబంధపెట్టుకొనవలసిందిగా సమితిలోని అమెరికా ప్రతినిధివర్గం ప్రచార సాధనాలకు విలేకరులను కోరడంతో వార్తలవల్ల ఎక్కువ నెంది

లావోస్‌పై ప్రధానికి కెన్నెడీ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

లావోస్‌లోని తాజా పరిణామాలను వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాశారు.

లావోస్‌లో త్వరలో యుద్ధవిరమణ జరగాలనే తా నభిలషిస్తున్నానని కెన్నెడీ ఆ లేఖలో పేర్కొన్నారు.

పై విషయములను పత్రికా విలేఖరులకు వెల్లడిస్తూ శ్రీ నెహ్రూ తాను తన సమాధానాన్ని దౌత్యవర్గాల ద్వారా శ్రీ కెన్నెడీకి పంపించానని అన్నారు.

లావోస్‌లో యుద్ధవిరమణ జరుగనట్లు భారత రాయబార కార్యాలయాలు నూచించిందా అన్నప్రశ్నకు సమాధానంగా ప్రత్యేకంగా అట్టి వార్త లేమీ తనకు అందలేదనీ సూచనాప్రాయం మాత్రమే తెలిసిన దని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్‌లో యుద్ధవిరమణ జరుగకుండా జాగు అవుతున్నందుకు శ్రీ కెన్నెడీ తమ ఆందోళనను ఆ లేఖలో వెలిబుచ్చారని తెలుస్తున్నది

లావోస్‌లో యుద్ధవిరమణత్వరితగా జరగాలని పాథెట్ లావోలపై రష్యా, హనోయాలు కత్తిడి తేవచ్చునని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

పీన్‌పట్టణం పాథెట్ లావో కైవసం

పెకింగ్, ఏప్రిల్ 29

సౌవన్నఖేత్ రాష్ట్రంలో ముఖ్య కేంద్రమైన ముర్రాంగ్ పీన్‌ను పాథెట్ లావో దళాలు వశపరచుకొన్నట్టు "పాథెట్ లావోవాణి" రేడియో ప్రకటించినట్టు వివరైనా వార్తా సంస్థ నేడు తెలిపినది.

అమెరికన్ కమాండర్లనాయకత్వంలో యుద్ధం చేస్తున్న వియంటైన్ సైనికులలో కొందరిని హతమార్చినట్టు, తక్కినవారు పారిపోయినట్టు రేడియో ప్రకటించినది.

సీటో శోక్యం చేసుకుంటుందా?

నేడే సమావేశంలో పరిశీలన

బాంకాక్, ఏప్రిల్ 29

లావోస్ పరిస్థితిపై పరిశీలనకు గ్నేయాసియా కూటమి (సీటో) శ (ఆదివారం) ప్రత్యేక సమావేశ జరపగలదని అధికార వర్గాల ద్వారా నేడిక్కడ తెలిసినది.

యుద్ధ విరమణకు బ్రిటన్, రష్యాలు సంయుక్త విజ్ఞప్తి చేసిన నాటినుండి తా యీ ప్రభుత్వం ఏ రోజునైనా యుద్ధవిరమణ జరగవచ్చునని ఆశిస్తున్నది. మే ఒకటవ తేదీలోగా యుద్ధవిరమణ జరగాలని ఇప్పుడు గడువు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. జనీవాలో సీటో సభ్యులు గత మార్చి నెలలో విదేశాంగ మంత్రుల సమావేశం ఆమోదించిన తీర్మానంలోని అంశాలను అమలు పరుస్తారట.

చర్చలు జరిపటానికి 48 గంటలు గడువు

సౌవన్నఫౌమా ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 29

లావోస్ ప్రభుత్వం దేశంలో నిజంగానే శాంతి నెలకొనాలనుకుంటున్నపక్షంలో 48 గంటలలోగా ఎక్సింగ్ భావాంగ్‌కు తమ ప్రతినిధులను పంపాలని ప్రవాసంలో ఉన్న లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమా అన్నట్టు టాస్‌వార్తా సంస్థ లావోస్‌నుంచి ఒకవార్త పంపినది. ఎక్సింగ్ భావాంగ్ వామపక్ష లావోస్ ప్రభుత్వం కేంద్రస్థానం.

ఎక్సింగ్ భావాంగ్‌నుంచి పంపిన అవార్తలో టాస్‌వార్తాసంస్థ సౌవన్నఫౌమా ఒక విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఇలా అన్నట్టు తెలిసినది. మేము మరో 48 గంటలు ఎదురుచూస్తాము.

సౌవన్నఖేత్ ప్రజలు దేశంలో నిజంగానే శాంతి నెలకొనాలని కోరుతున్న పక్షంలో, ఇంతోటైనా జనీవాలో జరిగిన సభ సిద్ధాంతులు చేసిన విజ్ఞప్తిని లిక్కలోకి తీసుకోదలచుకొన్నట్లయితే తమ ప్రతినిధులను ఆక్కడికి పంపితీరాలి.

శ్రీ ఫౌమా ఎత్తిన విలేకరుల గోష్ఠిలో పనంగిన్నున్నవారు అయిన పవతిసోకరుకు హడ్‌టోలావో నాయకుడు అయిన ప్రిన్స్ సౌవానోవాంగ్ అక్కడ ఉన్నారని టాస్ తెలిపినది.

నివేదిక పాఠంపై ఏకాభిప్రాయం

లావోస్ పర్యవేక్షక సంఘం కార్యక్రమ ప్రగతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

సహాధ్యక్షులకు పంపే ముసాయిదాపై చర్చ జరపటానికి నేడిక్కడ సమావేశమైన లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం 2 గంటల 40 నిమిషాల చర్చ అనంతరం నివేదిక పాఠంపై మొత్తం మీద అంగీకారం కుదిరినట్టు ప్రకటించినది.

శుక్రవారంనాటి సమావేశంలో పర్యవేక్షక సంఘం నివేదికలో ఉండవలసిన అంశాలపై శీఘ్ర గతిని ఒక నిర్ణయాలు గైకొన్నది. నిన్న రాత్రి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. సేన్ శ్రమవడి చర్చదోరణిని దృష్టిలో ఉంచుకొని ముసాయిదాను సిద్ధపరచారు.

లావోస్‌లో యుద్ధ విరమణపై పర్యవేక్షణ జరపటానికి తమకు అప్పగించవలసిన పనులు, విధుల గురించి ఈ నివేదికలో సలహాలు ఉంటాయి.

నేటి సమావేశానంతరం విడుదల చేసిన అధికార ప్రకటనలో ముసాయిదాకు సోమవారం నాడు తుది స్వరూపం ఇవ్వడం జరుగుతుందని దానిని వెంటనే లండన్, మాస్కోలకు పంపడం కూడా జరుగుతుందని ఆశాభావం వ్యక్తపరచబడినది.

రేపు సంఘ సమావేశం జరగదు నివేదిక ముసాయిదాను తమ ప్రభుత్వాలకు అనుమతికోసం పంపుకోవాలని కెనడా, పోలిష్ ప్రతినిధులు కోర్కెను ప్రకటించినట్టు తెలిసినది

నేటి సమావేశంలో పరిశీలనకు వచ్చిన నివేదిక ఉద్దేశ్యం నివేదిక అని, ప్రతినిధులందరూ వెలిబుచ్చిన అభిప్రాయాలను పొందుపరుస్తూ మా పొందించబడినది నివేదికలో చర్చలకు సంబంధించిన అంశాల గురించి, దాని తీరును గురించి కూడా సభ్యులమధ్య ఏకాభిప్రాయం కుదిరినది.

సంఘసమావేశంతరోజు ఉదయమే జరగవలసినది కాని, కెనడా ప్రతినిధి తమ ప్రభుత్వం పంపిన ముఖ్యనిదేశాలను చదవవలసిన సమయం కావాలని కోరినందుకు మధ్యాహ్నం 3 30 గంటలకు సమావేశాన్ని వాయిదా వేశారు.

ఇది ఇలా ఉండగా సభ్యదేశాల ప్రత్యామ్నాయ ప్రతినిధులు ప్రధాన సైనిక సలహాదారులతో కూడుకొన్న సైనిక ఉపసంఘం ఈ రోజు ఉదయ సమావేశమై యుద్ధతంత్ర సిబ్బంది సమస్యలను పరిశీలించినది.

ఈ చర్చల సమయంలో పర్యవేక్షక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్ సేన్ కూడా ఉన్నారు.

రవాణా, సమాచార, ప్రసార ఏర్పాట్లగురించి వివరంగా పరిశీలనలు జరిగినవి. ఇందునిమిత్తం పంపే సిబ్బందిలో అధికభాగం భారతీయులే ఉంటారు.

పార్టీ ఉపనాయకుని ఎన్నిక వాయిదా

ప్రధాని తమ నిర్ణయాన్ని త్వరలో సచివాలయానికి తెలియపరుస్తారట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుని ఎన్నికను పార్లమెంట్ వచ్చే సమావేశానికి వాయిదా వేయవచ్చునని నేటిరాత్రి ఇక్కడ తెలిసినది.

శుక్రవారంనాటి సమావేశంలో పార్టీచేత తమకునముచితమనితోచిన చర్యగైకొనటానికి (ఎన్నిక వాయిదా వేయటంతోసహా) సంపూర్ణాధికారం పొందిన ప్రధాని నెహ్రూ ఎన్నికను వాయిదా వేయాలని త్వరలోనే పార్టీ సచివాలయానికి సూచిస్తారట.

ఈ విధంగా ఎన్నికను వాయిదా వేసిన ఫలితంగా తమకు లభించే మూడు నాలుగు నెలల గడువులో ప్రధాని ఉపవాయక్షత్వానికి తోలిమెట్టు అనే భావాన్ని తొలగించగల పరిష్కారానికి రావటానికి నభ్యులు ప్రతిపాదించిన వివిధ ప్రతిపాదనలను పరిశీలిస్తారు

బీహార్‌లో కాంగ్రెస్ పరిశీలకులు

ముఖ్యమంత్రి ప్రత్యర్థివర్గంవారి నియామకం

పాట్నా, ఏప్రిల్ 29

వచ్చే జనవరిలో ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను నిర్ణయించటానికి గాను బీహార్ రాష్ట్రంలోని 18 కాంగ్రెస్ జిల్లాలకు కాంగ్రెస్ ఎన్నికల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ కయ్యూం అన్సారీ నేడు 18 మంది పరిశీలకులను నియమించెను.

ఈ 18 మందికూడా బుధవారం నాడు ప్రదేశ్ ఎన్నికల సంఘ సమావేశంలో మాజీ రెవెన్యూ మంత్రి కె. బినహాలక్ వాదించిన జాబితాలో ఉన్నవారే ముఖ్యమంత్రి బినోదానంద్‌ఝా అయిన నిహచరులు నలుగురు ఆ నాటి సమావేశంలోనుంచి నిష్క్రమించిన తర్వాత ఎన్నికల సంఘం ఆ జాబితాను ఆమోదించినది.

మహారాష్ట్రలో సిమెంట్ కొరత

బొంబాయి, ఏప్రిల్ 29

మహారాష్ట్రలో సిమెంట్ కొరతవల్ల భవన నిర్మాణ కార్యక్రమాలు నత్రించిపోయాయని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

యుద్ధవిరమణ చర్చలపట్ల పాథెట్ లావో నిర్లక్ష్యం

సంప్రదింపులకు వెళ్లిన వియంటైన్ అధికారి ఎదురుచూస్తూ వుండవలసిన పరిస్థితి

వియంటైన్ ఏప్రిల్ 29

యుద్ధవిరమణ గురించి నమ్యానికు అనుకూలదళాలతో చర్చలు జరపటానికిగాను లావోస్ ప్రభుత్వశాఖాధికారి ఒకరు లువాంగ్ ప్రబాంగ్ వియంటైన్ రోడ్డు పై తిరుగుబాటు దారుల ఆధీనంలో ఉన్న ఒక స్థావరం బయట ఎదురుచూస్తూ ఉన్నారని అయితే ఫలితం లేకపోయిందని పశ్చిమ వర్గాలవారు ఈ రోజు రాత్రి ప్రకటించారు.

ఆ అధికారి పేరు వెలువరించలేదు ఆయన తలకెక్కిన టోపీతో తిరుగుబాటు దారుల సావదానిధ్యానికి భారత అధికారితో యుద్ధవిరమణపై సంప్రదింపుకొరకు వెళ్లారు పాథెట్ లావోస్ వరాలూరు పన్నారని ప్రభుత్వం ఆరోపించినది

పశ్చిమరాజధాని వియంటైన్‌లో యుద్ధవిరమణ విజ్ఞప్తికి పాథెట్ లావోస్ నమ్యాధానం కోసం ఎదురు చూస్తూ ఉన్న సమయంలో నే అటు వాళ్ళతో లావో ప్రతినిధులు ఆశాభంగాన్ని ఆశించిమించి ఆశ్చర్యపడుతూ ఉన్నారు.

ఇదిలా ఉండగా వియంటైన్ నుండి వచ్చిన సమాచారం ప్రకారం ఆ ప్రాంతాలను ఆక్రమించుకుంటూ ముందుకు సాగుతున్నట్టు తెలుస్తున్నది

మ్యాన్లి, ఏప్రిల్ 30

నేపథ్యంలో రాష్ట్రపతి డా కె. రాజేంద్రప్రసాద్ ఒక అత్యవసర సందేశం పంపారు.

అల్జీరియా విప్లవ నాయకుడంలరి లొంగుబాటు

అల్జీర్స్, ఏప్రిల్ 29

అల్జీరియా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన రెండు గుమ్మటం దళాల నాయకులు, మూడు వైమానిక దళాల నాయకులు అందరూ గూడా అధికారులకు లొంగిపోయినట్టు నేడు అధికార ప్రకటన వెలువడింది.

ఆవరెల్ హారిమన్ వియంటైన్ రాక

వియంటైన్, ఏప్రిల్ 29

అధ్యక్షుడు కెన్నెడీ సంబారాయబారి అవరెల్ హారిమన్ నేడు వియంటైన్ చేరుకున్నారు.

విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ హారిమన్ సీటో సమావేశంలో పాల్గొనటానికి అంకారావచ్చినతను విదేశాంగ కార్యదర్శి డీన్‌రస్క్ వియంటైన్ వెళ్ళవలసినదిగా అదేశించాడనన్నారు.

ఆయన రేపులువాంగ్ ప్రబాంగ్ వెళ్ళి ప్రధాని ప్రిన్స్‌తాలో ఒప్పు ప్రభువులతో చర్చలు జరుపుతారు

ఘనా, గినీ, మాలీల యూనియన్

అక్రా, ఏప్రిల్ 29

ఘనా, గినీ, మాలి దేశాలను కలిపి లాంఛనంగా ఆఫ్రికన్ రాజ్యాల యూనియన్‌ను ఏర్పరుస్తూ ఆ మూడు రాజ్యాల అధ్యక్షులు నేడొక ఒడంబడికపై సంతకాలు చేశారు

డాక్టర్ క్వామెన్‌క్రూమా(ఘనా) సేకు టూరే (గినీ). మాడిబో కీటా (మాలి) ఈ సంతకాలు చేశారు.

మాలీసమాఖ్య నుండి మాలి విడిపోయిన తర్వాత గత డిసెంబర్ నెలలో అంతకుముందే ఏర్పడిన ఘనా, గినీ యూనియన్‌లో మాలీ కూడా చేరడంతో ఈమూడురాజ్యాల యూనియన్ ఏర్పడినది.

ఈ మూడు దేశాలకు ఉమ్మడి అరిక, ద్రవ్యవిధానాలు ఉంటాయి. ఉమ్మడి రాయబారులు కూడా ఉంటారు.

పేదినం రోజున కార్మికులకు సెలవు

హైదరాబాద్, ఏప్రిల్ 29

ప్రభుత్వ కర్మాగారాలన్నింటిలోనూ తగినంత మంది కార్మికులు ఉండవలసి కోరినటయితే, వారు మే దినోత్సవాలలో పాల్గొనటానికి వీలుగా, మే 1 న సెలవుగా ప్రకటించవలసిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాల అధికారులకు తాకీదులను పంపించినవి. ఐతే అధికారులకు, ఉద్యోగులకు ఇంకొక సెలవు దినంగాను పనిచేయటానికి కార్మికులు అంగీకరించిన పక్షంలోనే సెలవు ఇవ్వబడుతుంది ఇదే విధానాన్ని అనుసరించమని పరిశ్రమలకు ప్రభుత్వాలు సందేశాలను కూడా ప్రభుత్వం పంపింది ప్రయివేటు సంస్థల యజమానులు సహకరిస్తారని ఆశించవలసి ఉంటుంది.

టాగోర్ శతజయంత్యుత్సవ సందర్భంగా మే 7 వ తేదీనాడు తపాలాశాఖ జారీచేస్తున్న ప్రత్యేక తపాలాబిళ్ళ.

విజయవాడ కాజీపేట మధ్య రైళ్ల రాకపోకలకు ఆటంకం

విజయవాడ, ఏప్రిల్ 29

సెంట్రల్ రైల్వేలోని కాజీపేట-విజయవాడల మధ్య కొండపల్లి స్టేషన్‌కు 10 మైళ్ళ దూరంలో రైలు మార్గం దెబ్బతిని వున్నందున గూడ్సు బండి కొన్ని వాగన్లు పటాలు తప్పినవి. ఈ కారణంగా ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేశారు. ఢిల్లీ-హైదరాబాద్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను, హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడలో నిలిపివేశారు. కాజీపేట నుండి విజయవాడ వైపు రైళ్లు కొండపల్లి స్టేషన్‌కు ఎగువన నిలిపివేశారు.

త్వరలోనే మార్గం బాగుచేసి రైళ్ళ రాకపోకలు యథాప్రకారం సాగిస్తామని సెంట్రల్ రైల్వే అధికారులు తెలియజేస్తున్నారు.

సమితి, కాంగోదళాల మధ్య ఘర్షణ

ముగ్గురు ఘనాసైనికుల మృతి, 60మంది నిర్బంధం: పోర్ట్‌ఫ్రాంక్విలో సంఘటన

లియోపాల్డ్‌విల్లి, ఏప్రిల్ 29

పోర్ట్‌ఫ్రాంక్విలో సమితిదళాలకు, కాంగోలీ సైనికులకు మధ్య నిన్న జరిగిన పోరాటంలో ముగ్గురు ఘనాసైనికులు ఇద్దరు కాంగోలీ సైనికులు ప్రాణాలుకోల్పోయారు.

లియోపాల్డ్‌విల్లికి తూర్పు దిక్కున 500 మైళ్ళ దూరంలోవున్న పోర్ట్‌ఫ్రాంక్విలో జరిగిన ఈ సంఘర్షణలో ఉభయ పక్షాలకు ప్రాణనష్టం కలిగిందని సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు. అన్నారు.

పోర్ట్‌ఫ్రాంక్విలో ఉన్న60 మంది ఘనా సైనికులకు తోడుగా ఉండటానికి అక్కడికి వెడుతున్న ఘనాదళం పై కాంగోలీ సైనికులు దాడి జరిపారట

లులువాబర్గ్ రాష్ట్ర మంత్రి పోర్ట్‌ఫ్రాంక్వి రావటంతో ఈ సంఘర్షణ జరిగినట్టు భావిస్తున్నారు. సమితితో కలిసి అయన విద్యేషవర్గాలకు పూనుకొంటాడని కాంగోలీ సైనికులు అనుమానించారట.

ఈ సంఘర్షణతో ధ్వంసమైన పోర్ట్‌ఫ్రాంక్వి కార్యాలయానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయినవి.

గత పదిరోజులుగా అప్రాంతంలో బలూబా, లులువా తెగల మధ్య ఉద్రిక్తత తీవ్రంఅవుతూ ఉన్నది

పోర్ట్‌ఫ్రాంక్విలో ఘనాసైనికులతో వచ్చివస్తున్న ఒక బ్రిటిష్ అధికారిని కాంగోలీలు ఎత్తుకుపోయారు. అయన వెంటఉన్న ఇద్దరు స్కీడిష్ అధికారులను కూడా వారు నిర్బంధించారట.

పటణంలో ఉన్న 60 మంది ఘనా సైనికులను నిరాయుధులనుచేసి కాంగోలీలు నిర్బంధించారని కూడా ధృవపడినది

వారిని విడుదల చేయించటానికి సంప్రదింపులు జరుగుతున్నాయి బహుశా వారిని లియోపాల్డ్‌విల్లికి పంపివేస్తారు.

పోంబేకు గృహ నిర్బంధం

లియోపాల్డ్‌విల్లి, ఏప్రిల్ 29

కటాంగా అధ్యక్షుడు మోయిసే పోంబే ప్రస్తుతం ఈ కటాంగా రాష్ట్ర రాజధాని ఎలిజిబెత్‌విల్లిలో గృహ నిర్బంధంలో ఉన్నట్టు నేడిక్కడ అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసినది.

రెండు రోజులు విమానాశ్రయంలోగడిపిన అనంతరం అక్కడ నుంది ఊరిలోకి రావటానికి అంగీకరించింది. పోంబే ఈక్వటర్ రాష్ట్ర రాజధాని ఎకిబ ఇంటికి వెళ్లారు ఆ తర్వాత ఆ ఇంటి చుట్టూ కాంగోలీ సైనికులు కావలా ఏర్పాటు చేశారు.

పంచాయితీ సమితి సాయీ సంఘాలు

విడివిడిగా ఎన్నికలు జరగాలని సవరణ

హైదరాబాదు, ఏప్రిల్ 29

పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల సాయీసంఘాల సభ్యుల ఎన్నికల నిబంధనలు (1959) కు చేసిన సవరణ ప్రకారం పంచాయితీ సమితి సంఘ, వివిధ స్థాయీసంఘాలకు ఒక్కొక్కదానికి ప్రత్యేకంగా ఎన్నికలు జరుపవలసి వుంటుంది.

పంచాయితీ సమితుల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలైన వెంటనే ఆ సాయీ సంఘాలకు ఒక్కొక్కదానికి ఎన్నికలు జరుపవలసి వుంటుంది

ఎన్నికల షెడ్యూల్‌లోనూ 30 రోజులు మించి జాగు జరుగకూడదు.

భారతదేశానికి 33 కోట్ల మార్కుల రుణం

పశ్చిమ జర్మనీలో ఒప్పందంపై సంతకాలు

బోన్, ఏప్రిల్ 29

తృతీయ పంచవర్ష ప్రణాళిక కోసం భారత దేశానికి పశ్చిమ జర్మనీ నేడు 33 కోట్ల మార్కుల రుణాన్ని ఇచ్చినట్టు పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ ప్రకటించినది.

ఈ రుణానికి సంబంధించిన ఒప్పందంపైభారతరాయబారి శ్రీ పి. ఎ. మీనన్ నేడిక్కడ సంతకాలు చేశారు.

ఈ రుణంలో 10 కోట్ల మార్కులు భారతదేశం స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చు. తక్కిన 23 కోట్ల మార్కులు మాత్రం రూపేక్ లా ఎక్సిమ్ జర్మన్ సంస్థలు నిర్మిస్తున్న పారిశ్రామిక వసుల బయ్యలకు మాత్రమే వినియోగించుకోవలసి ఉంటుంది.

పొగాకు ఉత్పత్తిదారులకు రుణాలు

హైదరాబాదు, ఏప్రిల్ 29

గుంటూరుజిల్లా ఒంగోలుతాలూకా ఉత్పత్తిదారులకు పప్పు బుంగుడు బండి, బుణాలు బుంగారు పెట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ తెరకుతీసి. విశ్వనాథరెడ్డి ప్రకటించారు

ఈ వ్యవహారం ఇంకా పూర్తిగా పరిశీలనలోలేదని భారతరిజర్వుబాంకు అధికారులకు పంపిన సూచనల నమూనా ఆధారంగా పలు సంస్థలతో ఈ బుణాలు నిర్ణయం అవుతుందని వుందని శ్రీ రెడ్డిగారు పత్రికా విలేకరులకు తెలియజేశారు

భారత రిజర్వుబ్యాంకులో వ్యవసాయిక పనుల ప్రధానాధికారి శ్రీ దైదా రాజు వ్యవసాయశాఖ తెరకు. రాష్ట్ర సహకారశాఖ పర్యవేక్షణ పై సంయుక్త సమితుల ఒంగోలు తాలూకా పొగాకు ఉత్పత్తి అయిన ప్రాంతాలలో వీరు ఈ మధ్యనే పర్యటించారు అనిగూడా తెలుస్తుంది

ఇద్దరు కార్మికుల మరణం

గోడకూలిన ఫలితం

బొంబాయి, ఏప్రిల్ 29

జుహూ విమానాశ్రయంలోని ఒక పాత పెద్దగోడ కూలి ఇద్దరు కార్మికులు మరణించారు. ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలాయి ఈ గోడను పడిగొట్టడంకోసం విరిని నియమించారు

"గుల్మర్గ్" ఎయిర్ కూలర్స్
ఇప్పుడు తగింపు ధరలపై మావద్ద దొరుకగలవు
హైదరాబాద్ రేడియో హౌస్
అబిడ్స్ రోడ్, ఫోన్: 4178

వివాహాల కొరకు ప్రత్యేక సరుకు
బనారస్ టిష్యూ, బ్రోకేడ్, కతాని సిల్కు చీరెలు
బెంగుళూరు కతాన్ సిల్కు, కంచి ధర్మవరం సిల్కు, కాశ్మీరుసిల్కు, పన్నీరు సిసలైన జార్జెట్, టుసారు, ముతుసిల్కు, వైలాక్ బారెడ్
చీరలు
మొదలైనవన్నీ అసంఖ్యాకమైన రకాలలో దొరుకగలవు.
ఫ్యాషన్స్
పార్కులేన్. ఫోన్: 6258 — సికిందరాబాద్

భూమి లేని పేద ప్రజలకు 50 లక్షల ఎకరాల పంపిణీ

:(0):

గృహవసతికి పదికోట్ల రూపాయలు మంజూరు

:(0):

తృతీయప్రణాళికలోని సహాయకార్యక్రమాలు (శ్రీ మన్నారాయణ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

ఏడులక్షల వ్యవసాయ కూలీ కుటుంబాలకు 50 లక్షల ఎకరాల భూపంపిణీ మన తృతీయ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేస్తున్నారు. రు. 10 కోట్లు వెచ్చించి వివిధరాష్ట్రాల్లో ఈ కూలీలకు గృహవసతి ఏర్పరచటం జరుగుతుంది.

ఈ ప్రణాళికా కాలంలో వ్యవసాయ కూలీల సహాయ పథకాలకు మొత్తం21 కోట్లు ఖర్చు అవుతుందని ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

శ్రీ శ్రీమన్నారాయణ్ వ్యవసాయ కూలీల కేంద్ర సలహామండలి ప్రథమ సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయాన్ని వెల్లడించారు.

[illegible] పరిశీలనా సంఘాలు [illegible] లని వ్యవసాయ కూలీల సమస్యలపై విచారణచేసి తేల్చిన [illegible] లు శుష్కదండగగా పరిణమించినవి. ఈ సమస్యా పరిష్కారానికి శ్రీ నారాయణ్ 3 సూత్రాలు ప్రతిపాదించారు.

వారింకా ఇలా అన్నారు: "దేశంలోనుమూలలా వున్న వ్యవసాయ కూలీల భూసమస్యను వెంటనే పరిష్కరించటానికి యత్నించాలి. భూమి గరిష్ఠ కనిష్ఠ ప్రమాణాల నిర్ణయం జరిగినతర్వాత మిగిలిపోయే భూమిని వ్యవసాయకూలీలపరం చేయాలి. తృతీయ ప్రణాళికాకాలంలో 50లక్షల ఎకరాలకు వివిధరాష్ట్రాల్లో నివసిస్తున్న 7లక్షల పేదకుటుంబాలకు ఉచితంగా పంచిపెట్టాలని మన కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ. 10కోట్లును వ్యవసాయ కూలీల గృహవసతి సౌకర్యాలకోసంగా ఈ ప్రణాళికాకాలంలోనే మంజూరు చేశాం. ఈ కూలీలకు అదనంగా గృహ, లఘు పరిశ్రమలు సహకార పద్ధతిపై నెలకొల్పుకోటానికి తగిన వసతి కూడా మనప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది."

వ్యవసాయకూలీలల్లో నిరుద్యోగం నివారించే మార్గాలనుగురించి ప్రస్తావిస్తూ, శ్రీ శ్రీమన్నారాయణ్ "గ్రామీణ మనుష్యశక్తి అవసరమైన 30 ప్రాథమిక కార్యక్రమాలు వివిధ రాష్ట్రాల్లో చాలారోజులక్రిందటే ప్రారంభించారు" అన్నారు.

ప్రైవేటు పారిశ్రామిక వాడలకుప్రోత్సాహం

:(0):

శ్రీ కొండా లక్ష్మణ్ వెల్లడి

గుంటూరు క్షేత్రానికి ప్రారంభోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 29

ప్రైవేటు పారిశ్రామిక వాడలను ప్రోత్సహించడం ప్రభుత్వ నిధానమని, ఈ దృష్టితో చవకవడ్డీ ప్రభుత్వం రుణాలిస్తున్నది కాని యీ ధనం దుర్వినియోగం కాదనే హామీ అవసరమని 29 తేది ఉదయం ఇక్కడ ప్రభుత్వసహాయం పొందిన ప్రైవేటు పారిశ్రామిక వాడకు శంకుస్థాపనచేస్తూ లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

ఈ పారిశ్రామికవాడను గుంటూరు అమరావతి రోడ్డులో నెలకొల్పుతున్నారు. ప్రభుత్వ సహాయం పొందిన ప్రైవేటు పారిశ్రామికవాడలలో ఇదే మొదటిది.

కుమారి ఉమ, జయిల ప్రార్థనతో యీ కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సభకు ప్రణాళికా మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

పారిశ్రామికవాడ సంఘ అధ్యక్షుడు శ్రీ చందమోళి మంత్రులకు స్వాగతం చెప్పారు ఈ సంఘ కార్యదర్శి శ్రీ పి. యస్. వెంకటేశ్వరరావు నివేదిక సమర్పిస్తూ, యీపారిశ్రామిక వాడకు ధారాళంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ వాడకు కార్యాలయ భవనాన్ని, పోస్టాఫీసును, బ్యాంకును, ప్రాథమిక చికిత్స కేంద్రాలను, సమావేశమందిరాన్ని మంజూరుచేయమని ప్రభుత్వాన్ని కోరారు.

గిడ్డంగి సౌకర్యాలను కల్పిస్తూ, సాంకేతికసిబ్బందిని కూడా సహాయం చేయమని కోరారు.

లఘుపరిశ్రమలమంత్రి శ్రీకొండా లక్ష్మణ్ బాపూజి ప్రసంగిస్తూ, తృతీయ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పారిశ్రామిక వాడలను నెలకొల్ప ప్రణాళికలు వేస్తున్నట్టు, జిల్లాకలెక్టరు, ఆసిసెంటు డైరెక్టర్లు ఇందుకు తగిన ప్రాంతాలను పరిశీలించాలని కూడా ప్రభుత్వం ఆదేశించిందన్నారు.

పరిశ్రమల డైరెక్టరు శ్రీ శ్రీరామమూర్తి రాష్ట్రంలోని పరిశ్రమలను సమీక్షిస్తూ, ద్వితీయ ప్రణాళికలో రు. 70 లక్షల ఖర్చుతో 5 పథకాలు ప్రారంభించామని, ద్వితీయ ప్రణాళిక మొత్తమ్మీద నాటికి రు. 138 లక్షల ఖర్చుతో 8 వాడలను మొదలుపెట్టామని అన్నారు. 1500 మంది వివిధ పరిశ్రమలో పనిచేస్తున్నారు.

ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ, చిన్న పెద్ద పరిశ్రమలు పెంపొందిస్తేనే కాని పారిశ్రామికాభివృద్ధి సాధ్యం కాదన్నారు హైదరాబాదులో రు. 5 కోట్ల పెట్టుబడితో ఉప కట్టుయంత్రాలకంపెనీ వారు తమ పరిశ్రమను నెలకొల్పుతామని ముందుకు వచ్చారన్నారు,

జిల్లా కలెక్టరు శ్రీమణి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే పారిశ్రామిక వాడలు ఎక్కువ కావాలన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ యీ జిల్లాలో అనేక పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉన్నదన్నారు.

సహాయ కార్యదర్శి శ్రీ ఎ. వాసుదేవరావు వందన సమర్పణ చేశారు

వెనుకబడిన జాతులకు ఒకే సంఘం

:(0):

ముదిరాజ సంఘాధ్యక్షుని సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 29

అఖిల భారత ముదిరాజ సంఘాధ్యక్షులు శ్రీ కె కృష్ణస్వామి ముదిరాజ్‌గారు ఇటీవల ఘనపురం, జనగాం, వరంగల్ జిల్లాలలో పర్యటించారు. అక్కడ జరిగిన సభలలో ఉపన్యసిస్తూ వెనుకబడిన జాతులన్నీ ఒకే పతాకదావంలో నిలబడి వరకూ వారికి విముక్తి లేదనీ, ఎన్నికలలో ఉత్తమ అభ్యర్థులను నిలబెట్టడం అవసరమని అన్నారు.

ప్రణాళికా విజయంతోపాటు ప్రజాసామ్య వికేంద్రీకరణం ఫలవంతంగా నడిస్తేను దేశానికి, తమకూ క్షేమమన్నారు.

ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు మాట్లాడుతూ ప్రతి తాలూకాలో సహకార వ్యవసాయ సేత్రాలవసరమని, ఈ సంఘం ప్రభుత్వం నుంచి భూములు సంపాదించుకోవాలన్నారు.

ఈ పర్యటనలో శ్రీ యస్. లక్ష్మీనారాయణ, యం. బలరాం గారలు కూడా వెళ్లి ప్రసంగించారు.

బొంబాయిలో కళాక్షేత్రం

బొంబాయి, ఏప్రిల్ 29

నగరానికి 10మైళ్ళ దూరంలో వున్న బందాపద్ద కళాక్షేత్రం, కళాకారుల వాడను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఇక్కడ చిత్రకారులకూ, శిల్పులకు, వాస్తు విద్యావేత్తలకు, తదితరులకూ గృహనిర్మాణ వసతిని కళాక్షేత్రం ప్రక్కనే నిర్మిస్తారు.

ఈ కళాక్షేత్రానికుని విద్యార్థి కళాకారుల వసతిగృహం. కళా ప్రదర్శనశాల, బహుళ ప్రయోజకశాల గూడా నిర్మిస్తారు.

ఈ కళాకారులవాడ నిర్మాణం ఇప్పటికి పారిశ్రమికదశను దాటింది. గృహాల నిర్మాణం జూలై నెలాఖరు కల్లా పూర్తి అవుతుందని అంచనా ప్రథమ ప్రణాళికాలంలోనే ఈ వాడ నిర్మాణం పూర్తికావాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ వాడకోసం 50 000 చదరపు గజాలస్థలం కేటాయించారు. విద్యార్థి వసతిగృహాన్ని ప్రభుత్వమే కట్టిస్తుంది. కాని, కళాప్రదర్శనశాల మాత్రం బొంబాయిలోని వివిధ కళాకారుల సంఘాల ప్రతినిధులతో కూడినసంఘం సలహాతో నిర్మిస్తారు. ఈ సంఘానికి రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ యస్ యల్. సిలంను అధ్యక్షులుగా నియమించారు. ఈ శాల నిర్మాణానికయ్యే ఖర్చులో సగభాగాన్ని బొంబాయిలోని వివిధ కళాకారుల సంఘాలు భరిస్తవి.

బుల్‌డోజర్ల కొనుగోలు

హైదరాబాద్, ఏప్రిల్ 30

బుల్‌డోజర్లు కొనుగోలు చేసే నిమిత్తం 1960-61 కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రు. 25 లక్షలు మంజూరు చేసింది. విదేశీయద్రవ్యం విడుదల కావడం వల్ల యీ చర్య తీసుకొన్నారు.

ఎల్లందు - భద్రాచలం రోడ్డు

హైదరాబాదు, ఏప్రిల్ 29

ఎల్లందు - భద్రాచలం రోడ్డును రు. 23 36 లక్షల ఖర్చుతో అప్‌గ్రేడు చేయడానికి నిశ్చయించారు.

ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పుతుండటంవల్లఎల్లందు-భద్రాచలంరోడ్డులో వాణిజ్య సందర్భమైన రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రస్తుతం యీ రోడ్డు సరిదైన దశలో లేనందువల్ల దానిని బాగు చేయడానికి పూనుకొన్నారు.

రాష్ట్రంలో రామదాస్ గాంధీ పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 29

మహాత్మాగాంధీ పుత్రులు శ్రీ రామదాస్‌గాంధీ ఈ నెల 23 నుండి 25 వరకూ పిప్పర, అప్పరం తొక్కలపల్లి, రాచూరు, బయినిపల్లి, చినానింద్రకోలను, పప్పిను విప్పర్రు తాడేపల్లి గూడెం పెంటపాడు, ఇంకా అనేక గ్రామాలు పర్యటించారు. వీరి వెంట పెంటపాడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వర ప్రసాదమూర్తి రాజుగారు గూడా పై గ్రామాలు పర్యటించారు. వీరుభయులు అక్కడక్కడ నున్న అంబర చరఖా కేంద్రాలను దర్శిస్తూ, బహిరంగసభల్లో ప్రసంగించారుకూడా.

జనాభా లెక్కల గణకులకు పతకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

జనాభా సేకరణలో పాల్గొన్న లక్షమంది కార్యకర్తలలో సియుకు బహుమానాలు, అతికీ శ్రద్ధతోనూ పని చేసిన వారికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో పతకా లివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

5 వేల మందికి రజత పతకాలూ 11 వేలమందికి తామ్ర పతకాలూ ఇస్తారు. రాష్ట్రపతి పేరిట బహుమతి పత్రాలు కూడా ఇవ్వనున్నారు.

జాతీయ క్రీడాసంస్థకు కొత్త డైరెక్టరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

పాటియాలాలోని జాతీయ క్రీడా సంస్థ గవర్నర్ బోర్డు, సంస్థ డైరెక్టరుగా రాజినామా ఇచ్చిన శ్రీ ఎం.కె. కార్యప్పనే మాజీ మాన్చురియన్ దళ సేనాని లెఫ్టినెంట్ జనరల్ సంతేజింగ్‌ను నియమించింది.

వుదుచ్చేరి భారత్ న్యాయపాలనలోనే ఉన్నదా?

కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ప్రశ్న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

వుదుచ్చేరి భారత్ న్యాయ పాలనక్రింద ఉన్నదా లేదా అని సుప్రీం కోర్టు నిన్నటి దినం భారత ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

వుదుచ్చేరిలో బస్సు వర్కుట్లకు సంబంధించిన ఒక అపీలులో, విచారణ సమయం శివరామరెడ్డి, మస్తాన్ సాహెబ్ గారలు వుదుచ్చేరిపై భారత న్యాయ సౌధాలకు అధికారం లేదంటూ రిట్ అపీలు దాఖలు చేసిన సందర్భం, యీ ధర్మ సందేహం విషయమై భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు తెలుసుకోగోరింది.

కెన్యా ఆఫ్రికన్‌ప్రజా స్వామ్య పక్షం

గవర్నరు చేతులో కీలుబొమ్మలని శ్రీ టాంమొబయా వ్యాఖ్య

నైరోబి, ఏప్రిల్ 29

కెన్యాలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన కెన్యా ఆఫ్రికన్‌ప్రజా స్వామ్యపక్షం (కాడూ) కేవలం గవర్నరు సర్‌పాట్రిక్ కెనినన్ తొత్తులని కెన్యా ఆఫ్రికన్ జాతీయ సంఘం (కాను) అధ్యక్షుడు శ్రీ టాంమొబయా నిన్న ఇక్కడ పత్రికా లేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

దీనిని కేవలం ప్రభుత్వ బలాన్ని సంరక్షించుకోటానికి చేసినఎత్తుగా అయిన వ్యాఖ్యానించారు. "గవర్నరు మనచేతనే మన ప్రజలను అణగద్రొక్కించటానికిప్రయత్నిస్తున్నాడు ఇదొక కొత్తరకపు నిరంకుశ సామ్రాజ్యవాదం" అన్నారాయన.

కాకినాడలో పార్కుచేప నూనె శుద్ధిచేసే కర్మాగారం

:(0):

లక్ష్యయంలోఈసంవత్సరాంతంలోగా స్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29

పార్కుచేప నూనెను పరిశుద్ధంచేసే కర్మాగారాన్ని ఒకదాన్ని కాకినాడలో ఈ సంవత్సరాంతంలోగా స్థాపిస్తారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. రాష్ట్రంలో తయారవుతున్న పార్కుచేప ముడినూనెను ఈ కేంద్రంలో పరిశుద్ధం చేస్తారు. స్థాపనకు రు. 1 లక్ష ఖర్చవుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పది కేంద్రాలలో పార్కుచేప ముడినూనె ఉత్పత్తిఅవుతున్నదనీ దానిని పరిశుద్ధం చేసేనిమిత్తం కేరళ తదితర రాష్ట్రాలలో వున్న కర్మాగారాలకు పంపడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు.

1961-62 సంవత్సరంలో అమలు చేయనున్న మత్స్య అభివృద్ధి పథకాలను గురించి ప్రస్తావించి గోదావరి, కృష్ణానదులనుంచి చేపలను హైదరాబాదుకు తీసుకువచ్చేందుకు ఒక పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ సరస్సులల్లో వాటిని పెంచుతారట. ఇందు. 25 లక్షల వ్యయం అవుతట. తలంగాణాలోని తదితర సరస్సులలోకూడా చేపల పెంపకకార్యక్రమాలు అమలు అవుతాయట.

తుంగభద్ర ప్రాజెక్టులో చేపల పెంపకానికి ఆంధ్రప్రదేశ్ మైసూరు ప్రభుత్వాలు సంయుక్తంగా గతనం వత్సరం కృషి చేశాయన్నారు. రు. 2 లక్షలు విలువగల రేయాన్, టెరివిస్ దారాన్ని ఇంగ్లండ్. జపాన్‌ల నుంచి దిగుమతి చేసుకుంటారనీ, వలలు తయారు చేసుకునే నిమిత్తం దానిని జాలరులకు సరఫరా చేస్తారని ఆయన తెలియజేశారు.

విశాఖపట్టణంలో నెలకొల్పుతున్న స్టోరేజిప్లాంటు నిర్మాణం పూర్తి కావస్తున్నదన్నారు.

హుస్సేన్ సాగర్‌వద్ద ఏర్పాటు చేస్తున్న మత్స్యశాల నిర్మాణం పని పూర్తికావస్తున్నదన్నారు. నాగార్జున సాగర్‌వద్ద మత్స్యపరిశోధన కేంద్రం స్థాపనా పథకాన్ని ప్రభుత్వం నుండి మంజూరుచేసిందన్నారు.

అహమ్మదాబాద్‌మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ విభేదాలు

మెయర్రీ మధ్యవర్తిత్వానికి ఇరువర్గాల ఆమోదం

అహమ్మదాబాద్, ఏప్రిల్ 29

అహమ్మదాబాద్ మున్సిపల్ కాంగ్రెసు పక్షంలో ఏర్పడిన విభేదాలు సర్దుబాటు కాసందున, ఉభయవర్గాల వారు కలసి శ్రీ మెయర్రీ దేశాయి మధ్య వర్తిత్వాన్ని కోరుటకు అంగీకరించారు.

మున్సిపల్ కాంగ్రెసు పక్షంలోని 50 మందిలోనూ అహమ్మదాబాద్ జిల్లా కార్మిక సంఘ సభ్యులు 29 మంది వున్నారు. ఈ లోగా వివిధ మున్సిపల్ సంఘాలకు కాంగ్రెసు సభ్యులు నామినేషన్లు దాఖలు చేస్తారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తాకూర్‌భాయిదేశాయి, కార్మికనాయకుడు వాస్‌వాదా యిరువురూ నిన్నటి ఢిల్లీ వెళ్ళవలసి యుంటెనూ కాస్ విమాన సర్వీసు నిలిచిపోయినందున నిన్నటే వారు ఢిల్లీవెళ్ళలేక పోయారు.

హైదరాబాదు, ఏప్రిల్ 29

యువజనసర్వంవాలయం11వవార్షికోత్సవంసందర్భంగాఆదివారం30 తేది సాయంత్రం గం॥ 6 లకు బూరుగుమహాదేవ్ హాలులో కావ్యగానం జరుగుతుంది. సభకు శ్రీ దవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షత వహిస్తారు.

మధ్యఆసియా కూటమికి ప్రత్యేక సర్వసేనాని

మంత్రుల సమావేశంలో నిర్ణయం

అంకారా, ఏప్రిల్ 29

మధ్యఆసియా ఒడంబడిక రాజ్యాల మధ్య సమిష్టి రక్షణ విషయంలో ఇతోధిక సమన్వయీకరణ అవసరమని ఒడంబడిక రాజ్యాల మంత్రుల సమావేశంలో నిన్న తీర్మానించారట.

ఈ మంత్రుల సమావేశం నిన్నటితో సమాప్తమైంది. సమావేశానంతరం విడుదల చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది.

"మధ్యఆసియా ఒడంబడిక రాజ్యాలపై ప్రత్యర్థుల దుష్ప్రచారం తీవ్రంగా జరుగుతున్నా ఒడంబడిక రాజ్యాల స్వాతంత్ర్యానికి భంగం కలిగే చర్యలు యింతవరకు ఎవ్వరు దైకాన నందుకు యీ సంతృప్తిని వెలిబుచ్చింది"

ఒడంబడిక రాజ్యాల సైనిక శక్తిని సిమీకరించేందుకు "సెంటో సర్వసేనానిని నియమించాలని నియమించుటకు ఈ మంత్రుల సమావేశంలో నిర్ణయించారు.

నిరాయుధికరణకు ప్రథమచర్యగా అణ్వాయుధ పాటవ పరికల నిషేధం జరగాలనీ. అంతర్జాతీయ వ్యవస్థ ద్వారా యిది జరగాలని జైనా-రష్యా రాజ్యాల కూటమి గుర్తించాలని కోరారు.

ఒడంబడిక రాజ్యాల మధ్య కోర్టు, రైలు, తంతిపాలా, రేవు సౌకర్యాలు ఎక్కువగావాలని తీర్మానించారు.

సెంటో సర్వసేనానిగా నాల్గు స్థాయి గల అమెరికన్ సేనానిని నియమించాలని అవకాశంగలదని సెంటో కూటమి కార్యదర్శి బేగ్ అన్నారు.

శ్రీవేంకటేశ్వర వేద పాఠశాల 77 వ వార్షికోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 29

నగరంలోని శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల 77 వ వార్షికోత్సవం తిరుమలలో ఈ నెల 26 న జరిగింది తిరుమల - తిరుపతి దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ వి. అన్నారావుగారు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పి.వి. రామానుజస్వామి ప్రతిపాదించిన ప్రణాళికను దేవస్థాన ధర్మకర్తల సంఘం అంగీకరించిందని శ్రీ రావుగారు ఈ సందర్భంలో తెలిపారు. వేద పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ టి. కె. వి. యస్ సుందరాచారి వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీ వి. కృష్ణస్వామి అయ్యంగార్ సభికులకు స్వాగత మిచ్చారు.

(స్వ. వి.)

విమానస్ కలకత్తా పర్యటన

కలకత్తా, ఏప్రిల్ 29

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ ఒకరోజు పర్యటనపై రేపు ఉదయం ఇక్కడికి వస్తున్నారు.

షాంబే నిర్బంధం కాంగోఅంతర్యుద్ధానికి అంకురార్పణ

:(0):

కటాంగా ప్రభుత్వం హెచ్చరిక

ఎలిజబెత్‌విల్లి, ఏప్రిల్ 29

కాంగోలో సైనిక నాయకులు సర్వాధికారులుగా తమ చిత్తం పచ్చిన రీతి ప్రవర్తిస్తూ కటాంగా అధ్యక్షుడు షాంబేను విదేశాంగమంత్రికి బాను నిర్బంధించటం "అంతర్యుద్ధం" ప్రారంభం కావటానికి దారితీస్తుందని కటాంగా ప్రభుత్వం నేడు హెచ్చరించింది.

కటాంగా అధ్యక్షుని, విదేశాంగ మంత్రిని చెరపట్టలుముంబా అనుయాయుల కేంద్రమైన స్టాన్లీవిల్లికి ఎత్తుకొనిపోయేటందుకు కుట్ర జరుగనున్నదని విన్నామని అంటూ కటాంగా ప్రభుత్వం ఈ విషయంలో తీవ్ర ఆందోళనను వ్యక్తపరుస్తూ పౌర్య ప్రతినిధులకు, సమితి ప్రతినిధులకు ఒక విజ్ఞాపనపత్రాన్ని అందజేసింది.

కాంగో అధ్యక్షుడు కసావుబు సమక్షంలో, సమితి సంరక్షతత్వంలో వున్న కాక్విల్‌హాట్ విల్లీలో ఈ దురాగతం జరగటంపట్ల కటాంగా ప్రభుత్వం ఆశ్చర్యాన్ని ప్రకటించి, యీ పరిస్థితిని నివారించి, కటాంగా నాయకునికి ప్రమాదం వాటిల్లకుండా చూడలేకపోతే, అది అంతర్యుద్ధానికి అంకురార్పణ కాగలదని హెచ్చరించింది.

షాంబే సలహాదార్ల నిర్బంధం

లియోపాల్డ్‌విల్లి, ఏప్రిల్ 29

కటాంగా అధ్యక్షుడు శ్రీ మోయిస్ షాంబేతోపాటు కాక్విల్‌హాట్ విలీ సభకు హాజరైన అయిదుగురు సైనిక రాజకీయ సలహాదార్లను సమితి ఎథియోపియన్ సైనికులు నిర్బంధించారని సమితి నిన్న ప్రకటించింది.

సమితి విమానంలో వారిని లియోపాల్డ్ విల్లీకు తీసుకొచ్చారు. ఇక్కడ వారిని ప్రశ్నిస్తారు. వీరిలో సలుగురు బెల్జియన్లు, ముగ్గురు సైనిక సలహాదార్లు, ఒకరు రాజకీయవాది

సమితి భద్రతా సంస్థ తీర్మానం ప్రకారం విదేశీ సైనికులు ఎవరూ తన సైన్యంలో లేకుండా చేయాలని అధ్యక్షుడు కాసావుబూ సమితిని అర్థించాడు. ఈ అభ్యర్థనపై వీరిని నిర్బంధించినట్లు సమితి వివరణకర్త అన్నాడు.

మొబుటుచే కసావుబూ ప్రభృతుల అరెస్టు

ఇది ఇలాఉండగా కాంగో సర్వసేనాధిపతి కల్నల్ మొబుటూ, కసావుబుతోసహా రాజకీయ నాయకులందరినీ నిర్బంధంలో ఉంచినట్టు ఇక్కడికి వార్తలు చేరాయి. కాక్విట్ హాట్ విల్లీకి మొబుటూ నిన్ననే చేరాడు. రాజకీయ నాయకులంతా తమ విభేదాలను సర్దుబాటు చేసుకోకపోతే, సైన్యమే అధికారాన్ని హస్తగతం చేసుకొంటుందన్నాడు మొబుటూ.

నగరంలో నేడు

సాయంకాలం 6 గంటలకు ప్రదర్శన నైదానంలో మౌతీ లాల్ శతజయంత్యుత్సవం సందర్భంగా బహిరంగసభ జరుగుతుంది. గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, కేరళ గవర్నర్ బూర్గుల రాము కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, నగరమేయర్ శ్రీ వేదప్రకాశ్ కుదుపాశ్. ప్రభృతులు ప్రసంగాలు చేస్తారు

అనంతరం జరిగే వినోద కార్యక్రమంలో ఎం. ఎ. రహీమ్, అశాలతలక్ష్మి, మాధవతి, పేకేటామ్, జియాఉల్ హసన్, విఠల్ మొదలగువారు పాల్గొంటారు.

మామను హతమార్చిన అల్లుడు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 29

నేరేడుమల్లి 302 క్రింద మొన్న కంకిపాటి ఆనందాన్ని నగర పోలీసులు నిర్బంధించారు.

ముదాయి ఆనందం తనమామ ఉండ్రాజవరపు బలుసులు ఆన 50సం॥ల వయస్సుగల హరిజనుడ్ని గుంటరాయితో మోది చంపినటు తెలుస్తుంది. నగరపోలీసుఇన్‌స్పెక్టర్ శ్రీ జి వెంకటేశ్వర్రావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చారిసోయంతో నేరాన్ని దర్యాప్తుచేస్తున్నారు. (స్వ. వి)

12 ప్రాథమికపాఠశాలాభవనాల నిర్మాణానికి గణపవరం సమితి సహాయం

గణపవరం, ఏప్రిల్ 29

ఈ విద్యా సంవత్సరంలో గణపవరం బ్లాక్ పంచాయితీ సమితి 12 ప్రాథమిక పాఠశాలా భవనాల నిర్మాణానికి ధనసహాయం చేసిందనీ, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఈ భవనాలకు ప్రారంభోత్సవం చేశారనీ, ఈ బ్లాక్ పంచాయితీ సమితి పరోభివృద్ధి అధికారి తెలియజేశారని మా ఆంధ్రభూమి తాడేపల్లిగూడెం ప్రతినిధి వ్రాస్తున్నారు.

కాకినాడ

జిల్లా కేంద్ర [illegible] భవనంలో జరిగిన [illegible] పలి సూర్యనారాయణ [illegible] వరిశ్రమ - ప్రభుత్వ ప్రోత్సాహం అనే విషయంమీద ప్రసంగించారు

ప్రసంగంలో నేనేత పరిశ్రమ అభివృద్ధిని వివరిస్తూ, విదేశీ పాలకులు కలిగించిన అంతరాయాలను తెలిపి, గాంధీజీ దీనికి ఎటువంటి ప్రతిపత్తిని కలిగించినదీ తెలిపారు. దేశంలోని పరిశ్రమలలో దీనికి ప్రముఖస్థానం ఉన్నదన్నారు.

మాధ్యాహ్నిక భోజన కేంద్రం

రావిపాడు, ఏప్రిల్ 29

పెంటపాడు పంచాయితీ సమితి ఈ గ్రామంలో మాధ్యాహ్నిక భోజన కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ నెల 22 న జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు యస్. బావాజీ ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రంలో ప్రతిరోజూ 80 మంది విద్యార్థులకు భోజనవసతి జరుగుతుంది. కేంద్రానికి కావలసిన ధాన్యాన్ని గ్రామప్రజలు ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ కోటగిరి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. సర్వశ్రీ బోవాజి. పి. జనార్దనరావు (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు) యస్. సూర్యనారాయణ (విద్యా విస్తరణ శాఖాధికారి) కె. వెంకటేశ్వర్రావు (సాంఘిక విద్యాధికారి) ప్రభృతులు ఉపన్యసించారు.

(స్వ. వి.)

ఉత్తర అంగోలాగ్రామంపై తిరుగుబాటుదారుల దాడి

:(0):

సైన్యంతో సంఘర్షణలో అనేకమంది మృతి నొందారట

లిస్బన్, ఏప్రిల్ 29

సుమారు వెయ్యిమంది ఆఫ్రికన్లు మరఫిరంగులతో నిన్న రాత్రి ఉత్తర అంగోలాలోని 31 డిటెర్రిటరీ గ్రామంపై దాడి జరిపారని, స్థానిక సైనిక దళం, గ్రామస్థులు 90నిమిషాలపాటు పోరాటంజరిపి వారిని తరిమివేశారని పోర్చుగల్ వార్తాసంస్థ లూసిటానియా నెడు ప్రకటించినది.

ఈ సంఘర్షణలో తిరుగుబాటు దారులు బాలా నష్టపోయారని వార్తా సంస్థ ప్రకటించినది.

వాయల్పాడు పంచాయతి సమితి ఆదర్శము

తిరుపతి, ఏప్రిల్ 29

వాయల్పాడు పంచాయితి సమితి యాజమాన్యంక్రింద నడుపబడుతున్న అన్ని ప్రాథమిక పాఠశాలలలో గల వెనుకబడిన జాతుల బాలికల, హరిజన బాలికల విద్యావ్యాప్తికి, పాఠశాల అభివృద్ధికి, వాయల్పాడు బ్లాకు పంచాయితీ సమితి ఆదర్శమున జరుపబడు ప్రాథమిక పాఠశాలల్లో బహుమతు లొసంగుటకై ప్రతి గ్రామస్థాయి కార్యకర్త స్థాపనకు సుమారు రు. 200/- వంతున బ్లాకు మొత్తమునకు రు. 2000/- కేటాయించబడినది:

ఈ బహుమతులు పంపకమునకై పంచాయితి సమితి ఉపాధ్యక్షులైన శ్రీ యం. సుబ్బయ్య, సాంఘిక విద్యాప్రచారకుడు శ్రీ ఎ. రంగనాథన్, విద్యావిస్తరణోద్యోగి శ్రీ డి. వి. రమణయ్యగార్లతో ఒక కమిటి నిర్ణయించబడినది.

వీరు పాఠశాల పట్టికలను పరీక్షించి ప్రతి విద్యార్థికి ఐదు రూపాయలు చొప్పున బ్లాకులోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు అన్వయించునట్లు 400 బహుమతులు పంపకం చేసారు.

(న. వి.)

కాతురునుపంపని అత్తకు అల్లునిచే ప్రహరణ పూజ

తాడేపల్లిగూడె, ఏప్రిల్ 25

ఈ గ్రామ నివాసి గోపి బుచ్చమ్మ అనే స్త్రీని మెడ మీద, తల మీద తలమీద గాయపడి వుండగా అసుపత్రిలో చేర్చబడింది. ఇక్కడి పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ యస్. వి. ఆర్. యల్. యస్ చారి ఈగాయాలు తగిల్చినవానికోసం దర్యాప్తు చేస్తున్నారు.

తన ఇంటికి భార్యను పంపలేదనే కోపంతో అత్తగారిని అల్లుడు ప్రహరణ పూజచేసి అసుపత్రిపాలు చేశాడని తెలుస్తున్నది.

(న. వి.)

రైలునుండి జారిపడ్డ యువకుడు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 29

గోపాలస్ అనే 30 సంవత్సరాల యువకుడు గత 26 తేదినాడు ఈ పూర్వస్టేషన్ వదలిన హౌరా మద్రాసు మెయిల్ ఫుట్‌బోర్డుమీద నిల[illegible]

పాఠశాలా భవనానికి ఆర్థిక మంత్రిచే ప్రారంభోత్సవం

కొమ్మర, ఏప్రిల్ 29

ఆర్థికమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఈ గ్రామంలో ఈ నెల 27న జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇలాఅన్నారు: "తీర్థం కుదురాలాంటి విధిబడులల

ధరలు

హైదరాబాద్ ధరలు

(మారు సీతయ్యగుప్త)

ఫోన్ : (4255)

100 కిలోగ్రాముల కొలతలో

శనివారం, 29-4-1961

పన్నబియ్యం పాత	66-00	75 00
పన్నబియ్యం కొత్త	62 00	68 00
ముతక బి	53 00	54 00
అక్కలు(కొత్త)	55 00	57 00
అక్కలు (పాత)		
19 నెంబరు బి	54 00	57 00
గాలి బి	50-00	51 00
24 నెం. బి	66 00	67 00
యస్.టి.ఆర్ బి	62-00	65.00
కనుకు బి	57.00	60.00
జి బి.	59 00	60 00
టి 12 బి	59 00	60.00
తెల్ల జొన్నలు	36.00	39 00
తపీ జొన్నలు	29.00	34 50
పప్పు జొ	33 00	34.50
పెసర	94 00	98-00
కందులు	40 00	43 00
ఎర్ర కందులు	37.00	40 00
శనగలు	53 00	57.00
నువులు	50 00	56 00
గడ	43.00	46.50
తలు	33 00	34.00
రం	24.00	35-00
బి	90.00	150.00
తపండు	57.00	76.00
లిగడ్డ	7.00	11.00
మ	03.00	55 00
ర గోధుమ	42 00	48.00
క్క గోధుమ	53 00	55 00
మలు	54 00	55.00
వ్వలు	190 00	150:00
లాచిలకు	85.00	87.50
,, పెద్దది	115.00	—
తమదాలు	64 00	65.20
పత్తిగింజలు	34.50	36.50
మూవ 16 కి గ్రా	21-62	21-75
పెద కందిపప్పు	55-00	56.00
చిన్నకందిపప్పు	51.00	52.00
మినప పప్పు	72.00	73.00
పెసరపప్పు	70.00	74.00
పెసర పప్పు	53.00	54 00
శిరిశెనగపప్పు	47.00	49.00
అంకపప్పు	36 00	39.00
తనియాలు	85.00	90 00
అలాచికాయ	65.00	72.00

అద్భుత కూమయ్య నారాయణ

వార్తా భగలవర్తకులు

ద్దంబర్ బజార్

(ఫోన్ : 5260)

[illegible]	[illegible]-00
మార్కు బిళ్ళ	142.25
పంద తులాలకు	238-00
1 కి —	2.44
పరము	93 50

బాయి మార్కెట్టు

బాంబాయి, ఏప్రిల్ 29

[illegible])	030.95
[illegible]	197.45
[illegible]రం (రిక)	121-25
[illegible]యిద్	119 00
పాదరస	94.50

ప్రతి తూకి (కిలోంటల్ ధర)

బెంగాల్ బియ్యం	229-00	268.00
లోలీకా	212-00	219.00
జరిత్తా	229.00	236.00
విజయాట్రాక్	289-00	298.00

విదేశీ

కాల్పాక్	1720	2040.00
మూడాన్	1425 00	1950-00
అమెరికా	1270.00	1275.00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1320	1325

నూనెగింజలు (వాయిదా)

అముదాలు (మే)	174.12
,, (పె)	178.92
ఆవిశె (మే)	86.03
ఆవిశె (పె)	87-22
ప్రతి గింజలు (మే)	94 00
,, (పె)	95 25

(నూనె గింజలు (రిక)

వేరుశనగ (మే)	22 25
వేరుపెసగ పెదవి	52.00
,, (నిజాం)	53 00
కొరమాండల్	54 25
ఆవిశె (పెదవి)	36.25
(చిన్నవి)	34-50
అముదాలు (మద్రాసు)	34 50
(పెదవి)	33 37
వేరుశనగ నూనె,, (రిక)	21 95
ఆవిపెనూనె (రిక)	16 65
అముదం మొదటి పట్టు	16.75
రెండవ రకం	16.35
కొబ్బరి నూనె	24 12
కర్పూరం (రిక)	19 00
కుంకుమాలు (,,)	270 00
సరియాలు (,,)	205 00
పాదరసం (,,)	2150-00
[illegible] (తుక్కు)	221.00
[illegible]రం	71.00
[illegible]భాగం	167-00
[illegible]రం	133-00
[illegible] ఇపాలి	14-48
[illegible] ,,	14-74
[illegible] ఇపాను	17-68
[illegible] ,,	15-43

ఒరిస్సా శాసన సభలోని అన్నిస్థానాలకు కాంగ్రెసు పోటీ

—:(o):—

కేంద్ర ఎన్నికల సంఘంచే 140మంది అభ్యర్థుల నిర్ణయం

రంగం నుండి డాక్టర్ మెహతాబ్ విరమించుకోకుండాచూడాలనిఆకాంక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

అఖిల భారత కాంగ్రెసు ఎన్నికలసంఘం నేడిక్కడ సమావేశమై ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలలో అన్నిస్థానాలకు కాంగ్రెసు పోటీ చేయాలని నిర్ణయించి, అన్ని స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థుల పేరును ఖరారు పరచింది.

ఒరిస్సా అసెంబ్లీలో మొత్తం 140 స్థానాలున్నాయి. ఈ పీఠు అన్నింటికీ అభ్యర్థులను నిర్ణయింతారు. అభ్యర్థుల జాబితాను ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధికారికంగా రేపు కటక్‌లో విడుదల చేస్తుంది.

ఒరిస్సా మాజీ ముఖ్య మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ఎన్నికల రంగంనుంచి విరమించకుండా ఏదో ఒక నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయాలని అధిష్ఠాన వర్గం అభిప్రాయపడింది.

ఉత్కళ కాంగ్రెసు ఎన్నికల సంఘం శిఫారసు చేసిన జాబితాను బహు కొద్దిమార్పులతో కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది.

కాంగ్రెసు అభ్యర్థులలో 42 మంది రద్దయిన అసెంబ్లీలో సభ్యులుగానే వున్నారు. అభ్యర్థులలో ఒక ముస్లిము నలుగురు స్త్రీలు గూడా ఉన్నారు 54 గురు షెడ్యూల్డు జాతులవారు, 23 మంది షెడ్యూల్డు కులాలవారు కాంగ్రెసు జాబితాలో ఉన్నారు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులైన శ్రీ విశ్వనాథదాస్, లోక్‌సభ సభ్యులు శ్రీ సంగన్న గారలు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు జాబితా పై వచ్చిన 10 అభ్యర్థనను కేంద్ర ఎన్నికల సంఘం పరిష్కరించి తుదిజాబితాను ఖరారు చేసింది

శ్రీ మెహతాబ్ తన నిర్ణయాన్ని మార్చుకోనేందుకుగాను మరో ప్రయత్నం జేయడానికి గూడా నిర్ణయించారు.

బీహార్ పరిస్థితిపై చర్చ

ఎన్నికల సంఘం బీహార్ వ్యవహారాలను గూడా క్షుణ్ణంగా చర్చించింది. జిల్లా సంఘాలకు పరిశీలకులను నియమించే విషయమై బీహార్ రాష్ట్ర ఎన్నికల సంఘంలో జరిగిన కలతలను స్థూలంగా చర్చించి, జిల్లా పరిశీలకుల నియామకం వ్యవహారంలో తుది నిర్ణయం చేసే అధికారాన్ని కాంగ్రెసు అధ్యక్షునికిచ్చారు. పరిశీలకుల నియామకం విషయంలో ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఏకాభిప్రాయం కుదరనప్పుడు, కాంగ్రెసునిబంధనల ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘమే పరిశీలకులను నియమించే అధికారం కలిగి వుంటుంది.

క్యూబాతిరుగుబాటు

వెయ్యిమందికి పైగా అధికార్ల స్వాధీనం

హవానా, ఏప్రిల్ 29

క్యూబా తిరుగుబాటు సందర్భంలో నిర్బంధించబడిన వారు దాదాపు వెయ్యిమంది క్యూబానే అధికార్లవశంలో ఉన్నట్లు తెలుస్తుంది.

చెప్పిన పేర్లు చెప్పటంవల్ల, నితర సంఖ్య తేలలేదు పినాగాడి జిపాటాలో ఒక డజను మంది తిరుగుబాటుదారను స్వాధీనం చేసుకొన్నట్లు సైనిక ప్రకటనలో తెలియచేశారు.

మరో కీలకమూగురినిం పశ్చిమ క్యూబాలోని దక్షిణ తీరంలో పట్టుకొన్నారు. వీరంతా పినాగా నుంచి పారిపోవటానికి పడవలు ఉపయోగించారు.

లారీ ప్రమాదంలో ముగ్గురి మరణం

38 మందికి గాయాలు

రాంచి, ఏప్రిల్ 29

ఆదిమ జాతి సేవానంద కార్యకర్తలను తీసుకు వెళ్తున్న ఒకలారీ కాశార్ గ్రామంవద్ద బోల్తాపడగా ముగురు మరణించారు 38 మంది గాయపడ్డారు. వీరంతా ఆదిమ జాతి మండలి 9 వ వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు పిశార్పూర్ వెళుతున్నారు ఈ మరణవార్త వినడంతో పిశార్పూర్‌లో జరిగే మహాసభ వాయిదా వేశారు.

దెబ్బలు తగిలిన వారిలో ముగురిని రాంచీ ఆసుపత్రిలోను, 35 గురిని రామ్‌ఘర్ ఆసుపత్రిలోను చేర్చారు.

కమ్యూనిస్టుకూటంతో క్యూబాకుపొత్తులేదు

అమెరికా ఆరోపణల ఖండన

వాషింగ్టన్, ఏప్రిల్ 29

కమ్యూనిస్టుకూటమి దేశాలతో క్యూబాకు ఎలాంటి పొత్తు లేదంటూ క్యూబా ప్రభుత్వం, అమెరికాచేసిన ఆరోపణను నిరాకరించింది.

క్యూబా ప్రతినిధులను, అమెరికా దేశాల రక్షణసంఘ రహస్య సమావేశాలనుంచి తొలగిస్తూ చేసిన నిర్ణయంపట్ల అధిక్షేపణ తెలియచేస్తూ క్యూబా ప్రభుత్వం పంపిన పత్రంలో తెలియచేశారు.

అమెరికా దేశాల రక్షణ సంఘ అధ్యక్షుడు ఫెర్నాండ్ లోబోకు యీ అధిక్షేపణను అందించారు.

అమెరికా ఖండ సైనిక రక్షణకు క్యూబా వల్ల ఎలాంటి ప్రమాదం కాదని యావత్ప్రపంచానికి తెలుసనీ అని కూడా ఆ పత్రంలో అన్నారు.

క్యూబా దేశాల ప్రణాళికను గౌరవిస్తూనా అమెరికా మాత్రం ఇతర రిపబ్లిక్‌లపై సాయుధ దురాక్రమణలకు ఎప్పటి కప్పుడే దిగుతున్నదన్నారు.

క్యూబా తిరుగుబాటు దార్లందా అమెరికా ప్రభుత్వాత్తులనీ, వారికి నెలకు 800 డాలర్ల, మొదటి పిల్ల వాడికి 50 డాలర్లు తరువాత పిల్లలకు ఒక్కొక్కరికి 25 డాలర్లు ఇస్తున్నారని యీ పత్రంలో ఆరోపించారు.

క్యూబా తిరుగుబాటు వైదలను ప్రశ్నించడం వల్ల యీనమావారం జరుగుతపడిందన్నారు.

లారీ పైనుంచి పడి ఒక వ్యక్తి మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 29

ముకుంద అనే 50 ఏండ్ల వ్యక్తి బొగ్గుతెస్తున్న లారీపైనుండి క్రింద పడి మరణించాడు.

చిలకలగూడ పబ్లిస్కూలు శవపంచాయితీ జరిపి ప్రమాదంవల్ల ఇతను మరణించినట్లు నిర్ణయించారు.

తిరుపతి-విజయవాడల మధ్య మరోరెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు

తిరుపతి, ఏప్రిల్ 29

ఇదివరలో విజయవాడా తిరుపతి మధ్య రాకపోకలు సాగిస్తున్న 2 ఎక్స్‌ప్రెస్ బస్సులు కాక అందనంగా మరో 2 ఎక్స్‌ప్రెస్ బస్సులను నడపటానికి, తిరుమల-తిరుపతి దేవస్థానం వారు అంగీకరించారు.

(స్వ. వి)

వాషింగ్‌టన్ పశు ప్రదర్శనశాలలో భారత రాయబారి బహూకరించిన పెదపులి ఇటీవల మరణించింది. ఈ పులి రాయబారి పెంపుడుపులిగా ప్రసిద్ధికెక్కి అమెరికా బాలబాలికలను విశేషంగా ఆకర్షించింది.

అమెరికా గృహాలి - గృహాలంకరణ

బొరంగాబాద్‌లో ఇంజనీరింగు కాలేజి

బొంబాయి, ఏప్రిల్ 29

బొరంగాబాద్‌లో మరాల్వాడా ప్రాంతమునకు ఒక ఇంజనీరింగ్ కాలేజి నెలకొల్పి ప్రతిపాదనను భారత సాంకేతిక విద్యామండలి కేంద్ర భాగం ఆమోదించింది. బొంబాయిలో మరో పాలిటెక్నిక్ విద్యాలయాన్ని గూడా నెలకొల్పుట కంగీకరించింది ఈ పాలిటెక్నిక్‌లో 300 మందికి వ్రవేశార్హత ఉంటుంది.

మహబూబాబాద్, ఏప్రిల్ 29

మరిపాడ గ్రామంలో గత 24 రాత్రి ఆగయ్య ఇంట్లో దొంగలు జొరబడి రు. 128 లు విలువగల అస్తి దోచుకపోయారు.

డిగాల్ కునియంత్రుత్వ తుల్య అధికారం

మరికొంతకాలం ఉండగలదట

పారిస్, ఏప్రిల్ 29

అల్జీరియాలో మరికొంత కాలం అత్యయిక స్థితి కొనసాగ గలదని ఫ్రెంచి సమాచార శాఖ మంత్రి లూయిబ్రెరెనోయర్ విన్నయిక్కడ అన్నారు.

రెండవతీరుగుబాటు వన్వాహాలకు పరిష్కారం సంధికొట్టినట్లుగూడ వారు తెల్పారు.

అల్జీరియా తిరుగుబాటు సేనానుల వెనుక, వారికి అండగా పదివాలయం దగ్గరనుంచి క్రిందిదాకా అన్ని స్థాయిలలోను సహాయకు లున్నారు. ప్రభుత్వనిబ్బందిలో, పరిపాలనా వ్యవస్థలో కొలనం వేయటానికి కొంత వ్యవధి పడుతుంది.

వివాహ మహోత్సవాలు, నూతన వధూవరులు

జి బి మంగారాం కంపెనీకి చెందిన వరకురాం గంగారాం దంపతులకు శ్రీ పురుషోత్తమ దూయిమణి గత 27వ తేది విందు ఇచ్చినప్పుడు తీసిన చిత్రం

2 లక్షల ప్రత్తి బేళ్ళ దిగుమతి

బొంబాయి, ఏప్రిల్ 29

వచ్చే జూలై నుంచి యీ సంవత్సరాంతంలోగా విదేశాలనుంచి 2 లక్షల బేళ్ళ ప్రత్తి దిగుమతి చేసుకోటానికి ప్రభుత్వం అనుమతించుతుందని బిక్స్‌టైల్ కమిషనర్ తెల్పారు.

హైదరాబాదు, ఏప్రిల్ 29

నిజాంరాజు అయ్యవమా జం 60వ వార్షికోత్సవం మే 7 నుంచి 10 తేది, వరకు హిందీ విద్యాలయంలో జరుగుతాయి.

ఉత్తరప్రదేశ్ పరిషత్తు శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి కుమార్తె కృష్ణకుమారి, సౌరాష్ట్ర మంత్రి శ్రీ మందుముల నరసింగరావుగారి కుమారుడు నరసింహారావు వివాహం జరిగిన సందర్భంలో తీసిన చిత్రం

నూతన వధూవరులు. వరుడు శ్రీ జూలూరి జగదీశ్వరయ్య కుమారుడు ఉమాకాంతం, వధువు శ్రీ మాతర్ల రామారావు కుమార్తె కమలాకుమారి

నాగార్జున సాగర్‌లో 144 సెక్షన్

రెండు కార్మిక ముఠాల మధ్య సంఘర్షణ ఫలితం

హైదరాబాదు, ఏప్రిల్ 29

నాగార్జున సాగర్ వద్ద పని చేస్తున్న రెండు కార్మిక ముఠాల మధ్య సంఘర్షణ ఫలితంగా 144 వ సెక్షన్ అమలు చేశారు.

విశాఖ పట్టణం, పాల్మూరు ముఠాల మధ్య యీ సంఘర్షణ జరిగింది. దీని ఫలితంగా 144 వ సెక్షన్‌ను జారీచేసి, ముగ్గురు కన్నా ఎక్కువ సంఖ్యలో గుమిగూడటాన్ని నిషేధించారు.

శుక్రవారం నాటి ఉదయం 8.30 గంటలకు అకస్మాత్తుగా, రెండు ముఠాలకు చెందిన కార్మికులు ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకోవారంభించారు. దీంతో అక్కడి కార్మికులలో వంచలనం కలిగి, ఎక్కడి వారక్కడ పారిపోనారంభించారు.

కలెక్టరు, పోలీసు మావరించడం తంటులో సహా ఒక పోలీసు దళం వెంటనే యీ ప్రాంతానికి వచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట అయేసరికి వేలాది కార్మికులు ఇరువైపుల గుమికూడి ఒకరినొకరు సవాలు చేసుకోనారంభించారు. ఒకరిపై ఒకరు రాళ్లు వర్షం కురిపించుకొన్నారు. ఈ గలాటాలో 10 మందికి గాయాలైనవి

వెంటనే సమయానికి పోలీసు దళం ఇంకా అధికంగా వచ్చి, కార్మికుల నందరినీ చెదరగొట్టేసి శాంతిని నెలకొల్పారు. కార్మిక ప్రాంతాలలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

రోజుకి 17 నయాపైసల ఖర్చుతో

మీ యింట్లోకూడా ఒక గ్రంథాలయం నెలకొల్పుకోవచ్చు

నెలనెలా 5 రూ.ల చొ॥ 18 నెలలు (మొత్తం 90 రూ.ల మాత్రమే!) కడితే:

* మీరు ఏరి కోరుకునే 100 రూ.ల మంచి తెలుగు పుస్తకాలు
* ఉచితంగా మరో 9 పుస్తకాలు
* పుస్తకాభిమానం అభిమాన పత్రిక 'పుస్తక ప్రపంచం' 18 సంచికలు మీకు లభిస్తాయి
* పోస్టేజి ఖర్చులు ఉచితం
* ఇవికాక యావజ్జీవితం మీరు మరో 5 విధాల సౌకర్యాలు పొందుతారు

ఈ సౌకర్యాలవల్ల మీకు 38 రూ.లు కలిసొస్తుంది

'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక'కు

చందాదారులుగా చేరండి

ఇంతవరకూ 4,000 పుస్తకాభిమానులు చేరారు

'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక' నిర్మించిన్నారీ వివరాలు తెలిపే చిన్నపుస్తకం ఉచితంగా కావాలంటే ఈ క్రింది అడ్రసుకు రాయండి

ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక
c/o ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్. ఎ.పి.

పుస్తక ప్రచురణలో 37 ఏండ్ల అనుభవంగల ఎం. శేషాచలం అండ్ కంపెనీ (బుక్సెల్లర్స్, సికింద్రాబాద్, మద్రాసు) వారు 'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక'ను ప్రారంభించి నిర్వహిస్తున్నారు

పంచాంగం

ఆదివారం

30 ఏప్రిల్, 1961

శ్రీ ప్లవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమి రాత్రి 12-10 వరకు, చిత్త ఉదయం 5-55 వరకూ ఉపరి స్వాతి తెల్లవారు జామున 5-45 వరకు. వర్జ్యం పగలు 11-29 మొదలు 1-4 వరకు

వ్యాపారస్తులకు :-మార్కెటు బందు

రైతులకు:- చెట్లు నాటుటకు, ధాన్యాలు నిలవచేయుటకు, కోతలకు మంచిది మిగత మామూలు పనులు చూచుకొనుట మంచిది.

మంచి చెడ్డలు:- పుణ్య దేవతా కార్యాలకు, మాటింగులకు, పోవుటకు పెద్దలతో సంప్రదింపులకు, సిరాస్తి వరిష్కారాలకు ప్రయాణాలకు పెట్టుబడులు పెంచుటకును మంచిది. గాయములు తగులుటకు, కలహములు వచ్చు అవకాశములున్నవి.

అదృష్ట సంఖ్యలు:- 3 0-4.

ఆంధ్రభూమి

ఆదివారం, 30 ఏప్రిల్ 1961

కాంగో సైనికుల రాజకీయ చర్యలు

రాజకీయ నాయకులు అంతః కలహాల్లో నిమగ్నులై స్వీయ ప్రయోజనాన్ని తప్ప, దేశ శ్రేయస్సును గమనింపలేక పోయినప్పుడు సైన్యాధిపతులు, సైనికోద్యోగులు ప్రమేయం కల్గించుకోవడం ఈ శతాబ్దం ఉత్తరార్ధంలో మామూలు అయింది. ముస్లిం దేశాల్లో ఇది అధికంగా వున్నా, ఇతరత్రా కూడా ఈ సంఘటనలు జరుగుతూనే వున్నవి

కాంగో లో కసవూబు, పోంబే ప్రభృతులు కాక్యలట్‌విల్లేలో దేశ భవిష్యత్తు మీద చివరి సంప్రతింపులు సాగిస్తూ, వుండగా వీరి సంఘం కాంగో సైనికులు గృహ నిర్బంధంలో వుంచి సమాధానానికి వచ్చేవరకూ విడుదల చేయడం జరగదని ప్రకటించారు. కాంగో సైనికులు అంతర్యుద్ధం వల్ల ఏర్పడిన అస్థిమిత పరిస్థితులతో అసంతృప్తి చెందారు. వారికి సక్రమంగా వేతనాలు ముట్టడం లేదు. దేశంలో అరాచకం ఏర్పడి నందున అహర్నిశం ఆయుధాలు ధరించి విశ్రాంతి లేకుండా వుండవలసి వస్తున్నది. రాజకీయ నాయకుల మధ్య స్పర్ధలు పెరగడం వల్ల జాతీయ సైన్యంకూడా చీలిపోయి, రాజకీయ నాయకుల చేతుల్లో పరికరాలుగా తయారైనవి. సైన్యంలో ఐకమత్యం నశించింది. ఒక విభాగంపై మరొక విభాగం యుద్ధం చేసే విపరీత పరిస్థితులు ఏర్పడినవి. సైన్యంలో అసంతృప్తి ప్రబలిన కారణంగానే సైనికులు రాజకీయ నాయకులకు శ్రీముఖం ఇవ్వడం జరిగింది. కాంగో జాతీయ నాయకులు ఇప్పటికీ వారి కర్తవ్యాన్ని గుర్తించినట్లు కన్పించదు.

ప్రథమ ప్రపంచ సంగ్రామంలో, సోవియట్ రష్యా అవతరణకు దోహదం చేసింది జార్ సైనికులన్న విషయాన్ని కాంగో జాతీయ నాయకులు గుర్తుకు తెచ్చుకోవడం మంచిది. పరిస్థితులు దుర్భరం కాగా రష్యా సైనికులు, జర్మనీ సైనికులతో రణరంగంలోనే రాజీపడి, రాజకీయ నాయకులతో నిమిత్తం లేకుండా యుద్ధాన్ని విరమించారు. ఆ పరిస్థితులు బోల్షివిక్కు నాయకులు అధికారంలోకి రావడానికి తోడ్పడినవి. కాంగోలోనూ ప్రస్తుతం పరిస్థితులు అదే విధంగా వుంటున్నవి. సైన్యం మీద రాజకీయ నాయకులకు అధికారం లేదు. రాజకీయ నాయకులు కోరినట్లల్లా ఇక మీదట కాంగో సైన్యం వ్యవహరింపక పోవచ్చును. కాక్యలట్‌విల్లే సమావేశంలో పాల్గొనక స్వరాష్ట్రానికి వెళ్ళదలచిన పోంబేను అటకాయించి, నిర్బంధించి వేస్తూ, ఇతర నాయకులను కూడా అంగీకారానికి వచ్చే వరకూ నగరం వదలివెళ్లడానికి వీలు లేకుండా చేయడంలో నే కాంగో సైన్యం రాజకీయ నాయకుల అదుపు ఆజ్ఞల్లో వుండదనే విషయం స్పష్టమైంది.

కాంగో జాతీయ నాయకులు చరిత్ర నుంచీ గాదు, స్వానుభవం నుంచి కూడా పాఠం నేర్చుకొనడానికి నిరాకరిస్తున్నారు. రాజకీయ పరిష్కారానికి ఇప్పుడు తీవ్ర ప్రతిబంధకం పోంబే వైఖరే. కసవూబూ వలెనే వీరు కూడా పరిస్థితుల ఒత్తిడి వల్ల రాజీ విధానాన్ని అనుసరించ గలరని ఆశింప వచ్చును.

శాంతి భద్రతల సంరక్షణ బాధ్యతలతోపాటు పరిపాలనా బాధ్యతలను కూడా కాంగో సైనిక దళం స్వీకరిస్తే పరిస్థితులు పూర్తిగా విషమించవచ్చును. లుముంబా హత్యకు కారకులైన వారు కాలగతిని తెలుసుకుని ప్రవర్తించడం వారికి, వారి దేశానికి మంచిది.

యోగాసన పరిశోధనల ఫలితాలు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

యోగాసనాలవలితంగా శరీరంలో కలిగే భౌతిక మార్పులను నిర్ణయించేందుకు ఇంతవరకు జరిగిన పరిశీలనల వివరాలను కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. కర్మార్కర్ నేడు లోక్‌సభలో శ్రీ రామ్‌కృపన్ గుప్తా అడిగిన ఒకప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెబుతూ ఈ విధంగా తెలియజేశారు:

1. గురడె పనిచేయకుండా చేయగలమన్న కొంతమంది యోగులు చెప్పే మాటలను ఎక్స్-రే, ఎలక్ట్రోకార్డియోగ్రాఫ్‌వంటిఆధునికయాంత్రిక సాధనాలవల్ల పరీక్షించారు. గురుడె పనిచేయకుండా చేయడానికి యోగులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ గురుడె పనిచేస్తూనేవుందని పరీక్షవల్ల తేలింది.

2 సమాధిలోకి వెళ్ళిన ఇద్దరు వ్యక్తులనుగురించి, మంచుగడ్డ అంతచల్లగావున్న నీటిలో దాదాపు ఒక గంటసేపు చేతులోంచి ఏమీ ధారకనవరచకుండా వున్న మరొయిద్దరిని గురించి, జరిగిన పరిశీలనలనుబట్టి యోగాసనాలకు అలవాటుపడ్డ వ్యక్తులలో మామూలు వ్యక్తులలో ఇందుకు సంబంధించి కనబడేఉద్రేకాలు ఎక్కడో అణగారిపోయాయని తెలుస్తోంది. అయితే వాటి ప్రాముఖ్యాన్ని నిక్కచ్చిగా తెలుసుకునేందుకు ఇంకా పరిశీలన జరగవలసి వుంది.

3 భూగర్భంలో గోతులలో చాలా రోజులుపాటు వుండగలనని చెప్పే యోగిని, గాలిచొరని పెట్టెలోవుంచి చూశారు. చాలా తక్కువ మోతాదు ఆక్సిజనిలో ఆయోగి వుండగలడని ఆ పరిశీలనవల్ల తేలింది. ఈ ఫలితాలను ధృవపరిచేందుకు యింకా పరిశీలనలు జరగవలసి వుందనడం నిర్వివాదం.

ఈ పరిశోధనలు సాగించడానికి వీలుగా యోగులు ముందుకు రానందున యీ పరిశీలనలు పరిమితి స్థాయిలోనేజరుగుతున్నాయని చెప్పక తప్పదు.

జపుళి మిల్లుల ఉత్పత్తి

బాంబాయి, ఏప్రిల్ 29

1961 మార్చిలో జపుళి మిల్లులలో 150 మిలియను పౌన్ల ప్రత్తినూలు 421 మిలియను గజాల నూలు వస్త్రాలు ఉత్పత్తిలయినట్లు తాత్కాలిక అంచనా, 1961 మార్చిమాసాంతంలో నూలువస్త్రపతి శ్రమకు వంచన కాంపోజిట్ మిల్లులలో 1.32 లక్షల బేళ్ళు అమ్మకం కాకుండాను 1.27 లక్షల బేళ్ళు అమ్మకం, బట్వాడా కాకుండా నిల్వ వున్నట్లు అంచనా వేశారు.

ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు స్వర్గీతా రామానుజం

41 వ వర్ధంతికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారతదేశ ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ శ్రీనివాస రామానుజం 41 వ వర్ధంతి సందర్భంలో భారత ప్రభుత్వ ప్రాచీన పత్రాలయశాఖ వారు శ్రీ రామానుజం జీవితానికి సంబంధించిన కొన్ని పత్రాలను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేశారు శ్రీ రామానుజం వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఫైలులోని పత్రాలు ప్రదర్శించబడతాయి అ ఫైలు కొంతకాలం క్రిందట మద్రాసు పోర్టుట్రస్టు నుంచి ప్రాచీన పత్రాల కార్యాలయానికి పంపారు. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ రామానుజం మద్రాసు పోర్టు ట్రస్టులోని ఒక కార్యాలయంలో 1912 లో గుమాస్తాగా చేరారు. ఆ గుమాస్తా ఉద్యోగం కోసం 1912 ఫిబ్రవరి 6 వ తేదీన అయన పెట్టుకున్న దరఖాస్తు, ప్రొఫెసర్ హిల్ ప్రొఫెసర్ హార్డీ, శ్రీ రామానుజం కృషిని గురించి వ్రాసిన లేఖను ఆ పత్రాలలో వున్నాయి. ఈ పదర్శనం మే 5 వ తేదివరకూ ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకూ తెరిచివుంచబడుతుంది

జీవిత విశేషాలు

శ్రీ రామానుజం జననం 1888 లో అయన యొక్క అఖండ మేధాసంపత్తినీ, ప్రతిభనూ పరిగణించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసానికి మద్రాసు విశ్వవిద్యాలయం 1914 లో అయనకు స్కాలరుషిప్పు యిచ్చారు. అయన కేంబ్రిడ్జిలో 5 ఏళ్ళు ఉన్నారు. గణిత శాస్త్ర రంగంలో అయన యొక్క ప్రశంసనీయకృషికి పరిగణనగా 1918 ఫిబ్రవరిలో అయన్ను రాయల్ సొసైటి సభ్యుడుగా తీసుకున్నారు అదే సంవత్సరంలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం అయన్ను ట్రినిటి కాలేజి ఫెల్లాగా చేశారు. అయన అక్కడ ప్రొఫెసరు జి. హెచ్. హార్డీ క్రింద పనిచేశారు కొన్ని విషయాలను బట్టి చూస్తే శ్రీ రామానుజం ప్రపంచ గణిత శాస్త్రజ్ఞులలో అగ్రేసరుడని ప్రొఫెసరు హార్డీ అన్నారు.

జాతీయ సైనికవిద్యార్థి దళాల అభివృద్ధి

కేంద్ర సలహాసంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

దినదినాభి వృద్ధి చెందుతున్న జాతీయ సైనిక విద్యార్థి దళాలు వ్యవస్థకు అవసరం కాగల అధికారులను తర్ఫీదు జేసేందుకు రెండవ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించవచ్చునని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ యివాళ ఇక్కడ జాతీయ సైనిక విద్యార్థి దళ కేంద్ర సలహా సంఘం 17 వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ నూచించారు.

ఈ దళం డైరెక్టరు సమర్పించిన నివేదికను చర్చించి. యీ సంఘం జాతీయ సైనిక విద్యార్థిదళం, రైఫిల్ దళం సహాయ సైనిక విద్యార్థిదళం సాధించిన ప్రగతిపట్ల సంతృప్తి వ్యక్తీకరించింది. జాతీయ సైనిక విద్యార్థిదళంలో సభ్యుల సంఖ్య యీ ఏడాది ఏప్రిల్ 1 వ తేదీన 2,70,486 ఇది నిరుడికంటే 352158 ఎక్కువ. ఎన్. సి. సి. రైఫిల్ దళంలో సభ్యుల సంఖ్య 2 37 లక్షలు. ఆ సంఖ్య, లక్ష్యాన్ని (2.5 లక్షలు.) మించినందుకు ఈ వ్యవస్థను శ్రీ కృష్ణమీనన్ ప్రశంసించారు.

సహాయ సైనిక విద్యార్థిదళంలో సభ్యులసంఖ్య గత ఆర్థిక సంవత్సరంలో 9,01,430 నుంచి 10 27759 కు పెరిగింది. ఇందులో కొంత పునర్వ్యవస్థీకరణ కూడా జరిగింది.

కాంప్లీలోని ఎన్, సి. సి. ఆఫీసర్ల శిక్షణ సంస్థలో గత డిసెంబరు నాటికి 890మంది యన్. సి. సి. ఆఫీసర్ల ప్రీ కమిషను శిక్షణను పూర్తి చేస్తున్నారు. మరో 316 మంది ఆఫీసర్లు యీ సంవత్సరం తర్ఫీదు అవుతున్నారు. 1961 జూన్ నుంచి నవంబరువరకూ మరో రెండు శిక్షణ తరగతులు నిర్వహించ బడతాయి. వాటిలో మరో 450మంది ఆఫీసర్లకు తాళీదు ఇస్తారు.

డార్జిలింగ్ లోని హిమాలయా పర్వతారోహణ శిక్షణ సంస్థలో బాలికలకోసం ప్రత్యేకంగా ఒక ప్రాథమిక పర్వతారోహణ శిక్షణ తరగతి ప్రారంభించబడింది. నలుగురు ఎన్ సి. సి. లేడి ఆఫీసర్లూ, అయిదుమంది సైనిక విద్యార్థినులు తర్ఫీదు పొందుతున్నారు. బాలికలు పర్వతారోహణలో తర్ఫీదుపొందడంలో ఇదే ప్రథమం. ఇంతవరకూ మొత్తం 65 మంది ఎన్. సి. సి. ఆఫీసర్లు యీ పారిశ్రామిక శిక్షణ పొందారు.

వారణాసి, ఏప్రిల్ 28

సాహు రసాయనిక ద్రవ్యాల, రసాయినిక ఎరువుల సంస సాహు పురిలో నిర్మించిన సోడా ఆష్ కర్మాగారానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి. గుప్త నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం జరిపారు.

కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో నూతనాధ్యాయం

అంతః కలహాలు కారణంగా పార్టీ నిజస్వరూపం ప్రజకు తెలసింది.

విజయవాడలో జరిగిన అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలు పార్టీ చరిత్రలోనే చరిత్రాత్మక పరిణామానికి 60 వీరార్పణ చేశాయి. మహాసభలో చర్చకువచ్చిన అంశాలలో తీవ్రత హెచ్చుస్థాయిలోనే ఉన్నా ప్రధానాంశాలలో అన్ని వర్గాల మధ్య ఏమీ భావం కుదరడం గమనార్హం. ఏవో విప్లవాలకోసం ప్రజలలో అందోళనలు రేకెత్తించడం కంటె పార్లమెంటరీ పద్ధతులను అనుసరించడమే ఉచితమని తీర్మానించారు. పార్టీకి సంబంధించిన ఎన్నో రహస్యాంశాలు పైకి రావడం ఈ సభలలోనే ప్రారంభమైంది.

కమ్యూనిస్టులు తమదృష్టిని పార్లమెంటరీ విధానాలవైపు మరల్చుకోగలిగారు. జాతీయ దృక్పథాన్ని అవలంబించడానికికూడా సన్నద్ధులవుతున్నారు అని లండన్ టైమ్సు వ్యాఖ్యానించింది ఈ అంశాన్ని భారతీయ పత్రికా ప్రపంచం విస్మరించడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. ఈ మహాసభలలో కనిపించిన భేదాభిప్రాయాలు తరచిచూడవలసినవే.

ఇందులో కమ్యూనిజం అనే దాని మీదనే అనేకులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. ఎవరికివారే తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ ప్రసంగించారు.

బ్రిటన్ ధోరణి

కమ్యూనిస్టులవల్ల ఏనాడూ బ్రిటిష్ జనవాక్యంలో ఏవిధమైన మార్పూ రాలేదు. కమ్యూనిస్టులను గురించి లండన్ టైమ్సు ఎన్నడూ శ్రద్ధవహించలేదు. ఈనాడు టైమ్సు పత్రిక భారత కమ్యూనిస్టుపార్టీ విషయమై అవలంభించిన వైఖరిలో కూడా కొత్తదనమే లేదు. అయితే బ్రిటిష్ కన్సర్వేటివ్ విధానానికి భారత సంప్రదాయబద్ధ విధానానికి తేడా ఉన్నమాట వాస్తవం.

పరిణతులు ఏ పరిణామం పొందుతాయో తెలియనిదశలో ఉన్నప్పుడు వాటిని గురించి వీరు ఒక నిశ్చయానికి రాలేదు. అటువంటప్పుడు విచ్ఛిన్న శక్తులేనామాత్రవ్యవస్థమీద తమ ప్రభావాన్ని ప్రసరింపచ గలుగుతాయి.

శక్తివంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనని దేశాలలో బ్రిటిష్ పరిశీలనా జ్ఞానం ఏ విషయంమీదా ఉండదు. అందువల్లనే పత్రికలవారు సంప్రదాయ విరుద్ధ విషయాల మీద తమ అభిప్రాయాలను అభివ్యక్తీకరించడానికి సాహసించరు విద్రోహకర విధానాలతో ప్రజాస్వామ్యాన్ని పడద్రోయటానికి కమ్యూనిస్టులు నిరంతరం కృషిచేస్తూనే ఉంటారు.

జాతీయతనేగాక పార్లమెంటరీవిధానాన్ని కూడా అతిక్రమించడానికి కమ్యూనిస్టుపార్టీ నిలబడుతున్నదని అనడానికీమీ సందేహంలేదు.

తటస్థవిధానం

భారతప్రభుత్వం అవలంభించిన తటస్థ విధానం దేశదేశాలకు ఆదర్శంగా ఉన్నా కమ్యూనిజం ఛాయ తగిలినచోట మాత్రం ఇది కొంత దెబ్బతింటూనే ఉన్నది. ఈ అమూతాలకు కమ్యూనిస్టులే మూలకారకులు.

విర్మాణాత్మక విధానాల మీద దీనికి గల అవిశ్వాసం వల్లనే ఈ పార్టీ ప్రజాబిప్రాయాన్ని కూడా త్రోసి రాజని ఆ సానుభూతిని కోల్పోతుంది.

ఈ కారణాలచేత 'టైమ్స్' పత్రికతో ఏకీభవించడానికి ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. ఇది వివరణ మాత్రమే కాని సమర్థన మాత్రం కాదు.

పాక్షిక దృష్టితో ఒక అభిప్రాయానికి రావడం ఎంతటిదో, పాత పుంతలలోనే ఆలోచన సాగించడమూ, నిర్బంధంగా ఒప్పించడమూ అంతటివే. ప్రచ్ఛన్న యుద్ధం జరిగే దేశాలలోనే కాక దానికి బయటఉన్న ప్రాంతాలకుకూడా ఇవి హానికరాలే.

విజయవాడలో

విజయవాడలో జరిగిన మహాసభలలో కమ్యూనిస్టుపార్టీలో వచ్చిన ముఖ్యమైన మార్పుగా ఒకటి చెప్పక తప్పదు

సర్వవిషయాలనూ బహిరంగ సభాప్రదేశంలో చర్చించడమే ఆ మార్పు ముఖ్యమైన చర్చలు రహస్యంగానే జరిగాయి. అక్కడ విలేఖరులకు ప్రవేశమూ లేదు. అయినా అన్ని అంశాలను గురించీ బహిరంగంగా చర్చించడం పార్టీ చరిత్రలోనే ఇది మొదటిమారు.

అంతః కలహాలు కారణంగా ఏర్పడిన వర్గాలవారు పత్రికాముఖంగా వెలువరించిన అభిప్రాయాలు వారి వారి అంతర్గత భావాలను ప్రజలకు తెలియబరచినవి.

పార్టీ జాతీయ సమితి పరస్పర సంబంధంలేని రాజకీయ తీర్మానాలను పార్టీలో ప్రవేశ పెట్టడంకూడా అనుకోని సంఘటనయే. ఉభయ వర్గాల తీర్మానాలూ "న్యూ ఏజ్" పత్రికా సంచికలో వెలువడ్డాయి

ఉభయ వర్గాలమధ్య వాదోపవాదాలు తీవ్రంగానే జరిగినా చివరకు ఓప్పందానికి రావడం గమనించ దగ్గది. పార్టీ అవలంబించ

శ్రీ విక్టర్ అభయవర్ధన

వలసిన విధానం ఈ సమావేశంలో నిర్ణయం కాలేదు. మితవాద పక్షంగా వ్యవహరింప బడేవారు. ప్రవేశ పెట్టిన రాజకీయ తీర్మానం తీవ్రవాదులను ఆకట్టుకోవడంకోసం కొద్ది సవరణలతో ఆమోదింప బడింది. అమృతసర్‌లో జరిగిన తీర్మానాలను మించినవేవీ పార్టీ నిర్వహణ విషయంలోచర్చకు రాలేదు. పార్టీలో ఏర్పడిన కల్లోలాను చక్కబడ్డానికి రణాదివే నాయకత్వంలో చెప్పకోదగ్గ కృషి ఏమీధారుగవేదు.

గడచిన రెండుమూడు సంవత్సరాలలో పార్టీలోని అంతఃకలహాలు కారణంగా బాలావిషయాలు వెనకబడి పోతున్నాయి. ఇతర రాజకీయాల పక్షాలలో పలనే దీనిలో కూడా వ్యక్తులమధ్య పోరాటాలు రేగాయి.

భారత ప్రధాని విధానాలపట్ల తమ వైఖరి ఎలా ఉండాలనేది ఇక్కడ ముఖ్యాంశంగా కనిపించింది. కాంగ్రెస్‌లోను బైటాకూడా వామపక్షములతో సన్నిహిత సంబంధం నెహ్రూకు కలిగేటట్లు వాతావరణాన్ని సమకూర్చాలన్నారు. మితవాదులు అలా కాకుండానెహ్రూకు తమ పక్షంవైపు తిప్పకోవడానికి తీవ్రమైన ఒత్తిడి తేవాలన్నారు తీవ్రవాదులు.

ఏది ఎలా జరిగినా ఒకటిమాత్రం సత్యం సర్వ సిద్ధాంతాలను మాటు పరచడానికి వారి వ్యక్తిత్వాలు నిలబడ్డాయి, విజయవాడలో అనిపించకపోదు. అన్నివర్గాలవారికిసంఖ్యాబలానుసారం జాతీయ మండలిలో ప్రాతినిధ్యం లభించింది. అధిక సంఖ్యాబలం కలవారే కార్యక్రమ భారం వహించడం ముదావహం.

అయినా భారత కమ్యూనిస్టుపార్టీ అంతః కలహాలు ఏ కార్యాచరణకో పనికిరాని అంతరాయాలుగానే నిలిచిపోయాయి. విజయవాడ మహాసభలు ఈ అభాసాన్ని మరింత పెంచాయి. అంతే! (ఇన్సా)

విమాన ప్రమాదం

జొహానిస్‌బర్గ్, ఏప్రిల్ 28

స్కాండినేవియా కు చెందిన ప్రయాణీకుల డకోటా విమానం ఖార్టూమ్ విమానాశ్రయం వద్ద అగ్ని ప్రమాదానికి గురిఅయింది. ఇథియోపియాకు చెందిన మరో విమానం గుద్దుకొనడంతో స్కాండినేవియన్ విమానానికి నిప్పంటు కొంది.

ఒక ప్రయాణీకురాలికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

స్వీడెన్‌లో టాగూరు శతజయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

స్వీడెన్‌లో డాక్టరు రవీంద్రనాథ్ టాగూర్ శతజయంత్యుత్సవాల నిర్వహణకు పెద్ద ఎత్తున సన్నాహాలు జరిగాయి. ఈ ఉత్సవాలను ఏర్పాటుచేయడానికి, ఉన్నతాధికారులు కల్గిన, 16 మంది సభ్యులతోకూడిన కేంద్ర సంఘాన్ని నెలకొల్పారు. ఈ సంఘంలోని సభ్యులలో స్వీడిష్ సాహిత్య అకాడమీ శాశ్వత కార్యదర్శి డాక్టర్ అండర్ డిస్టర్లింగ్ నోబెల్ సంస్థ డైరెక్టరు శ్రీ నీల్స్‌కెస్టాహ్లే భారత దేశంలోని మాజీ స్వీడిష్ రాయబారి శ్రీమతి ల్యూమిర్డ్వార్ ప్రభృతులు ఉన్నారు.

ఈ ఉత్సవ కార్యక్రమాలను టాగూరు సర్వతోముఖమైన ప్రతిభను గ్రహించేందుకు అనువుగా ఏర్పాటు చేశారు. మే 4 వ తేదీన స్వీడిష్ రేడియో ద్వారా చిత్ర నాటకం సమర్పణతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి మే 5 వ తేదీన డాక్టరు ఓస్టరింగ్ టాగూరు జీవితం, రచనలను గురించి, రేడియో ప్రసంగం చేస్తారు.

అసలు ఉత్సవాలు 1961 వ సంవత్సరపు అకురాలు కాలంలో జరుగుతాయి. ఈ సందర్భంలో ఒక బహిరంగ సమావేశం ఏర్పాటుచేసి టాగూరుపై ఉపన్యాసం ఇప్పిస్తారు. భారతీయ సంగీతం గేయాలు వినిపిస్తారు. టాగూరు వ్రాసిన చిత్రాలు. ఆయనఫోటోలు,వ్రాతప్రతులు,ప్రచురణలు మొదలైన వాటిలో ఒక ప్రదర్శనం ఏర్పాటు చేశారు.

టాగూరును గురించిన ఒక ప్రత్యేక డాక్యుమెంటరీ చిత్రం చూపుతారు. టెలివిజన్‌ద్వారా పోస్టాఫీసు నాటకాన్ని ప్రదర్శిస్తారు.

బ్రిటన్‌లో ఏర్పాట్లు

మహర్షి టాగూర్ శతజయంత్యుత్సవ సందర్భాన బ్రిటన్‌లో ఉత్సవ నిర్వహణ సంఘం ఏర్పాటు చేయదలచిన కార్యక్రమాల వివరాలను లండన్ సచిత్ర వారపత్రిక స్పియర్‌రాజు సంచికలో వెల్లడించింది మహర్షి టాగూర్‌ను భారత దేశమే కాక ప్రపంచం అంతా గౌరవిస్తుందనీ ఉత్సవ నిర్వాహక సంఘానికి ప్రధాన మంత్రి మాక్మిలన్ పోషకులనీ, మే 8-వ తేదీన అల్బర్ట్ హాలులో జరిగే సమావేశంలో లార్డ్ హాల్స్‌మ్ ప్రధాన వక్తగా ఉపన్యాసం చేస్తారనీ, ఆ పత్రిక వివరించింది. మే 8వ తేదీన బ్రిటిష్ ఫిల్ము ఇన్‌స్టిట్యూట్ వద్ద టాగూరు సప్తాహ ప్రారంభోత్సవం రాకుమారుడు ఫిలిప్ అధ్వర్యంలో జరుగుతుందనీ, బ్రిటన్‌లోని ఇతర ప్రధాన నగరాలన్నిటాకూడాతా సందర్భంలో ఉత్సవాలు జరుగుతాయనీ స్పియర్ తెలియజేసింది.

విశ్వకవి టాగూరు మానవాళికి అంతకు చెందినవాడనీ యీనాడు విభిన్నవర్గాలుగా చీలిపోయిన దేశాలన్నీ ఏకమై ఆయనను సంస్మరించుకోవడం ఆయన ప్రతిభకు తార్కాణమనీ ఆ పత్రిక వ్రాసింది.

ఉద్యోగాలు వదులుకుని భారతదేశం వచ్చిన పోర్చుగీసు సేనానులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

ఇద్దరుపోర్చుగల్ సైనికోద్యోగులు గోవాలోని వారి ఉద్యోగాలను వదులుకొని మార్చి 25వ తేదీన భారత దేశంలో తలదాచుకున్నారని విదేశాంగ శాఖ వివరణకర్త ఒకరు విలేకరులకు ఇవాళ చెప్పారు. సాన్ మేరియా సంఘటనలో పోర్చుగీసు ప్రభుత్వ వైఖరిని విమర్శించినందుకు వీర్ని పోర్చుగల్ అధికారులు నిర్బంధించారు. వీరు నిర్బంధం నుంచి తప్పించుకుని భారతదేశం వచ్చి ఆశ్రయం అడిగారు. వీరు ప్రస్తుతం బెల్గాంలో వున్నారు. వీరికి ఆశ్రయం ఇచ్చే విషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నట్లు ఈవివరణకర్త వెల్లడించారు.

సర్దార్ ఫణిక్కర్

శ్రీనగర్, ఏప్రిల్ 28

సర్దార్ కె. ఎం. ఫణిక్కర్‌కాశ్మీర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా నియమించబడినారు. ఆయన మే ఒకటవ తేదీన పదవీ స్వీకారంచేసి నాలుగేళ్ళపాటు పదవిలో ఉంటారు.

నిరసనవ్రతం

(7వ పేజీ తరువాయి)

చెక్కితే బాగుంటుందాని పరిశీలిస్తున్నారు.

"ఏదీ పేరులు ఎలా రాస్తున్నారో కాస్త చూడనీయండి" అని కిషోరీలాల్ చితకాయని చేతిలోని కాకితాన్ని తీసుకున్నాడు.

ఆ కాకితం మీద రాసిన అక్షరాలను చూచే పరికి సేఠ్‌జీ మొఖం పరిబడింది ఒళ్ళంతా చీమలు జెర్రెలూ ప్రాకినట్లయింది. ఆ కాకితంలో "బాబు గోవర్ధన్‌దాసుగారి ఛేర్మన్ కాలములో యీ విగ్రహం ప్రతిష్ఠాపించ బడినది." అని రాసి వుంది.

"ఏమిటి? ఇలా రాయిస్తున్నారు. దాని అర్థ మేమిటి? ఈ విగ్రహాన్ని మీ రిచ్చారా లేక నే నిచ్చానా మునిసిపాలిటికి?" మాటుగా కోపంగా అడిగాడు శేఠ్‌జీ ఛేర్మన్‌గారిని.

గోవర్ధన్‌దాసు కొంచెం కంగారుపడ్డాడు ధైర్యం తెచ్చుకుని "వుండండి శాంతించండి. తొందర పడబోకండి. నేను చెప్పేది కొంచెం వినండి మీ పేరు గూడా దానిమీద చెక్కబడుతుంది. భయపడకండి ఇదిగో యీ కాకితం చూడండి. దాని మీద ఏమి రాసివుందో కొంచెం చదవండి. దానిమీద "ఈ శిలావిగ్రహం గోవర్ధన్‌లాల్‌గారి చేత మునిసిపాలిటికి బహూకరించబడింది "అని రాసి వుంది" అన్నారు.

"హు. అయితే మరి నా పేరు ఎక్కడ చెక్కిస్తారు?" అన్నాడు శేఠ్‌జీ.

"వెనక ప్రక్కన చెక్కిస్తాలెండి"

"ఆ వెనక ప్రక్కనా? దమ్మిడి గూడా ఖర్చు పెట్టకుండా నీ పేరేమో ముందు ప్రక్కన ప్రముఖంగా చెక్కించుకుంటున్నా. నాలుగు వేలు యిచ్చినందుకు నా పేరు వెనక ప్రక్కన చెక్కిస్తావు? ఈ విగ్రహాన్ని చూడటానికి వచ్చే ప్రజలంతా ముందుగా నీ పేరు చూస్తారు. ఎందుకంటే అది ముందు ప్రక్కన వుంది కాబట్టి నా పేరు అసలు ఎవరూ చూడనే చూడరు. అది వెనక ప్రక్కన వున్నది కాబట్టి. నేను యిన్ని వేలు ఖర్చు పెట్టింది దీని కోసరమేనా? నన్ను మోసం చెయ్యాలని చూస్తున్నావా? అసంభవం" అన్నాడు ఆగ్రహంగా శేఠ్ కిషోరీలాల్.

గోవర్ధన్‌బాబు ఏమీ మాట్లాడలేదు. అలాగేచూస్తూ కొంచెంసేపు నిలబడ్డాడు. కొద్ది క్షణాల తరువాత "నా పేరు చెక్కించుకోవడానికి నాకు హక్కు లేదనుకుంటున్నావా? నేను యీ గుడ్డుబానికి ఛేర్మన్ని. అంటే ప్రథమ పౌరుడను."

"కావచ్చు. మీరు ఎవరయినా కావచ్చు. ఎంత గొప్పవారి వయినా కావచ్చు. కాని యీ విగ్రహాన్ని చేయించింది నేనని మరచిపోకండి. దీనికయిన ఖర్చంతా నేను భరించాను. అందువలన నా పేరు ముందు ప్రక్కన చెక్కబడాల్సిందే. అదే న్యాయం. మీ పేరు కావాలంటే వెనక ప్రక్కన చెక్కించుకోవచ్చు అందుకు మీకు యిష్టం లేకపోతే చెప్పండి. నా విగ్రహాన్ని నేను తీసుకునిపోతా." అన్నాడు బెదరిస్తూ శేఠ్ కిషోరిలాల్.

గోవర్ధన్‌బాబు దీర్ఘంగా ఆలోచించాడు ఇవ్వాళ విగ్రహాన్ని గనక కిషోర్‌లాల్ తీసుకుని పోయాడంటే ప్రజలలో పెద్ద గోల పుడుతుంది ప్రజలలో తన పలుకుబడి పలచబడి పోతుంది. కొత్త ఛేర్మన్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ సమయంలో గొడవపెట్టుకోవటము అంత మంచిది గాదని తలపాడు. "సరే లెండి శేఠ్‌జీ తమరి పేరే ముందు ప్రక్కన చెక్కనీయండి. నా పేరు వెనకాలే చెక్కిస్తాలెండి. ఇందులో ముంచుకు పోయింది ఏముంది" అన్నాడు.

ఇంతట్లోకి ఛేర్మన్‌గారి బంట్రోతు ఒక వుత్తరాన్ని తెచ్చి యిచ్చాడు. ఆయనకు అది శ్రీ భాయి సాహేబుగారి వద్దనుంచి వచ్చింది. గోవర్ధన్‌బాబు ఆ వుత్తరాన్ని విప్పి సాంతం చదివాడు. మరొకసారి చదివాడు. కొత్త చిక్కు వచ్చిపడింది ఆయనకు. కిషోరీలాల్ వైపుతిరిగి "ఇదుచూడండి శేఠ్‌జీ ఇంకొక కొత్త చిక్కు వచ్చిపడిందియిప్పుడు శ్రీ భాయిసాహేబుగారు వుత్తరం రాశారు, విగ్రహ ప్రతిష్ఠాపకుని పేరు ప్రముఖంగా ప్రజలకు బాగా కనిపించే చోటులో చెక్కించవలసినదిగా ఆయన తాళీదుపంపించారు మామూలుగా విగ్రహ ప్రతిష్

ఆంధ్రభూమి

30-4-1961 ఆదివారం

జానుతెను తీరుతెన్నులు-11

మార్గ-దేశి కవితా స్వరూపాల పరిణామ పరిశీలన-7

వాస్తవానికి తత్సమ తద్భవేతర మైన కేవల దేశభాషలో రచి యించబడిన కవితలే దేశికవిత అవుతాయి కాని యిటువంటి కేవల దేశభాషామయాలైన దేశి కవితలు ప్రాకృత భాషా పరాలుగా భరతుని కాలంలోనే ఉపరూపమైనట్లు కని పిస్తుంది ప్రాకృత భాష తత్సమ తద్భవదేశి భాషాభాగాలదో మూడు విధాలని భరతుడనడం యీవిధంగా మూడు విధాలైన భాషాభాగాలతో కూడిన ప్రాకృతాలను దేశభాష లనడం గమనించితే భరతునికి ప్రాచీనకాలంలోనే శౌరసేనీత్యాది సప్తవిధ ప్రాకృతాలలోనుసంస్కృత భాషావదాలు సమరూపంగా ప్రవే శించాయని తత్సమ పద యుక్తాలైన ప్రాకృతాలనే దేశ భాషలన్నారని పోల్చవలసి వస్తుంది. దేశభాషాకవిత అన్నప్పుడు భాషా శబ్దాన్ని పరిత్య జించితే-దేశసంబంధమైనకవితఅన్న అర్థంలో "దేశికవిత" అనే శబ్దం రూపొందుతుంది. సంస్కృత ప్రభావం తగలను కేవల దేశి భాషాకవితావరంగా నిలిచిన "దేశికవిత" శబ్దం సంస్కృతభాషా వృందస్సుల ప్రభావం తగిలిన తర్వాత తత్సమ రూపంగా వాటిల్లో కొంత దేశిత్వం ఉన్నందువల్ల తత్స మ తద్భవాలు సమ్మిళితమైనా దేశి కవితగానే పేర్కొనబడిందన్నమాట.

భరతుని నాట్యశాస్త్రం భాషావరా లు [illegible] పేర్కొన బడినాయి [illegible] ప్రవృత్తి, అరభటి [illegible] వృత్తుల్ భారతీవృత్తి వాగ్వ్యా [illegible] వాయములు [illegible] ప్రయోగించదగిన యీ [illegible] వృత్తుల్ సంస్కృత భాషనే యోగించాలని భరతుడు చెప్పాడు యా వాక్ప్రధానా పురుష ప్రయోజ్యా శ్రీవర్జితా సంస్కృత వాక్యయుక్తా స్వనామధేయై ర్భరతైః ప్రయుక్తా నాటకమే వృత్తివృత్తిః (నాట్య. 20 అధ్యా. 25)

మూలోకంలో వివిధ దేశాల్లోని వేషభాషా భావార్థాలను స్పష్టంగా తెలియజేసేది కాబట్టి ప్రవృత్తి అనబ డిందనిఅవంతి. దాక్షిణాత్య, పాంచాలి ఓర్రమాగధి మన్న నాల్గు విధాలతో ఉన్న ప్రవృత్తి దేశవేష భాషాచారా దులననుసరించి పెక్కు విధ్యం కలిగి ఉంటుందని భరతుడు ఈ క్రింది విధంగా వివరించాడు.

చతుర్విధా ప్రవృత్తిశ్చ
పోక్తానాట్యప్రయోక్తృభిః
స్త్రీదేశభాషాచార
పాంచాలమాగధీతి॥

అత్రాపి ప్రవృత్తి రితిస్మాత్-ఉచ్యతే-పృథివ్యాం నానా దేశవేష భాషాచారవార్తాః వ్యాప్నువంతీతి వా వృత్తిః ప్రవృత్తిశ్చనిబేధనాత్-తస్మాత్-యథా పృథివ్యాం నానా దేశాస్సంతి కథ మాసాంచతుర్విధత్వముత్పన్నమ్, సమాన లక్షణ ప్రసాంప్రయోగ ఉచ్యతే-సత్యమే త్ర సమాన లక్షణః ప్రయోగః-అతు నానా దేశవేషభాషాచారోలోక ప్రకృత్యాలోకానుమతే ను వృత్తి అన్న ఉపరూపకం కోహలుని సంశ్రితమన్యమ యాతుర్విధత్వ మభిహితం భారత్యారభటీ సాత్వతి కైశికవేశి-వృత్తి సంశ్రితేష్వమీషు ప్రయోగేష్వభిరతాదేశాః యతః ప్రవృత్తిచతుష్టయమభినివృత్తం ప్రయోగశ్చోత్పాదితః (నాట్య 13 అధ్యా. 216 పుట)

ఈ సందర్భంలో ప్రవృత్తులను భరతుడు వివరించిన దానికి మించి (పైపేర్కొనానికి తర్వాత యేయే దేశ సులే యేయే వృత్తులనాశ్రయిస్తారో వివరించాడు) ప్రాకృత భాషా భాగంలో పాల్గొంచి మైన భాషగురించి పేర్కొన్న సందర్భంలో వివరించిన దానికి మించి దేశభాషా రచనా స్వరూపం గురించి వేరేమీ వివరం నాట్య శాస్త్రం వల్ల తెలియదు.

అయితే దాదాపు భరతుడు నాటి వాడేనని పించుకొన్న కోహలుడు ఉపరూప కాలము వివరించే సందర్భంలో వాటిల్లో మార్గదేశి భేదాలను పేర్కొన్నట్లు శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు ఒక సందర్భంలోవివరించారు. నాటిక ప్రకరణిక, భాణిక హాసిక, వ్యాయోగిని, డిమిక, కలోత్పాహవతి, చిత్ర, జుగుప్సిత, చిత్రకాల అనేపది ఉపరూపకాలు మార్గ పద్ధతికి చెందిన ఉపరూపకాలనీ డోం బాణిక, ప్రేరణం, రామక్రీడం, రాగ కావ్యం, హల్లీసకం, రాసకం అనేపది దేశపద్ధతికి చెందిన ఉపరూపకాలనీ కోహలుడు పేర్కొన్నట్లుకూడా శ్రీ రామకృష్ణ కవిగారుపేర్కొన్నారు. ఈ ఉపరూపకాలలో మార్గోపరూపకాలు, దేశ్యపరూపకాలు ప్రత్యేక లక్షణాలతోపాటు ద్వివిధాలైన భాషా భేదాలను సైతం అనగా సంస్కృత దేశి భేదాలను సైతం కలిగి ఉన్నాయనే చెప్పవలసి ఉన్నది. అంటే మార్గపద్ధతికి చెందిన నాటికాదులైన పది ఉపరూపకాలలో తొలుత సంస్కృత భాషనే ప్రయోగించే వారనీ దేశపద్ధతికి చెందిన డోంబికాది పది ఉపరూపకాలలో తొలుత దేశభాషలనే ప్రయోగించే వారనీ భావించవలసి ఉన్నదన్నమాట. మార్గోపరూపకాలైన నాటికాదుల లక్షణాలను వినియోగించి దేశభాషల్లో అయా మార్గోపరూపకాలను సృష్టించడానికి అవకాశం ఉన్నది. ఇదే విధంగా దేశ్యపరూపకాలైన డోంబికాదుల లక్షణాలను వినియోగించి సంస్కృత (మార్గ) భాషలో అయా దేశ్యపరూపకాలను సృష్టించడానికి అవకాశం ఉన్నది. కాబట్టి మార్గదేశి లక్షణ భాషా పరమైన యీ ఉపరూపక వ్యవస్థ సైతం లాక్షణికంగా కోహలుని నాటకే తారు మారు చెందినాయని నిస్సందేహంగా చెప్పడానికి అవకాశం ఉన్నది. కాబట్టి తొలుత మార్గపరమై కలసినదో దేశిపరమై చెలసినదో తెలియని విధంగా భాణిక వలెను" (నాట్య. 20 అధ్యా. 61 పుట. ఫుట్‌నోటు. 15)

అని వ్రాయడంలో ఔచిత్యం కాని కనీసంతద్భావవ్యక్తీకరణ ప్రయత్నంలో నిర్దుష్టమైన విస్పష్టత కాని గోచరంకాదు ఇరతకూయీపరిశీలనలో మనకు మార్గదేశి భాషాపర మైన వ్యవస్థ వృత్తులలోను ఉపరూపకాలలోను తార్మారైనటు స్పష్టమైనది. కాబట్టి కోహలుడు పేర్కొన్న దేశ్యరూపకాలు దేశభాషా దేశిలక్షణ పరాలని (భాణిక అన్న ఉపరూపకం తప్ప) విస్పష్టంగా తెల్పున్నది. అందువల్ల మార్గదేశి కవితా స్వరూపాల నిర్ణయానికి కేవలం భాషను మాత్రమే మనం ఆశ్రయించక తప్పదనీ భాషేరాలైన లక్షణాలను ఆశ్రయించితే ప్రయోజనం లేదనీ నిర్ణయానికి రాక తప్పదు. కాగా సంస్కృత భాషల్లో దేశ భాషల్లో [వాయబడిన కవితదేశికత అనీ వ్యాయబడిన కవిత మార్గకవిత అనీ ఒక స్పష్టమైన నిర్వచనం రూపొందినది. తత్సమతద్భవ దేశివిభాగాలతో ఉన్న యీ దేశ భాషలో కవితలు ఆయా త్రివిధ పద పూర్ణమై ఉండవచ్చును. లేదా కేవలతత్సమ' కేవల తద్భవ, కేవల దేశిపద పూర్ణమై ఉన్నా ఉండవచ్చును. లేదా యే రెండు విధాలైన పదజాలంతో అవిర్భవించినదైనా కావచ్చును. ఇంక యిప్పుడు నన్నెచోడ కవిరాజ శిఖామణి పేర్కొన్న మార్గదేశికవితల తీ రటువంటిదో పరిశీలించుదాము. ఎక్కడో వాట్యశాస్త్రంలో తొలుత పరిమితార్థంలో ప్రయుక్తమైన మార్గ శబ్దం వాట్య గాంధర్వ వరమై తత్సంజ్ఞానాచకంగా రూపొంది చివరికి భాషా సంజ్ఞా [వాచకంగా సైతం నాట్యసంగీత శాస్త్రాల ప్రభావంతోనే వ్యవహరింప బడింది. వాస్తవానికి కవిత మార్గ దేశి భేదాలతో రెండువిధాలని లేం తెలుగుచందోగ్రంథకర్తా పేర్కొనలేదు. ఈ భేదాలు సంస్కృత చ్ఛందస్సులలో గాని ప్రాకృత చ్ఛందస్సులలో గాని యెక్కడా పేర్కొనబడినట్లే కనిపించదు. చతుష్షష్టి కళాప్రపూర్ణుడైన కవిరాజ శిఖామణి నాట్యసంగీత శాస్త్రాల ననుసరించే యీ మార్గ దేశికవితా భేదాలను పేర్కొన్నట్లు కనిపిస్తుంది. మార్గదేశి కవితా శబ్దాలను ప్రయోగిస్తూ యీ క్రింది పద్యాలు రచియించాడు.

మునుమార్గ కవితలోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గున నిలిపి రంధ్రవిషయం
బునఁజనఁజాళుక్యరాజు మొదలుగఁ బలువుర్.
(కు. 1అ. 23ప.)

సురవరులం గ్రమంబున వచో
మణి సంహతిఁబూజచేసి మ
ద్గురు చరణారవిందములకుం
దగ నమ్మతిఁ జేసి కొల్చి వి
స్తరమతులం బురాణకవి
సంఘము నుత్తమమార్గ సత్యవీ
శ్వరులను దేశిసత్యవుల
సంస్తుతిఁజేసి మనోముదంబునన్
(1.అ. 24 ప.)

మార్గ కుమార్గము దేశియ
మార్గమువగవంగఁ దమకుమదివదల
కదుర్మార్గవులందలఁపనలతిమహిను
ర్మార్గ పదవస్తులనఁ దగా
కవులకున్ (1. అ. 28 ప.)

మృదురీతినూక్తులింపొదవింపమేల్లిల్ల
దేశిమార్గంబుల దేశియములుగాన
లంకారములఁ దావలంకరింప
(1. అ. 36 ప)

మార్గదేశికవితలు- మార్గదేశికవులు అను శబ్దాలను పైపద్యాలలో నన్నెచోడుడు యేఅర్థాలలో ఉపయోగించాడో అయా పద్యాలలో ఉన్న భావార్థాలేమో పరిశీలించి గ్రహించవలసి ఉన్నది.

"పూర్వకాలంలో మార్గ కవిత లోకంలో వెలయగా చాళుక్యరాజు మొదలైనవారు పెక్కుమంది ఆంధ్ర దేశంలో దేశికవిత పుట్టించి తెలుగులో నిలిపినారు" అని "మును మార్గకవిత" ఇత్యాది పద్యానికి భావం.

ఈ పద్యంలోఉన్న "తెలుంగున" అనే సప్తమ్యంత పాఠంకంటే పాఠాంతరమైన "తెలుంగును" అనే ద్వితీయాంత రూపం అర్థవంతమై ఉంటుంది. అప్పుడు "పూర్వకాలంలో మార్గ కవిత అంటే సంస్కృత కవిత్వం లోకంలో వెలయగా ఆ తర్వాతి కాలంలో చాళుక్య రాజు ప్రభృతులు తెలుగు దేశి కవిత్వాన్ని సృష్టించి తెలుగు భాషను ఆంధ్ర దేశంలో నిలబెట్టారు" అన్న భావం అ పద్యంవల్ల రూపొందుతుంది. సంస్కృత కవిత్వం చాలా ప్రాచీనమైనదనీ తెలుగుదేశి కవిత్వం చాలా అర్వాచీనమైనదనీ యీ పద్యం వల్ల మనకు స్పష్ట మవుతున్నది.

"సురవరులం గ్రమంబున" ఇత్యాది పద్యారంభం చూడవలసి ఉన్నది ఈ పద్యంలో కృత్యాదిగా తాను చేసిన దైవ ప్రార్థనాదికాలను క్రమంగా వివరించాడు. కవిస్తుతి గురించి పేర్కొంటూ చోడుడు "విస్తరమతులంబురాణ కవిసంఘము నుత్తమ మార్గ సత్కవీశ్వరులను దేశి సత్కవుల సంస్తుతిఁజేసి మనోముదంబునన్" అని అన్నాడు పూర్వ కవిస్తుతిలో వాల్మీకి, వ్యాస, కాళిదాస, భారవి, ఉద్భట, బాణులను స్తుతించాడు. అనంతరం దేశి కవిత వృద్ధిచేసిన చాళుక్య రాజ బృందాన్ని స్మరించాడు. ఈ స్తుతిలో వాల్మీకి మొదలు బాణుడువరకూ ఉన్న కవులందరూ సంస్కృత భాషా కవులే అనగా మార్గకవులే అయినా చోడుడందరినీ మార్గ కవులుగా పేర్కొనలేదు. వాల్మీకి వ్యాసాదిపురాణనిర్మాతలైన కవులను విస్తారమైన బుదులు గల పురాణ కవి సంఘంగా పేర్కొన్నాడు. కాళిదాసాది కవులను ఉత్తమ మార్గ సత్కవులుగా పేర్కొన్నాడు. వాల్మీకి మొదలు బాణుడు వరకు ఉన్న కవులనందరినీ మార్గ కవులనకుండా విస్తరమతులైన పురాణకవిసంఘమనీ ఉత్తమమార్గ సత్కవీశ్వరులనీ ద్వివిధాలుగా పేర్కొనడంలో అతని కొక ప్రత్యేకమైన ఉద్దేశమున్నట్లు గోచరమవుతుంది. వాల్మీకి వ్యాసుడు మొదలైన విస్తరమతులైన పురాణకవులందరూ పూజ్యులు - ఉత్తములు. పురాణ కవులుకాక తక్కిన కావ్యనాటకగద్య కావ్యగ్రంథ నిర్మాతలైన సంస్కృత కవులలో ఉత్తములు ఉత్తములుకాని వారు ఉన్నారు. పురాణకవి సంఘానికి తర్వాత వెలసిన కవులందరూ సంస్కృతంలో కవితనల్లిన ప్రతికవీ ఉత్తమ మార్గ కవిగా పరిగణింపబడడానికి అవకాశం లేదుగదా! అందువల్లనే నన్నెచోడుడు వాల్మీకి వ్యాసాది పురాణ కవిసంఘం విస్తరమతులు కలదవడంచేత ఉత్తమ నుత్తమ భేదమెన్నకుండా వారికి అందరినీ స్తుతించాడు. అనంతరవు సంస్కృత (మార్గ) కవులైన పెక్కుమందిలో తనకు నచ్చిన ఉత్తములైన సత్కవులను కాళిదాసు, భారవి, ఉద్భట, బాణులను సంస్తుతించాడు. పురాణ కవి సంఘం పేరుతో మహర్షులైన కవులను వాల్మీకి వ్యాసులను ఇద్దరినే స్తుతించాడు గదా చోడుడు వారి యిద్దరినే పురాణకవిసంఘమని సంఘ శబ్ద ప్రయోగంచేసి పరిగణించి ఉంటాడాఅని యెవరైనా సందేహింపవచ్చును. కాని చోడుడు స్తుతించడంలో పేరెత్తి పురాణ కవులను వాల్మీకి వ్యాసమహర్షులను మాత్రమే పేర్కొని స్మరించినా అతని దృష్టిలో మరికొందరెవరో పురాణ కవులైన మహర్షులున్నారనీ అందువల్లనే పురాణ కవి సంఘమని సంఘశబ్ద ప్రయోగం చేశాడని చెప్పవలసి వున్నది. వాల్మీకి వ్యాసులకు భిన్నులైన పురాణ కవి మహర్షు లెవరో యీ రచన సందర్భంలో నన్నెచోడుడు దృష్టిలో ఉండక పోయినట్లయితే కాళిదాసును స్మరిస్తూ వ్యాసిన

భాసురమతి వాల్మీకి
వ్యాసాదులుచనిన జగతివర
కవితా సిం
హాసనమెక్కి కవీంద్రుల
దాసులఁగానేల్యె గాళి
దాసుఁడు పేర్మిన్॥

అన్న పద్యంలో వాల్మీకి వ్యాసాదులు అని "అది" శబ్దాన్ని ప్రయోగించనే ప్రయోగించడు. కాబట్టి వాల్మీకి వ్యాసులకు భిన్నులైన పురాణ కవి మహర్షులు కొందరు చోడుని దృష్టిలో ఉన్నారనడం విస్పష్టంకాగా వాల్మీకి వ్యాసులిద్దరు మాత్రమే కాక మరికొందరు మహర్షులు కూడా పురాణ కవులైనవారు అతనిదృష్టిలో ఉన్నందున "పురాణ కవి సంఘ"మని సార్థక ప్రయోగం చేశాడనే చెప్పవచ్చు. అయితే యింతకూ వాల్మీకి మొదలు బాణుడు వరకూ చోడుడు స్తుతించిన సంస్కృత కవులంతా మార్గకవులేనన్న విషయం విస్పష్టం ఇంక దేశి సత్కవులంటే మామూలు చోడు దేశ భాష యైన ఆంధ్ర భాషాకవులనే గాని వేరుకాదు. (సశేషం)

బుద్ధవిహారంలోని సువిశాలమైన పబ్బిక బయలు దృశ్యం

శాంతి, స్నేహాల విధానము

బ్రతుకుదేశాలకు సోవియట్‌దేశం చేసే ఆర్థికసహాయం హెచ్చుతూ ఉండటానికి కారణమేమని యెవరో ఒకసారి పూర్వపు అమెరికావిదేశాంగ మంత్రి జాన్‌ఫాస్టర్‌డలైస్‌ను అడగ్గా అతడు దానికి సమాధానమేమీ చెప్పలేకపోయాడు, "దానికి తగు కారణమేమీ కనబడదు" అని మాత్రం అన్నాడు. అవును, నిజంగానే, పాశ్చాత్య విధానాలధోరణిలో ఆలోచించే చాలామంది రాజకీయవేత్తలకు అంతర్జాతీయ రంగంలో సోవియట్ దేశం తీసుకొనే చర్యలు అర్థంకావు. ప్రతిఫలం ఆశించకుండా ఒకదేశం మరొకదేశానికి యెలా సహాయం చేస్తుందాఅని వారు తికమకలు పడుతుంటారు. గొప్ప బలాన్ని కలిగి ఉంటూకూడా ఒక దేశం చిన్న దేశాలను యే విధంగా గౌరవించగలదు, పటుతరమైన ఆయుధాలను కలిగి ఉంటూ కూడా ఒక దేశం యే విధంగా నిరాయుధీకరణను కోరగలదు అన్న విషయాలు కూడా వారికి అర్థంకావు.

కాని వీటిని అర్థం చేసుకోవటం యేమంత కష్టమైన విషయంకాదు. ఏ దేశ విదేశాంగ విధానమయినా దాని దేశీయ విధానానికి సంబంధం కలిగి ఉంటుంది. అది ఆ దేశపు సామాజిక నిర్మాణంపైన ఆధారపడి ఉంటుంది అందువల్ల సహజంగానే సోవియట్ దేశ విదేశాంగ విధానాన్ని గురించి ప్రస్తావించాలంటే, సోవియట్ రాజ్య దేశీయ విధానం గురించి తెలుసుకొనవలసి ఉంటుంది.

సోవియట్ దేశం చూడటానికి వచ్చిన వారందరూ అక్కడ జరగుతున్న బ్రహ్మాండమైన నిర్మాణాన్ని చూచి ఆశ్చర్య పోతుంటారు. సోవియట్ దేశంలో ప్రతిచోటా-సైబీరియాలో, ఉక్రేనియాలో, మధ్య ఆసియాలో ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందజేయటంకోసం విద్యుత్ కేంద్రాలు, గనులు, యంత్రాగారాలు, భవనాలు, నాటకశాలలునిర్మింపబడుతున్నాయి. బ్రహ్మాండమైన యీ నిర్మాణ కార్యక్రమం కొనసాగాలంటే సోవియట్ దేశానికి శాంతి అవసరమన్నది నిర్వివాదాంశమైన విషయం. సోవియట్

రచన: వై. సోపోవ్

దేశంలో యుద్ధాలు కావాలనే వర్గాలుగానీ, యుద్ధాల ద్వారా లాభాలు పొందుదామని ఆశించే వర్గాలుగానీ లేవు. అందువల్లనే సోవియట్ దేశం నుస్థిర శాంతిని కోరే విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది.

సోవియట్ దేశానికి వచ్చినవారిని ఆకర్షించే మరొకవిషయం యేమిటంటే, ఇక్కడ అన్నిజాతులకు సమానమైన హక్కులు ఉండటం. ఇక్కడ ఒక జాతివారిని మరొకజాతి వారు ద్వేషించటమనేది అసాధ్యమైన విషయం.

శాంతియుత సహజీవనం

సోవియట్ దేశంయొక్క శాంతి, అంతర్జాతీయమైత్రివిధానాలు వాస్తవ జీవితంలో యేవిధంగా అమలు జరుగుతున్నాయి? ఒక చిన్న వ్యాసంలో యీ విషయాన్ని గురించి

(మిగతా 7వ పేజీలో)

కృష్ణవేణి

[శ్రీమతి ముప్పాళ్ళ రంగనాయకమ్మ రచించిన ఈ నవల పలువురు పాఠకులను ఆకర్షించింది. దానిలోని మంచి చెడ్డలను అనుశీలించండి. తెలుగులో మంచి పుస్తకాలు రావటం లేదనే అపపథ ఒకటి ఉన్నది. దానిని పోగొట్టడానికి ఈవ్యాసాలు ఉపకరిస్తాయని ఆశిస్తున్నాము.]

"మిరియపుపొడి పానకమున
మిళితముగా నారోగ్యము
సుఖములలో కష్టమ్ములు
సూత్రప్రాయముగ నంతె"

(పణ విపణి)

'మానిషాద ప్రతిష్ఠాం త్వం' అని కవిబుషి వాల్మీకి మధుర గభీర గళతంత్రులు శ్లోకశ్లోకాన్ని పలికిననాటి నుండి సాంసారిక జీవితంలోని కల్లోలాలే అక్షర తపస్వులకు ఉపాసనామంత్రాలవుతున్నాయి. సాంసారిక జీవితంలోని విష వలయాలనూ, రస విషయాలనూ స్పృశించకుండా వెలువడే కృతులు లేకపోలేదు కాని సాంఘిక వ్యవసకు మూల బీజమైన దాంపత్య పరిధిలో సాగినవే వరసలకు రస తృప్తి నిస్తున్నవి.

రామాయణంలో భారతంలో సతీ పతుల మధ్య ఎడబాటు కలిగించడానికి యత్నించిన రావణ, కీచకాదులు నాశనమయారు. అప్పటికి భార్యాభర్తలమధ్య వైషమ్యాలుండేవి కావు. రావణాసురుడు సీతాపహరణం చెయ్యకపోయినా, దుశ్శాసనుడు నిండు సభలో ద్రౌపదీ వస్త్రాపహరణ ఘాతుక కృత్యం సాగించకపోయినా ఆ యీ ఇతివృత్తా లంతగా నడిచేవి కావు. అంతగా అనవలసిన పనిలేదు-అసలు నడిచేవే కావు. అనంతర కాలంలో కాళిదాసాదులు నడిపిన కావ్యాలున్నూ సతీ పతులను విడిచి పోయినవి కావు. అయితే అవన్నీ ఒకానొక సాంఘిక వ్యవస్థలోని ధర్మ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సాగినవి.

ఈ నాడు వెలువడుతూన్న రచనలకూ దాంపత్య జీవితమే ప్రాతిపదిక. అయితే ఈనాటి స్త్రీ-పురుషుల చిత్తవృత్తులు వేరు. భారత రామాయణ కాలపు ధర్మ పత్నికి నేటి అర్థాంగికి ఎంతో మార్పు ఉంది. కాల మహాస్రవంతి ఎన్నో పరిణామాలను తెస్తుంది. ఎన్నిటిని తెచ్చినా భావస్రవంతిలో, మానవీయ దౌర్బల్య ప్రదర్శనలో పరిణామం లేదు. దాంపత్య జీవితంలో భార్యాభర్తృ భావం నాటిది, నేటిది సమానమే. అయితే నాడు ధర్మపత్నిగా ఉండే స్త్రీకి వివాహోత్సవం కానీ, పరంకానీ మరొక పురుషుని మీద దృష్టి ఉండేదికాదు. వేడది (మరొక దృష్టి) ఒకానొక నాగరకత పలితంగా వచ్చివడ్డది. ఇదేదో పాశ్చాత్యవాసనా జన్యమని మనం భావించ నవసరంలేదు. దేశదేశాలలో కాలకాలలో మార్పు వస్తూనే ఉంటుంది. ఈ మార్పు విశ్వమంతా ఉంటుంది. ఆ దేశాలవారు విశృంఖల విహారాన్ని పోషించడంలేదే; ఆ విహారం పాశ్చాత్య దేశాలలోనూ దోషమే అయినప్పుడు ఇది ఎక్కడి నుంచో మనకు దిగిందనుకోవడం మన

ఉపశ్రీ

అజ్ఞత్వం. ఒక బాటమీద పోతూన్న మన జీవిత విధానాన్ని పాశ్చాత్యుల పాలనవల్ల ఏర్పడిన వ్యవస్థ మార్చిన మాట సత్యం. ఆ మార్పుల వల్ల కొన్ని సత్ఫరిణామాలూ కలిగాయి, విష ఫలితాలూ వచ్చాయి.

ఈ ఈ పరిణామ, ఫలితాలను చిత్రించేది 'కృష్ణవేణి'. సమగ్రంగా కాదు కాని అధికాంశం లేఖామూలకంగా నడిచిన ఇతివృత్త మిది. సర్వ సాధారణంగా స్వీకరించిన ఇతివృత్తానికి యోగ్యమైన నిర్వహణ విధానాన్ని గ్రహించగలగడం కొంత చెయ్యితిరిగినవారు. కాని చెయ్యలేనివని "కృష్ణవేణి" లేఖారూపంలో వెలువడడం అవిశేషమే దీనినీ "కృష్ణవేణి" అనడం కంటే త్రివేణి అంటే బావుండేది. చివర వరకూచూచిన వారికి అద్యంతాలలో కనిపించే కృష్ణవేణి ప్రధానభూమికగా గోచరించడంలో ఆశ్చర్యం లేదు. నిశితంగా చూచిన వారికి శాంత, అరుణ కూడా ముఖ్య భూమికలుగానే కనిపిస్తారు. అయితే కథంతా చెప్తూన్నది కృష్ణవేణి కనుక అదే నామకరణం చేయడం మంచిదనిపించినా అనిపించ వచ్చు. వచ్చు కానీ—

కృష్ణవేణి భూమిక ఎంతటిదో అరుణ భూమికా అంతటిదే. అందరికంటె ఉదాత్తమైనది శాంత. మూడూ మూడుదిక్కులు. అరుణనూ శాంతనూ ప్రదర్శించడంలో కృష్ణవేణి తాను కొంత కనుమరుగే అయింది అందులో శాంత కనిపిస్తూన్నప్పుడు అరుణ, కృష్ణవేణి కనిపించనే కనిపించరు. అరుణ కొంచెం అరుణంగానే ఉంటుంది. శాంత అక్షరాలా శాంత. కృష్ణవేణి-అదొక ప్రవాహమే, నామకరణ విషయంలో పాత్రల స్వభావాలను కొంతలో కొంత ధ్వనింపజేయాలనే ఉద్దేశం రచన చేసే వేళ ఉన్నదనలేము కాని ఈ విధంగా పేర్లు పెట్టడం కూడా కొంత చెయ్యి తిరిగిన పనితనమే.

"కృష్ణవేణి" లోతులు చూడబోయేముందు, కొట్టవచ్చినట్లు కనిపించే

(మిగతా 7వ పేజీలో)

వాఙ్మయ మహాధ్యక్ష
శ్రీ వడ్లమూడి గోపాల కృష్ణయ్య

రాష్ట్రపతి నిలయంలోని బుద్ధవిహారం ఉద్యానవనంలో నిర్మించిన కృత్రిమ సెలయేరు

విదేశీ మారకద్రవ్యాన్ని విశేషంగా ఆర్జించిపెట్టే మొరాదాబాద్ ఇత్తడిపాత్రల పరిశ్రమలో తయారైన ఇత్తడి సామగ్రి

ఈవారం గ్రహబలం

30-4-1961 మొదలు 6-5-1961 వరకు

గ్రహస్థితి

మేషంలో రవిబుధులు, కర్కాటకంలో మంగళుడు సింహంలో రాహువు మకరంలో గురు శనులు కుంభంలో శుక్రుడు మీనంలో కుజుడు (1వరకు తర్వాత 2 నుంచి మార్గి) తులా వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

మీకు శాంతి సుఖాలు ఉంటవు. మనసు నిలకడ లేకపోవడంవల్ల ఏ విషయంలో సరియైన తీర్మానాలు చేయలేరు తమయన్ని కనిపెట్టి కొందరు మిత్రులు మిమ్మల్ని లేని పోని వ్యవహారాలలో దింపి అవసర సమయాలలో మొఖం తప్పించి మీకు శ్రమ లగ్గిస్తారు దైవబలం ఉన్నందువల్ల ముందుగానే మీరు జాగ్రత్త పడ గల్గుతారు ఆదాయం ఉంటుంది ఖర్చులు విడిగా కనిపెట్టుకుని ఉంటాయి బంధు మిత్రులకు సహాయ పడతారు అకస్మాత్తుగా ప్రయాణాలు చేయవలసి ఉంటుంది శత్రువులను లొంగదీళ్లు డానికి డబ్బు ఖర్చు చేస్తారు. పుటుదలలు పెరుగుతాయి మనసుకు ఉల్లాసం కల్గించడానికి వినోదాలలో కొంతకాలం గడుపుతారు సిరాస్తి సంబంధించిన పనులు నెరవేరవు పైగానిష్ఠూర్యాలు వస్తాయి. అగ్రిమెంట్లు పొందడం, ఇతరులకు హామీలుండటానికి సమయం కాదు కాంట్రాక్టు పనులలో ఎక్కువ కృషిచేస్తారు రవయితలకు ఇంజనీరింగు శాఖలలో పని చేయు వారికి తీరిక ఉండదు పాడిపంటలు మామూలుగా ఉండును దూర బంధువుల నుండి అశుభవార్తలు వింటారు వృత్తి వ్యాపారాలలో శ్రమ పెరుగుతుంది ఉద్యోగంలో మార్పు లు వచ్చే సూచనలున్నవి. 30, 1 తేదులు మేలివి.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

మీకు యోగవంతమైన కాలం, కార్య భారాలు పెంచుకుంటారు. ఇదివరకు వాతావరణం అనుకూలంగా ఉంటుంది. అప్పుల సహాయం లభిస్తుంది. మీ పనులయందు అందరూ మీకు ప్రోత్సాహాన్ని కలుగ చేస్తారు. అధికారులఆదరాభిమానాలు సంపాదించుకుంటారు. సంఘ రాజకీయాలలో మీ కృషి అనుకూలిస్తుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి మీకు ఒక శుభవ్యవసాయం లభిస్తుంది. దాని తో మీభార్య ఒక మెట్టుపైకి పోళ్లుతారు వినోదాలలో పాల్గొంటారు. ఆదాయం [illegible]. విలువగల వస్తువులు కొంటారు. [illegible] కార్యాలకు, [illegible] డబ్బు ఖర్చుచేస్తారు. విద్యార్థులకు ఆందోళన పెరుగుతుంది. ఆగన్తుకులు మీ వెలహాలు [illegible] పెట్టుబడులు పెంచుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. తోడిపంటలు తృప్తిగా ఉంటాయి స్వకీయపాయ వృద్ధికి పశువులు యంత్రాలు కొంటారు. స్థిరాస్తి లావాదేవీలు కొంత శ్రమ కల్గించి అనుకూలించును. కాంట్రాక్టు పనులు కమిషన్ పద్ధతులు లాభదాయకంగా ఉండును. బంధువుల ఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉండును ఉద్యోగంలో వాధ్యతలు పెరుగుదలతో పాటు హోదా కూడా పెరుగు అవకాశాలున్నవి.

మిధునం

(మృగశిర, 3,4 ఆరుద్ర, పునర్వసు, 1,2,3)

మీకు లోగడ ఉన్న అశాంతి, అసమానాలు పోయి ఉత్సాహం స్థైర్యంపెరుగుతుంది. వృత్తిపనిలోను ఉత్సాహంగా ముందుకు పోతారు శత్రువులు మిత్రులవుతారు. కోర్టు వ్యవహారాలలో అనుకూల వాతావరణం కల్గుతుంది పిల్లల విద్యాభివృద్ధి ప్రోత్సాహంగా ఉంటుంది స్థిరాస్తి కొనడం, అమ్మడం లాభిస్తుంది, భూములు కవళ్లకు ఇవ్వడం పచ్చుకొనడం తృప్తిగా పూర్తి అవుతాయి అధికారులలో ఒకరికి (ట్రాన్సఫర్, స్థానచలనం కల్గుతుంది బంధుమిత్రుల శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు. రాజకీయాలకు దూరంగా ఉండడం మంచిది. దూర బంధువులను కలుసుకోటానికి ప్రయాణాలు చేస్తారు పాడిపంటలు తృప్తిగా ఉండును కొన్ని విషయాలలో కొందరితో నిష్ఠూరంగా మాట్లాడి విరోధాలు తెచ్చుకుంటారు డబ్బు చేతికందుతుంది కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు వర్తుకుంటారు. అజాగ్రత్తవల్ల డబ్బు నష్టం కలుగు అవకాశాలున్నవి, కుటుంబ విషయాలలో అతృప్తి కల్గుతుంది పురాణకాలక్షేపం పెద్దల దర్శనం చేస్తారు గౌరవ మర్యాదలు నిలబెటుకుంటారు వృత్తి వ్యాపారాలు లాభకరంగా ఉండును ఉద్యోగంలో జవాబుదారి పెరుగుతుంది 2 వ తేది నుంచి పనులు చురుకుగా సాగుతాయి.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు అన్ని హంగులూ తేలుకు బడి ఉండి కారణాంతరాలవేత మన్న స్థిమితం లేకుండా పోతుంది. బంధుమిత్రుల బాధ్యతలు పైన పడతాయి మీయందు అందరికి గౌరవ ముండుట వల్ల మీ మాట చెలామణి అవుతుంది. ధనాదాయం పెరుగుతుంది కాని వచ్చినది వచ్చినట్టు ఖర్చు అవుతుంది ఆరోగ్యాలు తృప్తిగాఉండవు కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. ఇతరుల పనులలో చూపించిన ఆసక్తి మీ స్వంత పనులలో చూపక అశ్రద్ధ చేస్తారు అధికారులవంటి పెద్దలను కలుసుకుంటారు స్థిరాస్తి లావాదేవీలు అనుకూలంగా సాగుతాయి పాడి పంటలు తృప్తిగా ఉండును కాంట్రాక్టు పనులు మామూలుగా సాగిపోతాయి నూతన ప్రయత్నాలకు ఆటంకాలు వచ్చును కోర్టు పనులు వాయిదా వేయించుకోండి స్త్రీ వాంఛ పెరుగుతుంది. భాగస్తులతో సంప్రదింపులు జరుపుతారు స్పెక్యులేషన్ లాభించదు పుణ్యకార్యాలు నెరవేరుతవి బంధువుల దగ్గరనుంచి అశాంతి కరమైన వార్తలు వింటారు ప్రయాణాలలో జాగ్రత్తగా ఉండడం అవసరం వ్యవసాయపు పనులయందు శ్రద్ధ వహిస్తారు. వైద్యులకు, ఇంజనీరింగు శాఖలకు సంబంధించిన వారికి తీరిక ఉండదు. వృత్తి, ఉద్యోగాలు శ్రమ కలించును 4 నుంచి ఉత్సాహంగా పనులు జరుగుతాయి

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీ మాట చమత్కారం, సమయోచిత విచక్షణ పనుల యందు అనుకూలిస్తుంది పదిమందిని కలియ కట్టుకుని మీ పనులు సవరించుకుంటారు. మీ పలుకుబడిని విని యోగించి భార్య బంధువర్గానికి ఉపకారం చేస్తారు. అదాయం తృప్తిగా ఉంటుంది. మీరు ఇచ్చే చోట, తెచ్చేచోట పనులు మలభంగా జరుగుతవి రచయితలకు ప్రింటింగు ప్రెస్సులు కలవారికి తీరిక ఉండదు కుటుంబ వాతావరణం ఆనందంగా ఉంటుంది. పిల్లల శుభకార్య నిర్ణయాలు సంతోషంగా పూర్తి అవుతాయి వాహనాలు యంత్రాల వలన డబ్బు ఖర్చుతో పాటు అశాంతి కల్గుతుంది సిరాస్తి విక్రయాలకు కాలం అనుకూలంగా ఉంది కోర్టు కచ్చేరి వివాదాలు మొదట శ్రమకలిగినివి వివరణ పూర్తి అవుతాయి. పాడి పంటలు మామూలుగా ఉండును కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి. నౌకర్లతోను, తాబేదార్లవలన నష్టకష్టాలు రాకుండా జాగ్రత్త పడండి. స్పెక్యులేషన్‌వంటి దురాశల వల్ల నష్టపడతారు. దూర ప్రయాణాలు చేస్తారు పుణ్యకార్యాలయందు ఆసక్తి పెరుగుతుంది వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి. ఉద్యోగంలో అనుమానాలు పెరుగుతాయి.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త చిత్త 1,2)

అందరిని సంతోష పరచాలని మీరు లేని పోని బాధ్యతలు పైన పెట్టుకొని శ్రమ కల్గించుకుంటారు. మీ ప్రయత్నాలకు అవ్వక తోడ్పాటు ఉంటుంది అధికారులను తృప్తి పరచడానికి రహస్యపు పనులు చేస్తారు. మావల్ల సహాయం పొందిన వారే మీకు విరోధులవుతారు కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. ఇంటికి వచ్చిన బంధువులను గౌరవించడానికి డబ్బు ఖర్చు చేస్తారు. విందులలో పాల్గొంటారు. అదాయానికి లోటుండదు పిలలవల్ల ఖర్చులు పెరుగుతాయి. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు పూర్తి అవుతాయి. కవళ్లు, ఇవ్వడం, పుచ్చుకోడం చిక్కులు లేకుండా పూర్తి చేస్తారు. దూర దేశంనుంచి శుభవార్తలు వచ్చును. దస్తావేజులు, మొదలైన వ్యాతకోతలు పూర్తిచేస్తారు. ఇన్‌స్యూరెన్సు, ఇంజనీరింగు శాఖల వారికి పనులు చురుకుగా సాగుతాయి. పై అధికారులలో మార్పులు, స్థానచలనాలు కల్గు అవకాశాలున్నవి. కాంట్రాకు పనులకు పెట్టుబడులు పెంచుతారు భాగస్తుల సహాయం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును ఉద్యోగంలో మార్పులు రాగల సూచనలున్నవి ప్రయాణాలు చేస్తారు. ఉష్ణాధిక్యం వల్ల శిరోభారం, కండ్లకు అనారోగ్యం చేయవచ్చు 2,3 తేదులలో అనుకున్న పనులు నెరవేరుతాయి

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

గ్రహ బలం బాగుంది ఇటు వంటప్పుడే మీ పనులు చక్కబెటుకోవాలి వేటికైన అవకాశాలను నిర్లక్ష్యంగా జార విడవకుండా జాగ్రత్త పడండి మీరు పక్రమంగా వ్యవహరిస్తే మీరు లాభ పడతారు. ఇప్పుడు చేసే నిర్ణయాలు మీ భావి జీవితానికి తోడ్పడతాయి. అందరు మీకు సహాయ భూతులుగా ఉంటారు ఆర్థిక వృద్ధికి కాలం అనుకూలంగా ఉంది పిల్లలకోసం వస్తు వాహనాలు కొంటారు. కుటుంబ జీవితంలో ఆనందం పొందుతారు మీ అన్నం తింటూ ఇంటి వాసాలు లెక్కపెటే వ్యక్తిని దూరంగా ఉంచండి. ఆర్థిక కల్గించును. కోర్టు కచ్చేరి వ్యవహారాలలో పట్టుదలలు పెరుగుతాయి ప్రయాణాలు చేస్తారు. ఇతరులకు సహాయంచేస్తారు. మీ డబ్బు పోవడమేకాని పేరురాదు. పశు సంపద వృద్ధి అవుతుంది. కాంట్రాక్టు పనులలో గొప్పవారి సహాయం పొందుతారు. వ్యాపారంలో తృప్తి ఉండదు. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. 30, 1 లలో ఉత్సాహంగా ఉంటుంది.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ)

పరిస్థితులలో మంచి మార్పులు వచ్చును. బాలావరకు గ్రహములు అనుకూల సాన్నాలలో ఉన్నవి పనులయందు తెంపు, ఉత్సాహం పెరుగుతుంది కొంత కాలంగా ముందికి పడి ఎటూతేలని వ్యవహారం తిర్గి కదలిక బడుతుంది మిత్రుల ప్రోత్సాహముంటుంది. ప్రయాణాలు చేస్తారు కొన్ని సమయాలలో ఎవరిని లక్ష్యం చేయకుండా ముందుకు పోతారు మాట నిలబెట్టుకోడానికి శ్రమపడతారు అధికారులతో చర్చలు జరుపుతారు. విరోధాలు రాకుండా జాగ్రత్తపడండి. ఆర్థిక ఇబ్బందులు బాలావరకు తొలగిపోయి ప్రశాంతత కల్గుతుంది పిల్లలకోసం డబ్బు ఖర్చుచేస్తారు. సంఘ రాజకీయాలలో శ్రద్ధ పెరుగుతుంది. సినిమారంగంలో సంబంధమున్నవారు ఉన్నత స్థానాన్ని పొందుతారు వినోదాలలో కొంతకాలం గడుపుతారు స్పెక్యులేషన్ లాభించదు సిరాస్తిపరిష్కారాలు అనుకూలించును. కాంట్రాక్టుపనులు ప్రోత్సాహంగా సాగుతాయి పాడి పంటల అభివృద్ధి ప్రయత్నాలు తృప్తిగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో భాగస్తుల సహాయంతో లాభాలు సంపాదిస్తారు ఉద్యోగం మర్యాదగా గడిచిపోతుంది. అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలించును

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1)

మీకు ఏలోటూ లేకపోయినా భయాందోళనలు వేధిస్తూంటాయి. దైవబలంతో మీ కోర్కెలు నెరవేరుతాయి పుణ్యకార్యాలయందు ఆసక్తి పెరుగుతుంది. బంధుమిత్రుల శుభకార్యాలలో పాల్గొంటారు. స్థిరాస్తి మొదలైన వాటి విడుదల ప్రయత్నాలకు మధ్యవర్తులు సహాయపడతారు శ్రమపడి ఒకపని చక్కచేసుకుని తిరిగి పనపడదామంటే వీలులేకుండాఇంకో పని సిద్ధంగా కనిపెట్టుకుని ఉంటుంది విసుగులవల్ల మీ వస్తువులను నిర్లక్ష్యంగా మాట్లాడతారు. అదాయం వచ్చినది వచ్చినట్లుగా ఖర్చు అవుతుంది అవసరాలకు ఋణాలు చేయవలసి వస్తుంది కోర్టు కచ్చేరీ పనులు అనుకూలంగా నెరవేరుతాయి త్రిప్పట ఎక్కువగా ఉంటుంది పిల్లలవల్ల అశాంతి కల్గుతుంది ఉష్ణాధికంవల్ల గర్భకోశ అనారోగ్యం కల్గే అవకాశాలున్నవి కుటుంబ విషయాలలో అందరిని తృప్తిపరచలేరు అధికారులతో సంప్రదింపులు జరుపుతారు వాహనముల వల్ల ధనవ్యయంకల్గుతుంది ప్రస్తుతం ఇతరులకు హామీలుండే సమయం కాదు బంధుమిత్రుల కష్టనుష్టాలలో పాల్గొంటారు కాంట్రాక్టు పనులు తృప్తిగా సాగుతాయి స్పెక్యులేషన్ వంటి పనులలో దిగుతారు. వృత్తి వ్యాపారాలు క్రమపడకుండా లాభించును ఉద్యోగంలో అభివృద్ధికి ఎదురు చూస్తూ వుంటారు. 30, 1 లోను సంతోషవార్తలు వింటారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2,)

మీ పూర్వపుణ్యంవల్ల ఎన్ని చిక్కులువచ్చినా సులభంగా తేలిపోయి కార్యాలు సాధించ కల్గుతారు. ఒక మిత్రుడు ఎప్పుడూ మీకు తోడు నీడగా ఉంటాడు మీ మాట మంచితనంతో అధికారుల ఆదరాభిమానాలు సంపాదించుకుంటారు. బంధుమిత్రులలో మీయందు సదభిప్రాయం ఏర్పడుతుంది. సంఘంలో గౌరవం సంపాదించుకుంటారు. దేవతా కార్యాలలో పాల్గొంటారు. ఆదాయంపెంచే అవకాశాలున్నవి ఖర్చులు తగ్గించవలేగు అజాగ్రత్తపల్ల. మోసంవల్ల నష్టపడే సూచనలున్నవి లోగడ కొంత కాలానికి ముందు వదులుకున్న పనిని తిరిగి ప్రారంభం చేస్తారు పిల్లలవల్ల సంతోషం కల్గుతుంది స్థిరాస్తికి సంబంధించిన పనులు అనుమానాలు కల్గించును స్త్రీలతో వాగ్వాదాలు రాగల సూచనలున్నవి విందులలో పాల్గొంటారు రాజకీయ సమస్యలు అందోళన కల్గించును. కోర్టు కచ్చేరీ వ్యవహారాలలో పట్టుదలలు పెరుగుతాయి ప్రయాణాలు చేస్తారు. ఇతరులకు సహాయంచేస్తారు. మీ డబ్బు పోవడమేకాని పేరురాదు. పశు సంపద వృద్ధి అవుతుంది. కాంట్రాక్టు పనులలో గొప్పవారి సహాయం పొందుతారు. వ్యాపారంలో తృప్తి ఉండదు. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. 30, 1 లలో ఉత్సాహంగా ఉంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం పూర్వాభాద్ర 1,2,3)

మీకు ఉత్సాహవంతమైన కాలం మీ ప్రయత్నాలు సులభంగా నెరవేరును మాటనిలబెట్టుకోడానికి కొంత శ్రమపడి గౌరవం పొందుతారు. అప్పుల సహాయసంపత్తి ఉంటుంది. పుణ్యకార్యాలయందు శ్రద్ధవహిస్తారు అధికారులతో స్నేహంచేసి వారివల్ల ఉపకారం పొందుతారు. ఆదాయం పెరుగుతుంది. పెట్టుబడులు పెంచుతారు. శుభవార్తలు వస్తాయి పిల్లల శుభసంతోష కార్యాలు నెరవేరును. వివాదాలలో జయం పొందుతారు. శత్రువులు మిత్రులవుతారు. ప్రయాణాలు చేస్తారు గవర్నమెంటు కచ్చేరీలకు సంబంధించిన పనులు పూర్తి అవుతాయి. విద్యార్థులు అనుకూల వార్తల కొరకు ఎదురుచూస్తూ ఉంటారు. దస్తావేజులు, వ్రాత కోతలు పూర్తి అవుతాయి. నూతన పరిచయాలు చేస్తారు. రాజకీయాలలో పట్టుదలలు వహిస్తారు మీ కార్యక్రమాలు ప్రతి కక్షులకు భీతికల్గించును ఇతరుల వ్యవహారాలలో మధ్యవర్తిగా పనిచేస్తారు. పాడిపంటలు అభివృద్ధి చేయకల్గు తారు నూతన కాంట్రాక్టు పనులు పొందుతారు కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలు వచ్చును ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును, 4, 5 తేదులలో ఉత్సాహవంతంగా కార్యజయం పొందుతారు.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి)

కష్ట నిష్ఠూరాలను ఓర్చుకొని మీ పనులు సవరించుకుంటారు. మీకు తెలియకుండా కొందరి చేష్టలవల్ల పనులకు ఇబ్బందులు రాకపోయినా మనసుకు అశాంతికల్గుతుంది అప్పుల సలహా సహాయాలుంటాయి విసోద కాలక్షేపం చేస్తారు నూతన పరిచయాలు చేస్తారు. కుటుంబంలో సహోదరుల శుభకార్య ప్రయత్నాలు పూర్తి అవుతాయి. మీ అంతరంగిక రహస్యాలను ఇతరులు వెల్పకోవడం వల్ల సమస్యలుకల్గే అవకాశాలున్నవి. విద్యార్థులకు రచయితలకు అశాంతి పెరుగుతుంది. స్థిరాస్తికి సంబంధించిన వ్రాతకోతలకు కష్టాలు ఇచ్చి వుత్కోపకలాలలో పట్టుదలలు రాకుండా చూసుకోండి. పశుసంపద తృప్తికలుగజేయదు. కాంట్రాక్టు పనులలో శ్రమకల్గును. కాని ఫలితాలు పూర్తి అవుతాయి. డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాలలో అతృప్తి కలుగును. కోర్టు పనులయందు అనుకూలతలుకల్గును బంధువులతో నిష్ఠూరాలు వచ్చును పిల్లలవల్ల అశాంతి కలుగు. ఆరోగ్యాలకు డబ్బుఖర్చు అవుతుంది సంఘ రాజకీయాలకు దూరంగా ఉండండి వృత్తివ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి ఉద్యోగంలో బాధ్యతలు పెరుగును. ప్రయాణాలు చేస్తారు 4 నుంచి పనులు తృప్తిగా సాగి సంతోషం కల్గించును.

మీ ప్రశ్నకు జవాబులు

డి. శం. రావు (బరంపురం) పరీక్షయందు జయముకల్గును ఉన్నత విద్య వచ్చును.

కె. శ్రీ. మూర్తి (పరుపోత్తమపురం) క్రమమైన ఫలించును.

బి నా (సదాశివనగరం) ద్వితీయ శ్రేణిలో రాగలమనాచనలున్నాయి

అ. ఎలయ్య (నిజామాబాద్) వ్యాపార సంబంధయందు నౌకరీ దొరుకును

భం. జయలక్ష్మి (నిజామాబాద్) రెండుసంవత్సరములు తరువాత జీవితము బాగుండును.

విజయకుమార్ (హైదరాబాద్) ఒక సంవత్సరం లోపల తండ్రిగారికి గెజిటెడ్ ఉద్యోగము దొరుకును

డి సూ॥ రావు (బరంపురం) సందేహము పడవలసిన పనిలేదు

జి సూ॥ రావు (గద్వాల) పరీక్షలో తప్పక ప్యాసుఅవుతారు

విద్యానంద్ (హైదరాబాద్) రెండు మాసములలో వ్యాపార ప్రయత్నములు అనుకూలించును.

పె న మూర్తి (కాంప్రకోట) పరీక్షలో జయము పొందుదురు.

జి. పుల్యయ్య (శ్రీరంగాపురం) యీ సంవత్సరం విద్యలో శుభవార్తలు వింటారు ఇంకా నాల్గుసంవత్సరములు విద్యాప్రాప్తి యున్నది.

కు. లక్ష్మీనారాయణ (బరంపురం) యీసంవత్సరం మీకు దగ్గరలోనే వివాహమగును

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టినస్థలము పేరు.... ....
సమయము ....
పుట్టిన తేది ....
విలాసము ....

నవయుగ విజయం చంద్రలోకానికి మానవుని యాత్ర

భూమిమీద నుండి బయదేరి ప్రభావంకలుగజేస్తుందో వైద్య శాస్త్రజ్ఞులు సవివరంగా పరిశీలిస్తున్నారు ముఖ్యంగా శరీరంపై ఒత్తిడి ఎక్కువైనప్పుడు బోరగిల పడుకోవడం కాళ్లు పైకెత్తివుండడమూ ఉత్తమమని నిర్ధారణ అయింది రోదసీ యాత్రికుడు కాళ్ళు కుర్చీపైవుంచి దిగువన ఏటవాలుగా పడుకోవాలి

రోదసీనౌక భూమి చుట్టూ కక్ష్యలో ప్రవేశించగానే యిందులు భిన్నమైన నీతి, అంటే భారరహిత స్థితి ఏర్పడుతుంది.

ఎ. పికొలయేవ్ (వైద్యశాస్త్రవేత్త)

అంతరిక్షంలోకి వెళ్ళేందుకు మనం భూమ్యాకర్షణశక్తిని అధిగమించాలి. భూమి నుండి

వి. దోబ్రోన్రావ్ (పదార్థ విజ్ఞాన-గణిత శాస్త్రవేత్త

పైకి వెళ్తున్నకొద్ది యీ ఆకర్షణశక్తి తగ్గుతూ వుంటుంది 6400 కిలోమీటర్ల ఎత్తున యీ భూమ్యాకర్షణ శక్తి భూమి ఉపరితలంపై వుండే శక్తిలో నాల్గవవంతు మాత్రమే వుంటుందని అంచనా వేయబడింది ఆ ఎత్తులో శరీరానికి బరువుండదు. ఇది "పైభాగం" యిది "దిగువ భాగం" అనే ప్రసక్తి వుండదు మనిషి అడ్డదిడ్డంగా తేలుతూ వుంటాడు వస్తువుకు భారరహితస్థితి ఏర్పడినా ప్రయత్నం చేసి దానిని అదువులో పెట్టవచ్చును ఎందుకంటే వస్తువులో జడత్వసూత్రానికి కట్టుబడి వుండే పదార్థం ఉన్నది.

భారరహిత నీతిలో ప్రతకడం సాధ్యమేనా? ఇటీవల వరకూ యిది సాధ్యం కాదనే భావించేవారు అలాంటి నీతిలో ప్రాణం కొట్టినిమిషాలే నిలుస్తుందనీ, రక్తవ్యాపారాన్ని సక్రమంగా నడిపించే నాడీ వ్యవస్థగుండెలోని రక్తపు వొత్తిడి దెబ్బతింటాయనీ కొందరు శాస్త్రజ్ఞులు భావించేవారు రోదసీ యాత్రికులు కులాసాగా వుంటారనీ కొందరు భావించారు

శాస్త్రజ్ఞులు లేబొరేటరీలలోనూ ఎగిరే రాకెటలోనూ, విమానాలలోనూ, భారరహిత పరిస్థితులను కల్పించారు భూమ్యాకర్షణ శక్తిని కృతిమంగా మార్చడానికి సాధనాలు కల్పించబడ్డాయి. విమానాలలో 50 సెకండ్ల పాటు, రాకెట్ ప్రయోగాలలో 45 నిమిషాల పాటు భారరహిత స్థితి కృత్రిమంగా కల్పించబడింది.

రెండవ సోవియట్ స్పుత్నిక్‌లో "లైకా" కుక్క పంపబడింది. అది భారరహిత నీతికి బాగానే తట్టుకున్నది. ఎలక్ట్రోకార్డియో గ్రాములు దాని హృదయ కోశంలో ఎలాంటి లాంటరీత్వాలను నూదించలేదు తరవాత జంతువులపై జరిగిన ప్రయోగాత కూడా ప్రోత్సాహకరంగానే గాలుయి గుండె పనిలోనూ, రక్తపున్నాంలోనూ, శ్వాసలోనూ ప్రసార మార్పులు జరగలేదు అన్న వాదాని కూడా చెక్కు చెదరకుండా వుండ వుంటుందని పరిశీలనల వల్ల వెల్లడైంది

తొలిసారి భారరహిత స్థితిని అనుభవించే వాడు అంతరిక్షంలో తమ అవయవాలన కదలికలను అదువులో పెట్టుకోలేడు పెన్సిలు తీసి కాగితం మీద కావలసిన చోటగీత గీయలేడు అతడు కళు మూసుకుంటే అసలు ఏపనీ చేయలేడు అయితే కొంత తీర్పదు పొందేక అతడు అవసరమైన పనులు చేయగలడు

శిక్షణ పొందినవారు, ముఖ్యంగా జెట్ పైలట్లు. అంతరిక్షంలో తమ శరీరావయవాలను బాగా అదువులో పెట్టుకుని, అవసరమైన పనులు చేయగలరు. అందుకనే గగారిన్ అంతరిక్షం నుండి, "భారరహిత స్థితిని నేను బాగానే భరించగలుగుతున్నాను" అన్నారు.

(8వ కాలం తరువాయి)

పడేందుకు వ్యయోగించే సాధనాలను చవకగా తయారుచేయటానికి సమూనాలు తయారు చేశారు చవకగా వాటిని తయారు చేయటానికి గల అవకాశాలను పరిశీలించవలసిందిగా కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ కోరినందున వారు ప్రయోగాలు జరిపారు. ప్రస్తుతం వాడకలోవున్న రెండురకాల శ్రవణ సాధనాలతో ఒక దానికి సన్నవాల్పు లువ్వాయి రెండవదాని ట్రాన్సిస్టరున్నాయి ఇప్పుడు తయారు చేసినవాటికి విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న పిడిభాగాలు వాలా తక్కువగా వినియోగిస్తారు. ట్రాన్సిస్టర్లుగల శ్రవణ సాధనం ఒక్కొక్కదాని ఖరీదు రు 175 లు. అనేకమంది వినడానికి సహకరించేసాధనంఖరీదు రు1800లు ఈ సంస్థ కనుగొన్న చవక సాధనాలకు భారీ ఎత్తున ఉత్పత్తి చేయటానికి కృషి జరుగుతున్నది

ఉన్ని, పట్టు, నైలాన్ వస్త్రాలకు లక్కరంగు అద్దకం:-

ఉన్ని, పట్టు, నైలాన్ వస్త్రాలను లక్క రంగుతోఅద్దకం చేసే పద్ధతి బొంబాయి విశ్వ విద్యాలయానికి చెందిన రసాయనిక విజ్ఞానశాఖ ఒక పద్ధతిని ప్రమాణీకరించారు. రంగు వెలవకుండానూ, వాడలసిన ఛాయలలో రంగులేయడానికి పద్ధతి కనుగొన బడింది.

యూరియా ఎఱువు బంగీచేయడానికి ఏర్పాట్లు

సింధ్రి రసాయనిక ఎఱువుల ఫ్యాక్టరీలో తయారయ్యే యూరియా ఎఱువును గోనిసంచిలోవేసి పారిఫిలిస్‌తో చుట్టూ లైనింగువేస్తే చెమ్మ నుంచి రక్షణ కలుగుతుంది. ఎఱువు గడ్డకట్టకుండా వుంటుంది. ఈ పద్ధతి బాల ఉత్తమమైనది

బెంజిల్ క్లోరైడ్

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనా కేంద్రంలో బెంజిల్ క్లోరైడును ఉత్పత్తి చేయడానికి ఒక కొత్తపద్ధతిని కనుగొన్నారు. నూటికి 90వంతులు వ్యత్యమైన బెంజిల్ క్లోరైడ్ తయారైనది ఇది దేశంలో ఎక్కువగా ఉత్పత్తి కావడంలేదు చాలాభాగం విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నారు బెంజిల్ క్లోరైడ్ నుంచి లభించే కొన్నిరసాయనికాలు, బెంజిల్ ఎసిటేట్, బెంజిల్ జెనిజానేట్, బెంజిల్ ఆల్కహాల్ మొదలైనవి 1959లో రు 10లక్షలు విలువగలవి దిగుమతి చేసుకున్నారు. ఇందు కవసరమైన ముడిసరుకులు టూరిన్, క్లోరిన్ పుష్కలంగా వున్నాయి.

భటనాగార్జీతో భారత డిప్యూటీ హైకమిషనర్ సమావేశం

ఢాకా, ఏప్రిల్ 29

ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న భారత భద్రతాధికారి కల్నల్ భటనాగార్జీనిఢాకాలోని భారతడిప్యూటీ హైకమిషనర్ శ్రీ ఎస్.కె చౌదరి నిన్నటి రోజు ఉదయం కలుసుకొన్నారు. యీ సమావేశం అరగంట పేపు సాగినది.

శాస్త్ర విజ్ఞానం

పండ్లు, పండ్ల రసాలు చెడిపోకుండా నిల్వ వుంచే నూతన సాధనం

పళ్ళు, పళ్ళ రసాలను చెడిపోకుండా నిలవ వుంచేందుకు మేలురకం సాధనం మాల్టెడ్ పాలపొడి-జీడి నూనెతో ఎమల్షన్ తయారీ - చవుకగా శ్రవణ యంత్రాలు - ఉన్ని పట్టు, నైలాన్ వస్త్రాలకు లక్కరంగు అద్దకం - యూరియా ఎరువుకు చెమ్మ తగులకుండా బంగీచేసే విధానం-బెంజిల్ క్లోరైడ్ తయారీ.

పళ్ళ రసాలు మొదలైన పానీయాలను చెడిపోకుండా ఎక్కువకాలం నిలవఉంచడానికి, వాటి రంగు రుచి, సువాసన నిల్వవుండడానికి లోగడ ఒక సాధనం వాడుకలో వుంది అయితే పళ్ళ గుజ్జులు, పళ్ళు మొదలైన ఘన పదార్థాలను నిలవవుంచడానికి మైసూరులోని ఆహార విజ్ఞాన పరిశోధనా సంస్థ ఒక కొత్తసాధనాన్ని రూపొందించింది ఇందుకు పనికివచ్చే ఒకకుక్కర్‌ను రూపొందారు పళ్ళను డబ్బాలలో నింపి, వేలువేసినతిరిలో అడబ్బాలు ఒకదాని తర్వాత ఒకటి తిరుగుతూ వుండేట్లు ఏర్పాటు చేశారు. ఆ కుక్కరు లోపలిభాగంలోవున్న నీరు వాగగా వచ్చే ఆవిరిలో అడబ్బాలు తిరుగుతాయి? ఈ విధంగా పళ్ళ ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి 1 నుంచి 8 నిముషాలు పడుతుంగా సంప్రదాయసిద్ధమైన పద్ధతి అయితే 20 నిముషాలదాకా పడుతుంది దీనికి ఖర్చుకూడా నాల్గవవంతుతో సరిపోతుంది. గడిచిన రెండేళ్లలోనూ 500 డబ్బాలలోని వస్తువులు ఆ విధంగా ప్రాసెస్‌చేయబడ్డాయి. మామిడిముక్కలు, అనాస రసం టొమాటో రసం, మామిడి తాండ్ర నారింజ, బత్తాయిరసాలు మొదలైనవి ప్రాసెస్ చేయబడ్డాయి.

పాలపొడి:- పాలపొడి తయారికి మైసూరులోని ఆహార విజ్ఞాన పరిశోధనా సంస్థవారు ఒక కొత్త పద్ధతిని కనుగొన్నారు. మాల్టుఎక్స్ట్రాక్టును పాలపొడి కొవ్వుపదార్థాలతో కలిసి గాలి మారకాని సాధనంలో అరబెడతారు ఈ పద్ధతివల్ల ప్రయోగమేమిటంటే మామూలు పాలకు బదులు పాలపొడినివాడకంచేయడం రెండవది మాలు ఎక్స్ట్రాక్టును వాడకజేయడం. ఇదివు [illegible] నరుకుకు పాలు, రాగులు, జొన్నలు, బార్లి, గోధుమలు, [illegible] టన్నుల ప్రాతిపదికన తయారుచేయడానికి యంత్రాగారానికి రు. 603 లక్షలు పెట్టుబడి కావాలి.

జీడినూనెతో ఎమల్షన్లు:

కాంగ్రెస్ నీటిపంపు కనిపెట్టిన కార్మికుడు కరంసింగ్ పంపును వ్యాయోగించి చూస్తున్న దృశ్యం

కృష్ణవేణి

(5వ పేజీ తరువాయి)

క్షమోకటి వ్యక్తపరిచక తప్పదు. కృష్ణవేణి ఉత్తరం వ్రాస్తున్నది. వ్రాస్తున్నది భర్తకు. భర్తకు తనపై అగ్రహం తో అవమానం కలిగినందువల్ల అందుండి విముక్తికోసం వ్రాస్తున్నది.

వ్రాస్తూ-

అందులో తనకు అపారమైన అనురాగంగల మాధవ్ జీవితాన్ని, తనకో నడుపుకున్న శాంత సంసారాన్ని నిర్వహించడం అన్యాయమే. తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవడానికి మాధవ్‌తో తనకు గల యథార్థ అనుబంధంతోపాటు మాధవ్ అవసరం లేదనడం తోపాటు మాధవ్ అవసరం లేదనడం తోపాటు పరిపోయేది శాంత మాత్రమే పూర్తిగా అనవసరం. అయినా శాంత కథలూ కలిస్తేనేకాని ఇది పూర్తి కాలేదు. మూడు రకాలుగా ప్రేమ మూడు జీవితాల చిత్రణ ఒక దివిని 'కృష్ణవేణి' అంటేఅప్పుడు అంతర్ధ్వనిస్తూ ఉండేది.

అయితే శాంతకథ అనవసరమే.

నిర్ణయంలో ప్రదర్శించిన కాళిదాసు [illegible] ఉత్తరం [illegible] కోడు. [illegible] పరిచయించ [illegible] తర్కపరిచ్ఛేదం లేఖలో [illegible] తర్కపరిచ్ఛేదం మనసులో ఈ [illegible] గగ్గరగ్గరలాడించి ఉంటే ఈ [illegible] పాపానికూడా పాపకాలం ఉండేది కాదు. కృష్ణవేణి ముగ్ధ. ఆ ముగ్ధయం దక్షుడైన మాధవ్ మరి అసమరుడైన పురుషుడు. "ఇంతే. పిరికి [illegible]....." అని మాధవ తాత్పర్యం [illegible] మాటలు అనుభవంతో అన్నవి [illegible] కనకనే మాధవ సుదీర్ఘ [illegible] రెండోదిముగిస్తూ "ముచ్చటైన [illegible] ఉత్తరం రాసాను. నన్ను [illegible] అలోచిస్తూండు" అంటాడు. [illegible] ముచ్చటైన విషయాన్ని ప్రస్తావించే పోట "ముచ్చటైన మూడో ఉత్తరం" అనడంతో బరువంతా జారిపోయింది. కాన్ని కాని కష్టాలు కాలంతోపాటు అందాన్ని, [illegible] కోల్పోతాయి. అందులో 'ముచ్చట' జారిపోలేదు అని 'ముచ్చటైన మూడో' అనేది [illegible] గోడలమీదకెక్కి నీరు కారి పోయింది. భాష పటిష్టంగానే ఉండా [illegible] ఎవరూ అనరు. ఇది [illegible] [illegible] ప్రయోగం రచనకు మొరుగే [illegible] తలాంటిదే విషయ [illegible] విషయంకూడా—

"ఇక ముచ్చటైన మూడో ఫోటో గాథ చిత్రండి"

అన్నచోట ఔచిత్యం దెబ్బతినలేదు. కానీ 'ముచ్చటమూడు' మీద' ఉన్న మమకారం కనిపిస్తుంది. ఈ ఫోటో గాథ ఇతివృత్తాన్ని మరీ చులకన చేసేసింది.

కృష్ణవేణి తన భర్తకు ఉత్తరం వ్రాస్తున్నాననే విషయాన్ని మరిచి పోయింది. లేకపోతే ఇరత వెకిలి విషయాన్ని అంత ప్రేంచేదికాదు. మూడు రాత్రులూ, మూడు పగళ్ళూ [illegible] వహించింది. ఈ త్రిరాత్ర [illegible]లో ఇటువంటి తెలివితక్కువ [illegible] నాలు కొన్ని జరుగకపోలేదు. [illegible]యినా 'కృష్ణవేణి' ముగ్ధకనక పరి [illegible]కోవచ్చు- కుర్చవేష్టలా!

[illegible]రొక్క అంశం—

ఇది 'కృష్ణవేణి' శిర్షికతోనే ఉండా [illegible]ంటే అమె వ్రాసిన లేఖ ముగించాక [illegible]ఉప్ వ్రాసినలేఖ అవసరంకాదు. [illegible]కాని ఇది 'త్రివేణి' కనక శాంత జీవి [illegible]లాపే అరుణ జీవితంకూడా సుఖ [illegible]యిత్వకావాలని కృష్ణవేణి వాంఛ. [illegible] మాధవ్ వంటి అమాయకుణ్ణి- [illegible]కి చేరే పరికి చిరునవ్వుతో, [illegible]తిమావుతో నన్నాదరించే అడది [illegible]లని మనసు కోరుతుంది."

[illegible]నుకోవడమే గాని దానికోసం [illegible]వలని అమాయకుణ్ణి అలా [illegible]డం "కృష్ణవేణి" క పవ్యం [illegible]యం. పైగా ముగింపుకు [illegible]త ముడి ఉన్నది గదా! [illegible]లో మధ్యపాయ అరుణ, అపాయ లేకపోతే శాంతి-కృష్ణవేణి అనే రెండు పాయలు కలిసే తాడవ తుందా? అని జడకాదు—అతడుని అపాయ అంత అవసరం.....

ఉపేక్షితులు

భారతీయ సాహిత్యంలో ఉపేక్షితులను గురించి రవీంద్రుడు ప్రస్తావిస్తూ రామాయణానికే తగిలించాడు మొదటి గొళ్ళెం. నిజమే నే మో.... అందులో ఊర్మిళలానే కాళిదాసు అనసూయా, ప్రియంవదలను విడిచేశాడు నిర్విచారంగా అధికవి నిర్లిప్తంగా విడిచిన ఊర్మిళ వైపు కన్నెత్తి చూడగల సత్తా అనంతర కాలినులకు రాలేదు. కాని అనసూయా, ప్రియంవదలను కవికుల గురుడను గ్రహించిన భిక్షగా అందరూ వాడుకుంటూనే ఉన్నారు, "యుగనంధి" లో అయేషా నుమన్‌లు ఈ శ్రేణివారు. అలానే "కృష్ణవేణి" లో రేణు. ఈ రేణు ఒక రకమైన 'ప్రియంవద' ఈ దృశ్య పాత్రలకు వర్తమానమే కాని భూత భవిష్యత్తు లుండకూడదని కాళిదాసు మహాకవికవించి ఉంటాడు, ఆశావం రచయితలకు వరంమైది-ప్రియం [illegible] యత్నించక కృష్ణవేణి విషయంలో ఓరిమినంతనూ ప్రదర్శించడం దోషం కాదా. కాల ప్రభావం వల్లనో సితిగతుల పరిణామానికి భయపడడం వల్లనో అరుణ మారింది. అందులో కూడా ఆ రక్తం తరతరాలుగా వస్తే రక్తం....ఆమెను ధర్మ పత్ని స్థానానికి తెచ్చిందే కాని మాధవ్ తెలివికాదు. కాకపోయినా అదృష్టంవరించింది మాధవ్‌ని. ఎవ్వ డైతే అరుణ వచ్చిందో మాధవ్ జారి పోయాడు. కృష్ణవేణి మాత్రం ఇంకా ఆ అమాయకత్వంలోనే ఉండి పోయింది-వెర్రిపిల్ల! అని జాలిపడ నవసరం లేదు. ప్రేమ విషయంలో స్త్రీ పురుషుల మధ్య ఆ అంతర్యం ఈ దేశపు రక్తంలో ఉన్నదేమో! "యత్ర నార్యస్తు పూజ్యంతే...." అన గలిగిన జాతి భారత జాతి. అర్ధనారీశ్వరుని ఆరాధించే జాతి ఇది.

ప్రణయోపాసన

సుఖమయ జీవితానికి కొన్ని సూత్రాలు....."....ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా పవిత్రంగా, గాఢంగా ప్రేమించ బడాలంటాను. లేకపోతే జన్మకి సార్థకత లేదేమో! "అన్నప్పుడు" వల పెరుంగక బ్రతికి కులికి మురిసే కంటే, వలచి విఫలమైంది చిలపింప మేలురా అనే బసవరాజు సూక్తం స్ఫురించకపోదు. కాని.....

"మనం ఒకర్ని ఇష్టపడటం లెక్క కాదు. మన మంటే ఒక్కరైనా తన కన్న మిన్నగా ఎంచుకొనే వాళ్ళుం డాలి"

ఎంత బాగుంది. ఇతివృత్తమంతా ఈ సూత్రంతోనే నడిచింది. మాధవ్ కోరినదీ, కృష్ణవేణి వాంఛించినదీ, అరుణ ఆశించినదీ, శ్యామసుందర్ ఉత్సుక బడినదీ ఇదే, తమ కంటే మిన్నగా తనను చూచుకొనే వాళ్ళ కోసమే మనిషి తపిస్తున్నాడు" ఇది దుర్బలత్వమే కావచ్చు-కాని దౌర్బల్యాల సమూహంకదా మన నవ రూపం. ఈ దౌర్బల్యాలలో ఇంకొక మనిషికి ప్రాణంగా చరించాలను కోవడం గొప్పది కాదా. గొప్పదైన దౌర్బల్యాన్ని పట్టువదలకుండా ప్రదర్శించడం వల్లనే "కృష్ణవేణి" ఎందరో పాఠకులకు సన్నిహితురాలయింది.

సాహిత్య శాస్త్రనికషం మీద ఈ కృష్ణవేణి జాంబూనదాన్ని గీసి దీని వెనుకలోని హెచ్చుతగ్గులు చెప్పడం నాకిష్టంలేదు ఆ గీటురాయిమీద పెడితే బంగారమనేదే కనిపించదు పనితనాన్ని చూసి మెచ్చుకోవడమే మన పని. హృదయం మీద ఉంది అనుభవించగలిగి, ఆ అనుభూతి ఒక్కతృప్తికరమైన ఉచ్ఛ్వాసనిస్తే చాలు-నేడు వెలువడే పుస్తకాల కదే ప్రమాణం.

మంచం చూపించలేదు సూత్రధారిని పందిరి మంచం భార్యా-భర్త సంబంధానికి ఒక సంకేతం. మూసిన తలుపులు రహస్యానికి సంకేతం చేతులు వెనక్కు పెట్టుకోవడం కర్తవ్యతా విమూఢతను సూచిస్తాయి. ఇంతటి వ్యాఖ్యానముంది ఈ ప్రారంభానికి, అందుకని ప్రారంభంమార్చాలన్నాను.

ఇంత హుందాగా ప్రారంభించి ఇతివృత్తాన్ని అంత గంభీరంగానూ నడిపడం అభినందనీయం.

త్రివేణి

ఇందులో స్త్రీలకున్న ప్రాముఖ్యం పురుషులకు లేదు. ఇది సంసారికి తివృత్తం కనక స్త్రీలకు గంభీరంగా ఉదాత్తంగా ప్రదర్శించడం ఉచితమే. పురుషులందరూ అమాయకులూ, అసమర్థులూనూ. పరమ గంభీర మూర్తియైన శ్యామ సుందర్‌ని ప్రదర్శించకుండా అతని మహోన్నత మూర్తిని మనోనేత్రానికి అందీయడం అద్భుతంగా ఉంది. శ్యామ సుందరుడెంత గంభీరుడో శాంత అంత గంభీరురాలు. మిగిలిన వారందరూ బోళా మనుషులే. అందరిలోకి అమాయకులు మాధవ్, కృష్ణవేణినూ.

మాధవ్ నిజంగా తెలివి తక్కువ వాడు

కృష్ణవేణి అసాంతమూ ముగ్ధ.

కొంత దూరం సాగాక అయినా రేణులో ముగ్ధత్వ ఛాయలు జారుతాయి. కాని కృష్ణవేణి చివరవరకూ ఒకేలా ఉంటుంది. వయస్సు పెరుగుతున్నా అమె మనస్సు పెరుగలేదు.

శాంత పెరిగింది.

అరుణ మారింది.

కాని కృష్ణవేణి.....

ముగ్ధ మోహనంగానే ఉండి పోయింది.

వత్సరజన్తమో గుణాలు శాంత, కృష్ణవేణి, అరుణ. చివరకు అన్నీ సత్య గుణాన్ని పొందుతాయి.

మాధవ్ మీద సానుభూతి, అరుణ మీద కోపమూ కలగవచ్చు కొందరికి.

కాని—

అరుణ మీదనే సానుభూతి....

మాధవ్ మీద కోపమూ కలగాలి. అనిపిస్తుంది, లోతులు చూస్తే.

ఆగర్భ శ్రీమంతుల ఇంటి ఆడబిడ్డ అరుణ.

ఆమెలో కొంత అహంకారం ఉండడం అసహజ మేమీకాదు. ఈ అహంకారాన్ని నెమ్మది నెమ్మదిగా తగ్గించడానికి బదులు రెచ్చగొట్టడానికి ప్రయత్నించాడు మాధవ్. తన భార్య ఎలా ఉండాలో ఊహించుకున్న మాధవ్ తన భార్యకు అలా మార్చుకోవడానికి ఈ ప్రయత్నమూ యత్నించక కృష్ణవేణి విషయంలో ఓరిమినంతనూ ప్రదర్శించడం దోషం కాదా. కాల ప్రభావం వల్లనో సితిగతుల పరిణామానికి భయపడడం వల్లనో అరుణ మారింది. అందులో కూడా ఆ రక్తం తరతరాలుగా వస్తే రక్తం....ఆమెను ధర్మ పత్ని స్థానానికి తెచ్చిందే కాని మాధవ్ తెలివికాదు. కాకపోయినా అదృష్టంవరించింది మాధవ్‌ని. ఎవ్వ డైతే అరుణ వచ్చిందో మాధవ్ జారి పోయాడు. కృష్ణవేణి మాత్రం ఇంకా ఆ అమాయకత్వంలోనే ఉండి పోయింది-వెర్రిపిల్ల! అని జాలిపడ నవసరం లేదు. ప్రేమ విషయంలో స్త్రీ పురుషుల మధ్య ఆ అంతర్యం ఈ దేశపు రక్తంలో ఉన్నదేమో! "యత్ర నార్యస్తు పూజ్యంతే...." అన గలిగిన జాతి భారత జాతి. అర్ధనారీశ్వరుని ఆరాధించే జాతి ఇది.

ప్రణయోపాసన

సుఖమయ జీవితానికి కొన్ని సూత్రాలు....."....ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా పవిత్రంగా, గాఢంగా ప్రేమించ బడాలంటాను. లేకపోతే జన్మకి సార్థకత లేదేమో! "అన్నప్పుడు" వల పెరుంగక బ్రతికి కులికి మురిసే కంటే, వలచి విఫలమైంది చిలపింప మేలురా అనే బసవరాజు సూక్తం స్ఫురించకపోదు. కాని.....

"మనం ఒకర్ని ఇష్టపడటం లెక్క కాదు. మన మంటే ఒక్కరైనా తన కన్న మిన్నగా ఎంచుకొనే వాళ్ళుం డాలి"

ఎంత బాగుంది. ఇతివృత్తమంతా ఈ సూత్రంతోనే నడిచింది. మాధవ్ కోరినదీ, కృష్ణవేణి వాంఛించినదీ, అరుణ ఆశించినదీ, శ్యామసుందర్ ఉత్సుక బడినదీ ఇదే, తమ కంటే మిన్నగా తనను చూచుకొనే వాళ్ళ కోసమే మనిషి తపిస్తున్నాడు" ఇది దుర్బలత్వమే కావచ్చు-కాని దౌర్బల్యాల సమూహంకదా మన నవ రూపం. ఈ దౌర్బల్యాలలో ఇంకొక మనిషికి ప్రాణంగా చరించాలను కోవడం గొప్పది కాదా. గొప్పదైన దౌర్బల్యాన్ని పట్టువదలకుండా ప్రదర్శించడం వల్లనే "కృష్ణవేణి" ఎందరో పాఠకులకు సన్నిహితురాలయింది.

సాహిత్య శాస్త్రనికషం మీద ఈ కృష్ణవేణి జాంబూనదాన్ని గీసి దీని వెనుకలోని హెచ్చుతగ్గులు చెప్పడం నాకిష్టంలేదు ఆ గీటురాయిమీద పెడితే బంగారమనేదే కనిపించదు పనితనాన్ని చూసి మెచ్చుకోవడమే మన పని. హృదయం మీద ఉంది అనుభవించగలిగి, ఆ అనుభూతి ఒక్కతృప్తికరమైన ఉచ్ఛ్వాసనిస్తే చాలు-నేడు వెలువడే పుస్తకాల కదే ప్రమాణం.



[illegible] కర్మాగారంలో [illegible] పరికరాలు తయారు అవుతున్న తీరు

కథానికి

"ఆమరణ నిరశన వ్రతము"

శ్రీరాంపూరు మునిసిపాలిటికి బాబు గోవర్ధన్‌దాసు చైర్మన్. ఆయనకు ఆ పట్టణములో పలుకుబడి అపారం. నిస్వార్థ సేవకూ సాంఘిక సంబంధాలకూ ఆయనకు అయిన పాట. "తనకు మాలిన దర్మం మొదలు వెడ్డ బేరమూ" అనే ఆర్యోక్తికి అక్షరాలా పాటించే పరమ ఆదర్శవాది. అందువలననే తన అమాంబాపతు బంధువర్గాన్ని అంతా వరుక్రమంలో మునిసిపాలిటిలో ఉద్యోగులుగా నియమించుకున్నాడు. ఎవరన్నా "ఇదేమి న్యాయమయ్యా మీబంధువులకంతా ఉద్యోగాలు ఇప్పించావు" అని గనుక అడిగితే "అంతా అలోచించే చేశాలెండి. మా వాళ్ళు అయితే ఒకటి రెండు నెలలు జీతాలు వెనకా ముందు అయినా అట్టే బాధలేదు. నమ్మి చేస్తారనీ లేక బెదిరిస్తారనీ భయం లేదు. అందుకే వాళ్ళనందరినీ మునిసిపాలిటిలో చేర్చా." అనే వాడు. మునిసిపాలిటియొక్క మొత్తం పనుల కంట్రాక్టులన్నీ కూడా తన బంధువర్గానికే యిచ్చేవాడు. అందువలనే శ్రీరాంపూరు పట్టణం అన్ని విధాలా అభివృద్ధి చెందింది. అయితే రోడ్డు మాత్రం కరిమ్రింగిన వెలగవండు లాగా కంకర, ఇసుక, మట్టిలారా కొట్టుకునిపోయి గత సంవత్సరం కురిసిన వానసీరు అక్కడక్కడా నిలువవుండి చిన్న చిన్న చెరువులు లాగా కనిపిస్తూ అదొక వింత శోభను చేకూరుస్తున్నవి,

బాబు గోవర్ధన్‌దాసు అభిమాన్నీ, శ్రేయోభిలాషి అయిన ఒక పెద్ద మనిషి ఒకసారి ఆయనతో "ఎమండీ. మీరు వచ్చే చైర్మన్ ఎన్నికలలో పోటి చేయబోతున్నారా?" అని అడిగాడు.

"తప్పకుండా చేస్తానండి. నేను పదహారు అణాలూ ప్రజాసేవకుడను. ప్రజా సేవకే నా జీవితాన్ని అర్పించుటకు సిద్ధంగా నున్నా. ప్రజలు గనుక కోరినట్లయితే వచ్చే ఎన్నికలలో తిరిగి నిలబడతా. వారిని కాదనగలనా! ప్రజల శాంతి సౌభాగ్యాలకోసరం ఇంత కాలమూ పాటు పడ్డా. ఇక ముందు పడతా! అని విధేయతగా సమాధానం చెప్పారు చైర్మన్‌గారు.

"ఎంత మాట అన్నారు. మేమంతా మిమ్ములనే తిరిగి ఎన్నుకోవాలని అనుకుంటున్నాం. తమరు ఇంత కాలము నుంచీ మాకు చేసిన సేవను ఎలా మరచి పోగలం? కాని వచ్చిన చిక్కేమిటంటే మేము మీకు ఓటు వేయబానికి పోలింగు స్టేషనుకు ఎలా చేరుకోవటమా అన్నదే మా అనుమానం. ఎందుకంటారా యిల్లు విడిచి రోడ్డు మీదకు వచ్చే సరికి మీ ధర్మమా అంటూ రోడ్డు మీద ఏర్పడిన గుంటలలో పడి నడుస్తూ, కాళ్లు చేతులు విరగ కొట్టుకోవాల్సి వస్తుంది. కానీ ఆ భయం లేకుండా ఒక్క చిన్న సలహా చెబుతానినండి. నా మాట విని ఒక్క రెండు డజన అంబ్యులెన్సు కారులనూ ఒక్క వంద మంది ప్రథమ చికిత్సా నిపుణులనూ కనక ఆ రెండు రోజులూ నియమించారంటే ఆ బాధ గూడా తీరుతుంది. గుంటల్లో పడ్డ ప్రతి వాడినీ బయటికి తీసి వెంటనే ప్రథమ చికిత్స నేసి ఆ కారులోనే పోలింగు సెషన్‌కు తీసుకుని వెళ్లి వోటు వేయించ వచ్చు. వాళ్ళు మన అంబ్యులెన్సు కారులోనే వస్తారు కాబట్టి ఎలాగూ మనకే ఓటువేస్తారు" అన్నాడు ఆ అభిమాని.

చైర్మన్‌గారికి ఆ సలహా నచ్చింది.

ఉత్తమోత్తమ కృషి కృష్ణవేణి అని నేననడం దేనికి! ఇంకెన్ని మణులు న్నాయో. అందుచేత ఇది ఉత్తమ రచన అనడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరు.

లోపరహితంగా కాదు కాని మరి కొంత నిష్పురంగా మరొక కృతి నివ్వగలిగితే తెలుగు పడుచు గర్విస్తుంది.

"నర్దుబాటు భావమ్ములు వంగ మువకు శ్రేయమ్ములు"

రచన : కొండూరి కృష్ణమూర్తి

పోయిన సరుకును మునిసిపాలిటి పాకి పనివారి దుస్తుల కింద చైర్మన్ గారి ధర్మమా అని మునిసిపాలిటికి అమ్మేవారు. చైర్మన్ గారూ శేఠ్ గారూ ఆప్త మిత్రులు,

ఒకసారి బాబు గోవర్ధన్‌దాసు కిషోరీలాల్ ఇంటికి వెళ్ళాడు. ఏదో విచ్చాపాటి మాటాడు కుంటున్నారు. మధ్యలో కిషోరీలాల్ చైర్మన్ గారితో "ఏమండి, మన మునిసిపాలిటికి ఎవరో కొత్త పన్నుల ఇనస్పెక్టరు వచ్చారు. వాడు మా ప్రాణాలను తీసేస్తున్నాడు. మాగుడ్డల—బేళ్ళకు పన్ను పట్టలేదని బత్తు చేస్తున్నాడు" అన్నాడు.

చైర్మన్ గారికి యీ మాటలు వినే వరికి ఆగ్రహం వచ్చింది. "ఆ! ఎమన్నారూ? మీ బేళ్లకి వాడు పన్నులు కట్టమన్నాడా? ఎంత సాహసం? బాగుంది. మీరేన్యయంగా ఫిర్యాదు చేస్తున్నారు. కాబట్టి యిది అభద్రం కాదు. ఇటువంటి ఫిర్యాదులను స్వయంగా విని వాటిని పరిష్కరించి దోషులను శిక్షించటమే ప్రజా సేవకుడ నయినవాడి ప్రదమ పవిత్ర కర్తవ్యం. మీఫిర్యాదును విన్నా. ఈ రోజే అక్రొత్త ఇనస్పెక్టరును ఉద్యోగము నుంచి డిస్‌మిస్ చేస్తున్నా," అన్నారు.

ఆ మాటలకు శేఠ్ కిషోరీలాల్ సంతోషించాడు.

కొద్ది క్షణాల తరువాత తిరిగి గోవర్ధన్‌బాబు సంభాషణలు ప్రారంభించాడు. "ఆ చూడండి శేఠ్‌గారు. భగవంతుడు మీకు అన్నీయిచ్చాడు. అంగబలమూ వుంది. అర్థికబలమూ వుంది. అధికారుల ఆదరణావుంది. దైవభక్తివుంది. దానతృష్ణావుంది. కాని ఒక్కటిమాత్రం కొరతగా వుంది." అన్నారు.

"ఏమిటండి? ఏమిటాకొరత?" ఆత్రంగా అడిగాడు కిషోరీలాల్.

"ఆ ఏమిలేదు. నీవు చిరంజీవిగా చిరకాలం వర్ధిల్లాలి."

"చిరంజీవి అయి చిరకాలం వర్ధిల్లాలా? అదెలా సాధ్యం అవుతుంది. ప్రతి జీవి పుట్టినతరువాత గిట్టక మానడుగదా."

"అదిగాదండీ. నేననేది మీ పేరు. మీరు చనిపోయినా మీ పేరు యీ పట్టణంలో చిరకాలం ప్రజల నోటి వెంట ఉచ్చరించబడుతూవుండాలి."

"అదా విషయం. దానికేంలెండి నేను చనిపోయిన తరువాత నా కొడుకులూ, నా మనుమలూ నా పేరు నిలబెట్టుతారులెండి. వాళ్లల్లో ఎవరికో ఒకరికి నా పేరు పెట్టుకోక మానరు."

"అదీ సరేననుకోండి. అదీగాక సామాన్య ప్రజానీకం తమరి నామధేయాన్ని ఎల్లప్పుడూ తలుచుకుంటూ వుండాలనేది నా వాంఛ. కొన్ని శతాబ్దాల తరబడి తమరి పవిత్రనామం ప్రజల నోటివెంట అహర్నిశలూ ఉచ్చరించబడుతూ వుండాలి."

"అవునవును. అదీ నిజమే. కాని అది ఎలా సాధ్యమవుతుంది? ఒక పని చేస్తేనో? మా బట్టలదుకాణం మా తాతలపేరుతో వుంది. దానిని నాపేరుకు మారిస్తే బాగుంటుందేమో? కిషోరీలాల్ గణపతిలాల్ అండు కంపెనీ అని మార్చివేద్దాం."

"అబ్బే. అదిగాదండీ అలాచేస్తే లాభంలేదు. నేను చెబుతా వినండి మన మునిసిపాలిటి ఆఫీసు చౌకులో ఒక గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించి లనోతీర్మానించింది. ఒక పాలరాతి గాంధీ విగ్రహాన్ని తమరే చేయించి మునిసిపాలిటికి దానంగా యిస్తే బాగుంటుందని తోస్తోంది. మహా అయితే మూడు లేక నాలుగు వేల రూపాయలు ఖర్చుకావచ్చు. ఆ విగ్రహం క్రింద తమరి నామధేయం సువర్ణాక్షరాలతో లిఖించబడి వుంటుంది. ఆ విగ్రహం ఆఫీసు చౌకులో వున్నంత కాలమూ ప్రజలు తమరి పేరును తలుచుకుంటూ వుంటారు. తమరి దాతృత్వాన్ని తమరి దారవ్యభావాన్ని వారు వేనోళ్ల పొగడుతూ వుంటారు."

పేఠి కిషోరీలాలుకు యీ సలహా బాగా నచ్చింది.

గోవర్ధన్‌బాబు తిరిగి మొదలెట్టాడు "ఆ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు శ్రీయుత భాయి సాహేబు గారిని ఆహ్వానిద్దాం. భాయి సాహేబు గారంటే తమరికి తెలుసుగదా. ఆయనంతటి గొప్ప నాయకుడు మరి లేడు మనరాష్ట్రంలో మంత్రులను ఎక్కించటమూ దింపించటమూ ఆయనకు తోలుబొమ్మలాట వంటిది. ఆయన గనక నీ దాతృత్వాన్ని మెచ్చుకున్నాడా అంటే నీ అదృష్టంపండిందన్నమాటే, నిన్ను ఒక యం. యల్. ఏ. గా చేయగలడు. ఒక మంత్రిగా గూడా చేసినా చేయగలడు. అంతటి సామర్థ్యమూ, వలుకువడిగల తిరుగులేని నాయకుడు ఆయన."

కిషోరీలాల్ కొంచెం సేపు ఆలోచించాడు. "సరేలెండి. తమరు చెప్పినట్లే కానీయండి. విగ్రహానికి ఆర్డరు యివ్వండి" అన్నాడు.

కొన్ని రోజులకు విగ్రహం తయారయింది. ఆఫీసు చౌకు మధ్య ఒక పెద్ద సిమెంటు దిమ్మె కట్టబడింది దానిచుట్టూ కావూల చెట్లు రకరకాలవి నాటారు. పూల చెట్లవెనక ఇనవస్తంభాలుపాతి గొలుసులువేసికట్టారు. మధ్యలో ప్రజలు విగ్రహం వద్దకు వచ్చిపోయేందుకు ఒకగేటు పెటారు.

ఈలోగా చైర్మన్ గోవరన్‌బాబు శ్రీ భాయి సాహేబు గారితో ఉత్తర ప్రత్యుత్తరాలను సాగించారు. గాంధీ, శిలా విగ్రహ ఆవిష్కరణోత్సవ సందర్భంలో తనకు పూపిరి సలపటానికి గూడాతీరుకలేకుండా వున్నప్పటికితన స్వంత కార్యక్రమాలను కొన్నింటిని రద్దు చేసికొనిశ్రీ భాయిసాహెబుగారు గోవర్ధన్ దానుగారి ఆహ్వానాన్ని అంగీకరించి నవంబరు నాలుగవ తేదీ ఉదయం 8 గంటలకు ఆవిష్కరణోత్సవానికి తాను హాజరుకాగలనని గోవర్ధన్‌దానుకు తెలియ నారు.

గాంధీ విగ్రహం తయారయింది. దాని చుట్టూతా కుదు ఖదరు గుడ్డను చుట్టి ఆఫీసు చౌకులోని సిమెంటు దిమ్మమీద రెండు రోజులు ముందుగానే బిగించారు. ఇక ఆ దిమ్మక్రింద దాతల పేరు చెక్కడమే తరువాయి.

మరునటి రోజు ఉదయం గోవర్ధన్ బాబు ఒక చిత్రకారునితో అక్కడికి వచ్చాడు పేర్లు చెక్కించటానికి. సరిగ్గా అదే సమయానికి అక్కడికి వచ్చాడు శ్రీ కిషోరీలాల్ పనులు ఎంత వరకు జరిగినవా అని చూచి పోవటానికి. ఆ చిత్రకారుడు చేతిలో ఆ శిలా విగ్రహం క్రింద చెక్కవలసిన పేరుల కాకితం పట్టుకుని ఎలా

(మిగతా 3వ పేజీలో)

శాంతి స్నేహాల విధానము

(5వ పేజీ తరువాయి)

దిగ్భ్రాంతంగా మాత్రమే తెలియజేయగలం. ముందుగా సోవియట్ ప్రభుత్వం యేర్పడిన కొత్తరోజుల్లో తీసుకొన్న చర్యలను గురించి తెలుసుకొందాము. అక్టోబరు సోషలిస్టు మహావిప్లవం జరిగిన తర్వాత మొట మొదటిరోజునే సోవియట్ ప్రభుత్వం శాంతిని గురించి ప్రకటనచేసింది. 1917 నవంబరు 8వ తేదీన సోవియట్ ప్రభుత్వం యుద్ధం జరుపుతున్న సమస్తదేశాలను సంబోధిస్తూ పోరాటాలను తక్షణమే ఆపివేయమని కోరింది. అది మొదలుకొని సోవియట్‌దేశం వివిధదేశాల మధ్య శాంతి, స్నేహాలను పటుతరంచేసే లెనినిస్టు విధాన్ని అనుసరిస్తున్నది.

సుస్థిరమైన శాంతి యేవిధంగా చేకూరుతుంది? దేశాలమధ్య అపనమ్మకం తొలిగి శాంతియుత సహజీవనం కొనసాగినప్పుడే శాంతి చేకూరుతుందని సోవియట్ ప్రభుత్వాధినేత కృష్చేవ్ ఒక సందర్భంలో అన్నారు.

సార్వత్రిక, సంపూర్ణ నిరాయుధీకరణ

పైన చెప్పిన ఆశయాలను సాధించేందుకు సోవియట్ దేశం అనేక సార్లు సమగ్రమైన వ్యక్తపాదలను చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 14 వ సమావేశంలో సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ కోసం వ్యక్తపాదించింది. అంతగాదు. ఆ సమస్య ఇంకా పరిష్కరింప బడకముందే సోవియట్ దేశం ఏక పక్షంగా తన పాయుధ బలాలను తగ్గించు కొన్నది. గత సంవత్సరారంభంలో మరి 1,200 000 మంది సైనికులను పాయుధ బలాల్లోంచి తగ్గించటానికి నిర్ణయం తీసుకొన్నది. సోవియట్‌దేశం, తదితర సోషలిస్టుదేశాలు ఉన్నాయి. మరొకవైపు కాంగ్రెసులను లొంగదీయాలని ప్రయత్నిస్తున్న సామ్రాజ్య వాద శక్తులు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితిలో సోవియట్‌దేశం యెల్లప్పుడూ కాంగ్రెసుల న్యాయమైన పోరాటాన్ని బలపరుస్తున్నది.

గమనించవలసిన మరొకవిషయం యేమిటంటే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 15 వ సమావేశంలో సోవియట్ దేశం వలసవాద శక్తుల దార్ల విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టటంద్వారా యీసమస్యకు లేవనెత్తింది.

సోదర సహాయం

అక్టోబర్ విప్లవం ఇంకా విజయం పొందటానికి పూర్వమే సోషలిస్టు దేశాలు ఆర్థికంగా వెనుకబడిఉన్న దేశాలకు, వలస, అర్ధవలస దేశాలకు వాటి ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతి కాభివృద్ధికోసం సోదర సహాయం చేసే సమయం వస్తుందని లెనిన్ చెప్పారు. ఆసమయం యిప్పుడు వచ్చింది. సోవియట్‌దేశం యీ నాడు బడుగుదేశాలకు యిలాంటి సహాయం చేస్తున్నది.

అక్టోబరు విప్లవం ఒక పరికొత్త సంస్కృతికి పునాదివేసింది భారత ప్రధాని నెహ్రూ "భారత దర్శనం" అన్న తనగ్రంథంలో వ్రాశారు.

నెహ్రూచెప్పిన ఈ నవసంస్కృతి సోవియట్‌దేశంలో వచ్చిన మార్పుల్లోనే గాక, సోవియట్‌దేశం అమలరిస్తున్న విదేశాంగ విధానంలో శాంతి, అంతర్జాతీయ స్నేహాల విధానంలో, సమస్తదేశాల స్వాతంత్ర్యాన్ని సమానత్వాన్ని గుర్తించే విధానంలో వ్యక్తమవుతున్నది.

స్వయం నిర్ణయాధికారం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు

అక్టోబరు విప్లవం జరిగిన ఒక వారం రోజుల తర్వాత సోవియట్ ప్రభుత్వ విధానాన్ని వివరించే ఒక ముఖ్యమైన పత్రం ప్రకటింపబడింది. అది రష్యాలోని వివిధ జాతుల హక్కులకు సంబంధించిన పత్రం. మొట్టమొదటి సోషలిస్టు రాజ్యం, తూర్పు దేశాలకు తక్కువ హోదానిస్తూ జారిస్టు ప్రభుత్వం చేసుకొన్న ఒడంబడికల నన్నింటినీ రద్దు చేసివేసింది. ఉదాహరణకు, సోవియట్ ప్రభుత్వం బ్రిటిష్ వలస పెత్తందార్లకు వ్యతిరేకంగా అఫన్ ప్రజలు జరిపిన పోరాటాన్ని బలపర్చింది. 1921 లోనే సోవియట్ దేశం పర్షియా, అఫనిస్తాన్ టర్కీలతో సమానహోదా ప్రాతిపదిక మీద స్నేహ ఒడంబడికలను చేసుకొన్నది అదేకాలు ఒక పెద్దదేశంతో సమానహోదాతో ఒడంబడిక చేసుకోవటం యిదే మొట్ట మొదటి పర్యాయం..

అది మొదలుకొని యీ వ్రాయి యెన్నో సంవత్సరాలు గడిచాయి కాని సోవియట్ దేశం యున్నదూ యున్నదూ ఈ విధానాన్ని వీడలేదు. అన్ని అంతర్జాతీయ మహాసభల్లోనూ ఐక్యరాజ్యసమితిలోనూ సోవియట్ దేశం ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం కృషిచేస్తూ వచ్చింది, ఇకముందుకూడా అలానే చేస్తుంది. 1956 తుజిప్తపైన బ్రిటిష్-ఫ్రెంచి-ఇజ్రాయెలీ దురాక్రమణ జరిగినప్పుడు సోవియట్ దేశం గట్టిగా నిలబడక పోయినట్లయితే ఆదేశాలు వెనక్కి తగ్గేవేశావని అందరికీ తెలుసు. మరి రెండు సంవత్సరాల తర్వాత బ్రిటన్, అమెరికాల

చేనేత సంఘాల పునర్నిర్మాణం

(o)

ఆంధ్ర, తెలంగాణా సంస్థల లీనీకరణకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 29

చేనేత సహకార సంఘాల పునర్నిర్మాణంపై శ్రీయు గోపాల్ రావు, డైరెక్టర్ శ్రీ యం వెంకటేశ్వరరావు రూపొందించిన ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించింది. దీనిని అమలు పరచడానికి త్వరలోనే ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేయనున్నది.

ఆంధ్ర తెలంగాణాలోని చేనేత సహకార సంఘాలకు సమైక్య పరచడం కూడా ఈ పథకంలో ఒక అంశం.

ఈ పథకం అమలు జరపడానికి అవసరమైన సిబ్బంది కోసం ఏటా అయిదు లక్షల రూపాయలు ప్రభుత్వం భరించవలసి ఉంటుంది.

పది పన్నెండు వేల మగ్గాలున్న ప్రాంతాలలో పన్నెండుగురు డివ్యూటీ రిజిస్ట్రారులను నియోగిస్తుంది ప్రభుత్వం మగ్గాలు స్వల్ప సంఖ్యలో ఉన్నట్లయితే అవి ఇదివరలో పని సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్ అధీనంలో ఉంటాయి ఖమ్మం అదిలాబాద్ జిల్లాలలో ఇవి మరీ తక్కువగా ఉన్నందున అయా పొరుగు జిల్లాల డివ్యూటీ రిజిస్ట్రార్ పాలనలోనే ఇవి ఉంటాయి

జిల్లాలలో ఈ సంస్థలు సహకార శాఖతో ఏ సంబంధమూ లేకుండా సర్వ స్వతంత్రంగా వ్యవహరిస్తాయి నూతన్ వస్త్రాలను, క్రింది తరగతి ఉద్యోగులను ఎక్కువగా నియోగించి ఉత్పత్తి విక్రయంలో అభివృద్ధి సాధించడం పథకం లక్ష్యం.

ఆరుకోట్ల రూపాయలు

రాష్ట్రంలోని 4 లక్షల 50 వేల మగ్గాలలో 2 లక్షల 60 వేల మగ్గాలు సహకార సంస్థలలో చేరాయి రాష్ట్రం మొత్తం మీద 6 కోట్ల రూపాయల విలువగల చేనేత వస్త్రం తయారవుతున్నది.

చేనేత సంస్థల రాష్ట్ర సలహా మండలి 5 మే సమావేశంలో ఈ లీనీకరణను చర్చిస్తుందని తెలుస్తున్నది

ఇజ్రాయిల్ లో గూఢచారి చర్యలు

రిపబ్లిక్ పొరునితోసహా ఏడుగురి పై అభియోగం

కైరో, ఏప్రిల్ 29

అర్మీనియన్ తెగకు చెందిన ఒక అరబ్ రిపబ్లిక్ పౌరునితో సహా ఏడుగురిపై ఇజ్రాయిల్ ప్రభుత్వం గూఢచారి చర్య జరిపి నట్లు కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసింది.

నాలుగు వేలకు క్రితం యీ గూఢచారి బృందాన్ని పోలీసులు అరెస్టు చేశారు వారివద్ద 5000 సైనిక పత్రాలకు సంబంధించిన ఫోటోలను ప్రాచ్య జర్మన్ పత్రాల మాటలు చేరవేయబోగా యీ అరెస్టు జరిగింది. ఈ గూఢచారులకు నెలకు 500 ఈజిప్షియన్ పౌండ్లు వేతనం కొందరు ఇజ్రాయిలీలు చెల్లిస్తున్నట్లు గూడ ప్రభుత్వ వివరణకర్త వెల్లడించారు. ఈ గూఢచారి బృందంలో అర్మీన్ జాతీయాని పశ్చిమ, జర్మన్ భార్యగూడా ఒకరట కాని ఆమె అరెస్టుగాకుండా తప్పించుకొని గత డిసెంబరులో పశ్చిమ జర్మనీ వెళ్ళిందట.

మధ్యతరగతి వారికి గృహ నిర్మాణం

జీవితభీమా సంస్థచే రు. 104 లక్షల మంజూరు

హైదరాబాదు, ఏప్రిల్ 29

మధ్య తరగతి ఆదాయాల వారికి గృహనిర్మాణ సౌకర్యం కల్పించేందుకు జీవితభీమా సంస్థ నుండి ఇంతవరకు రు. 104 లక్షలు లభించింది

ఈ మొత్తాన్ని యీ గృహనిర్మాణ పథకం క్రింద రుణాలిస్తారు గత ఆర్థిక సంవత్సరంలో రు 85 లక్షలు ప్రత్యేకంగా కేటాయించారు.

సహకార రంగానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా రు 15లక్షలు కేటాయించారు

ఈ పథకానికితోడుగా రాష్ట్రప్రభుత్వం వ్యక్తిగత గృహనిర్మాణ పథకాలను కూడా మంజూరు చేశారు దానిని హైదరాబాదు గృహనిర్మాణ సంస్థలో నిర్వహిస్తారు గృహనిర్మాణ సంస్థకు రు 5 లక్షలు రుణాన్ని మంజూరు చేశారు.

Printed by K. R Pattabhiram, B.A at the "Deccan Chronicle Press 36. Sarojini Devi Road. Secunderabad and published by K R. Nandagopal, L M E E for the Proprietors. Editor P Nageshwara Rao.

సిర్రాలియోన్‌తో రక్షణ ఒడంబడిక

బ్రిటిష్ వలస వ్యవహారాల మంత్రి సూచన

బ్రిటన్, ఏప్రిల్ 29

నూతనంగా స్వతంత్రం పొందిన సిర్రాలియోన్‌తో రక్షణ ఒడంబడిక చేసుకోటానికి బ్రిటన్ సంసిద్ధంగా ఉన్నదని బ్రిటిష్ వలస వ్యవహారాల మంత్రి డంకన్ సాండస్ నిన్న యిక్కడ మాటాడారు. అతే యీ విషయంలో ఎలాంటి ఒత్తిడిగాని, మొహమాటంగాని ఉండబోదని వారు స్పష్ట పరిచారు.

సిర్రాలియోన్ ప్రభుత్వం కోరే పక్షంలో ఆర్థిక, సాంకేతిక సహాయం యివ్వడానికి బ్రిటన్ సంసిద్ధంగా ఉన్నదని గూడా వారు ప్రకటించారు.

గర్భస్రావ నేరానికి వైద్యుని అరెస్టు

బరోడా, ఏప్రిల్ 29

దళరధ్ అనే గ్రామానికి చెందిన ఒక వితంతు యువతికి గత 18 తేది గర్భస్రావం మందు ఇచ్చి, ఆమె మరణానికి దారి తీశాడని నేరంపై సాయోజీ అనువత్రీ వైద్యుడు డాక్టర్ కాజీని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు పూర్వమే కాజీని ఉద్యోగంలో నించి తొలగించారు.

న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవనానికి రెండు వైపుల్ల ఎత్తైన బుద్ధ జయంతి పార్కు నిర్మిస్తున్నారు బుద్ధుని సందేశాలను నిర్మిస్తున్న ఈ పార్కు ఒక ప్రత్యేక సిద్ధాంతాన్ని, ప్రత్యేక జీవిత విధానాన్ని మనకు జ్ఞాపకం చేస్తుంది. అశోక, పాలస చంపక వృక్షాలతోను పొదరిళ్ళతోను అత్యంత మనోహరంగా కానవచ్చే ఈ పార్కుకు నీరు సరఫరా చేయటానికి ఒక నీళ్ళటాకి ఉంది పై చిత్రంలో నీళ్ళటాకిలోనుంచి ప్రవహిస్తున్న కాలువ క్రిందిచిత్రంలో టాకిదృశ్యం.



మీర్ ఆలం సరస్సువద్ద మత్స్య ప్రదర్శనశాల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29

మీర్ ఆలం సరస్సువద్ద వున్న జంతు ప్రదర్శనశాలుద్యానవనంలో మత్స్య ప్రదర్శనశాలను స్థాపించి స్థాపించడానికి ఉదేశించిన పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ వి జాన్ పత్రికా విలేకరులకు తెలియజేశారు. మత్స్య ప్రదర్శనశాల స్థాపనకు రు. 2.5 లక్షలు ఖర్చవుతుందని అన్నారు. విశాఖపట్నంలో మరొక మత్స్య ప్రదర్శనశాలను ఏర్పరచాలని ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో వున్నదని కూడా ఆయన వెల్లడించారు.

సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తిరుపతి, ఏప్రిల్ 29

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ఈ పట్టణంలో నిర్వహిస్తున్న వసతి గృహ వార్షికోత్సవం ఈ నెల 25 న జరిగింది. ఈ ఉత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వహణాధికారి శ్రీ సి అన్నారావు అధ్యక్షత వహించారు. సభలో వార్షిక నివేదికను శ్రీ కుమారస్వామి పిళ్ళై సమర్పించారు.

శ్రీ అన్నారావుగారు వెనుకబడిన జాతుల సంక్షేమానికి మన ప్రభుత్వం సాగిస్తున్న బృహత్ప్రయత్నాలను ప్రశంసిస్తూ, తృతీయ ప్రణాళికలో వెనుకబడిన జాతులపురోభివృద్ధికి ప్రభుత్వం ఇంకా అధికంగా ధన సహాయంచేస్తున్నదని గాఢంగా నమ్ముతున్నామన్నారు.

సరియైన వసతి గృహ వసతులు లేనందున చాలామంది హరిజన బాలికలు విద్యాభ్యాసం సాగించటానికి వీలుపడటంలేదని, తిరుమల-తిరుపతి దేవస్థానంవారు తిరుపతిలో హరిజన బాలికావసతి గృహంనెల కోల్పోట్టయితే ఈ సమస్య విడిపోతుందని శ్రీ గంగాధరం, యీ సమయంలో విజ్ఞప్తి చేశారు.

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ యస్. సబ్బాయ శర్మ, ఈ జిల్లాలో హరిజనుల సాంఘిక పురోభివృద్ధి ఎలా, ఎంతగాజరిగిందోవివరించారు

ఎన్నికలకు కాంగ్రెసు హరిజన అభ్యర్థులు

(o)

దరఖాస్తులు ఆహ్వానిస్తూ దళితజాతి సంఘం ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 29

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు తరపున హరిజన అభ్యర్థులను శిఫారసు చేసే కార్యభారాన్ని భారతీయ దళితజాతి సంఘ ఆంధ్రశాఖ చేపట్టింది.

శ్రీ జగ్జీవన్‌రాం నాయకత్వాన నడుస్తున్న యీ సంస్థను అఖిల భారత కాంగ్రెసు సంఘం అనుబంధ సంఘంగా గుర్తించింది. యోగ్యులైన వారినే అభ్యర్థులుగా సిఫారసు చేయవలసిందిగా శ్రీ జగ్జీవన్‌రామ్ ఒక సర్క్యులర్ పంపారు.

కాంగ్రెసు తరపున హరిజన నియోజక వర్గాలలో అభ్యర్థులుగా ఉండ గోరేవారు మే 10 తేది లోగా దరఖాస్తులు పంపుకోవాలని దళితజాతి సంఘ కార్యవర్గం గతరాత్రి ఇక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించింది

లక్సెంబర్గుతో దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారత రిపబ్లిక్, లక్సెంబర్గుల మధ్య ఇప్పుడు ఉన్న స్నేహ సంబంధాలను ఇంకా దృఢతరం చేసే ఉద్దేశంతో భారత ప్రభుత్వం లక్సెంబర్గు ప్రభుత్వ అమోదంతో లక్సెంబర్గులోని తమ దౌత్య ప్రతినిధి కార్యాలయాన్ని రాయబార కార్యాలయ స్థాయికి వెంటనే పెంచాలని నిర్ణయించింది.

లక్సెంబర్గులో ప్రస్తుతం భారత దేశం తరపున దౌత్య ప్రతినిధిగా వ్యవహరిస్తున్న డాక్టరు ఎమ్. ఎ రాఫీ ఇకముందు లక్సెంబర్గులో భారత రాయబారిగా పనిచేస్తారు. ఆయన మకాం బ్రస్సెల్సులో ఉంటుంది.

అంగోలాకు అదనపు బలాల చేరవేత

లిస్బన్, ఏప్రిల్ 29

అంగోలాలోని పోర్చుగీస్ రక్షణ బలాలకు అదనపు సహాయంగా నౌకా, విమాన దళాలు, ఆయుధాలు పంపినట్టు పోర్చుగీస్ సమాచార మంత్రిత్వశాఖ ఎన్నో ప్రకటించింది

బుద్ధం శరణం గచ్ఛామి

1

ఈ మహా స్వర్గఖండ మొనరింపుము! ఘోరహాలాహలమ్ము ది
వ్యామృత మాచరింపుము, "జయోస్తు"కుమార! శిరసుపై అహిం
సా మకుటద్యుతుల్ దశదిశల్ వెలిగింప ప్రపంచ మెల్ల నీ
ప్రేమరసైక వృష్టి గురిపింపుమురాకరుణా కళాధరా!

2

ప్రేయసి ప్రేమలోన కనిపించెడి తీయని స్వర్గమొక్కటే
ధ్యేయముకాదు, హీను లతిదీనులు మానతనుల్ దరిద్ర నా
రాయణు లేక్షుచుండిరి, తదశ్రువులన్ తుడువంగబొమ్ము నీ
ప్రేయసితోడ, నీకట లభించును కొట్లకొలంది స్వర్గముల్.

3

కాంతిలోనుండి కటికచీకటులలోన
కలిసిపోవుచు నున్నాడు కరుణమూర్తి;
కటిక చీకట్లలోనుండి కాంతిలోన
పతిత పావనుడై బయల్పడగనేమొ!!

—కరుణశ్రీ

గుంటూరు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టరు కోటయ్యహత్యాస్మరణం

(ఆంధ్రభూమి విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

ఉద్యోగ విధిపై ఇక్కడకువచ్చిన గుంటూరు రైల్వే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు కోటయ్య గతరాత్రి ఇక్కడ చిలకలగూడా లోని బంధువుల ఇంట్లో ఆకస్మికంగా మరణించారు

రాత్రి 8 గంటలకు భోజనం చేసి మామూలుగా నిద్రపోయారు. గం॥ 11 80 ప్రాంతంలో లేచి, కాసేపు మంచినీళ్ళు త్రాగి, గుండెలో నొప్పిగా వుందని చెప్పారు. అప్పటికప్పుడు గాంధి వైద్యాలయానికి శ్రీ కోటయ్యను తీసుకు వెళ్ళారు. కాని మందు యివ్వకముందే కోటయ్యగారు ఆకస్మికంగా మరణించారు.

ఉస్మానియా వైద్యాలయంలో శవపరీక్షానంతరం, కోటయ్యగారి భౌతిక కాయాన్ని వేటయవాడకు పంపుతున్నారు

ఒక సంవత్సరంలో 420 మంది గని కార్మికుల దుర్మరణం

(o)

1958 లో 2797 ప్రమాదాలు,

ఝూరియా, ఏప్రిల్ 29

ఒక్క సంవత్సరంలో (1958) సంభవించిన బొగ్గు గనుల ప్రమాదాలలో 420 మంది మరణించారు.

ఆ సంవత్సరంలో 2797 గని ప్రమాదాలు సంభవించాయి మరణించిన వారు గాక, మరో 2883 మంది తీవ్రంగా గాయ పడ్డారు.

1957 లో జరిగిన గని ప్రమాదాలలో 182 మంది కార్మికులు మరణించారు. ఈ సంవత్సరంలో (1958) మరణాలు ఎక్కువ గావటానికి రెండు పెద్దగని ప్రమాదాలు కారణం 'బిన్నకూరి'గని ప్రమాదంలో 176 గురు, భొవ్రాల్ గని ప్రమాదంలో 28 మంది మరణించారు.

1958 లో దేశం మొత్తం మీద 854 బొగ్గు గనులు 2610 ఇతర గనులలో పని జరిగింది. 1958 లో అన్ని బొగ్గుగనులలోను కలిపి మొత్తం 4 56 80, 767 టన్నుల బొగ్గు ఉత్పత్తయింది.

రష్యాసహాయం నిలిపివేత

లువాంగ్ ప్రభాంగ్, ఏప్రిల్ 29

పాథెట్ లావోస్ దళాలకు విమానాలలో నింపి సైనిక సామాగ్రి సహాయం చేసే కార్యక్రమాన్ని రష్యా విరమించుకున్నదని లావోస్ సర్వసేనాని నేడిక్కడ తెల్పారు.

గత బుధవారం నుంచి యీ సహాయం నిలిచి పోయిందన్నారు.

లావోస్ మాజీ రాజు శ్రీశవాంగ్ అంత్యక్రియలకు రక్షణ మంత్రి రాలేకపోయారు - మరి కొందరు మంత్రులు గూడా రాలేదు. విమానంలో చోటు లేకపోయినందున రక్షణ మంత్రి ఫొమా తన ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకున్నట్ప్రభుత్వ ఉన్నత వర్గాలద్వారా తెలిసింది.

అరితేరిన గజదొంగ అరెస్టు

సుల్తాన్‌బజారు పోలీసుల చర్య

హైదరాబాదు, ఏప్రిల్ 29

నాంపల్లిని వాసి అయిన తహేర్ పరవుల తీపుద్దీన్ అనే వ్యక్తిని సుల్తాన్‌బజారు పోలీసులు దొంగతనం, ఇండ్లకు కన్నాలు వేయడం మొదలైన నేరాలక్రింద అరెస్టుచేశారు ఇతని వయస్సు 24 ఏండ్లు ఇతను ఇదివరలో ఒక డజను సార్లకు పైగా అనేక నేరాలకు జైల్లో గడిపాడు. ఇతనిని సోదాచేయగా అనేక రిస్టు వాచీలు, ఆలారం గడియారాలు ఒక కెమేరా మొదలైన ఒక వెయ్యి రూపాయలు విలువగల సామగ్రి దొరికింది.

నోట్లోసిగరెటు, చేతిలో సిగరెట్టు డబ్బా పట్టుకొని మంచి దుస్తులు వేసుకుని తిరుగుతుండగా పోలీసులు స్టైలుగా తీసుకొని వెళ్లారు.

ఇతను ధారాళంగా ఇంగ్లీషు మాట్లాడగలడు. తహేర్ పూర్వపు సివిల్ సర్జన్ కొడుకు. ధనవంతుల తోనే ఇతను కాలం వెళ్లబుచ్చుతూంటాడు. క్లబ్‌లకు వెళ్లుతుంటాడు. మదుపు సేవిస్తాడు. ధనవంతుల ఇండ్లలోకి వెళ్ళి, వారితో మాటాడుతూ, చేతికందిన దానిని కైంకర్యం చేస్తుంటాడు.

వారంరోజులలో ఆయుధాలను ప్రభుత్వానికిఅప్పగించాలి

శ్రీ లంక ప్రభుత్వం ఉత్తరువు

కొలంబో, ఏప్రిల్ 29

బటికాలో, అంపారాయ్ జిల్లాలలో తమిళభాషమాట్లాడేవారందరూ తమ ఆయుధాలను వారంరోజులలోగా ప్రభుత్వానికి స్వాధీన పరచమని శ్రీ లంక ప్రభుత్వం నేడు ఒక ఆదేశాన్ని ఇచ్చింది.

రక్షణదళాలకు నిరోధం కలిగిస్తూన్నందున యీ ప్రాంతాలపై యీ చర్య తీసుకోకతప్పలేదని ప్రభుత్వం అన్నది.

బుద్ధజయంతి సందర్భంలో ప్రజలు ప్రజలలో విభేదాలను రేకెత్తించే వదంతులను అరికట్టవలసినదిగా శ్రీమతి సిరిమావో బండార్ నాయకే విజ్ఞప్తిచేస్తుంది.

మే దినోత్సవసందర్భంలో సభల సమావేశాలు జరుపుకోడానికి వీలుగా నిషేధాజ్ఞలన్నిటి ప్రభుత్వం సడలించింది. అయితే యీ సభాసేశాల్లో 50మందికన్నా ఎక్కువ పాల్గొనరాదనికూడా యీ ఉత్తరువులో ఉన్నది

హైదరాబాద్, ఏప్రిల్ 28

హైదరాబాదులోని రిజర్వుబ్యాంకు ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ ఎస్ మూర్తి గత కొంతకాలం అస్వస్థులుగావుండి ఉస్మానియా ఆస్పత్రిలో మృతినొందారు

లండన్, ఏప్రిల్ 29

పూనాలోని సైనిక సిబ్బంది వైద్య కళాశాల అధ్యాపకుడు మేజర్ జనరల్ పి. పి. కపిల, న్యూఢిల్లీ వైద్య కళాశాల అధ్యాపకులు కల్నల్ విగ్‌లను రాయల్ కాలేజి ఆఫ్ మొన్న ఫెలో ఎన్నుకున్నారు.

వేసవికాలంలో ధరించదగిన దుస్తులు

బాబా సూట్లు, నైలాన్ బుషర్టులు టైలు సాక్సు, ఝూంగీస్, బనియన్లు, బేనరీస్, ఈత దుస్తులు ఇంకా

1001 రకాలలో అందమైన దుస్తులు

ఏప్పుడూ మీకోసం ఎదురుచూస్తూ ఉంటాయి

ఒక సారి వచ్చి నచ్చిన వాటిని ఎన్నుకోండి

డ్రెస్ ల్యాండ్

(దక్షిణాదిని ఉన్న బోరూము లన్నిటిలో పెద్దది)
43. బషీర్‌బాగ్, గాంధీ మెడికల్ కాలేజి ఎదుట,
హైదరాబాద్

శుక్రవారం మే 5 వ తేదీన మధ్యాహ్నం 2-30కు మ్యాటినీతో విడుదల...

ప్రతి కుటుంబం చూచి తీరవలసిన ప్రయోజనాత్మక చిత్రం

డి. బి యన్ వారి

పెండ్లి పిలుపు

* యన్. టి. రామారావు,
* దేవిక,
* రేలంగి,
* గిరిజ,
* కన్నాంబ,
* సి.యస్.ఆర్,
* సూర్యకాంతం,

నిర్మాత డి.బి.ఎన్. దర్శకత్వం ఎ.శేషగిరిరావు
సంగీతం ప్రసాదరావు పాటలు శ్రీశ్రీ, ఆరుద్ర

అశోక్
హైదరాబాద్ సికింద్రాబాద్
2.30, 6.00 9.30.

— పూర్ణా పిక్చర్సు విడుదల —

10 వ దిగ్విజయ సంయుక్తవారం!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

★ భార్యాభర్తలు ★

* నాగేశ్వరరావు,
* కృష్ణకుమారి,
* రేలంగి,
* గుమ్మడి,
* రమణారెడ్డి,
* పద్మనాభం,
* గిరిజ,
* సూర్యకాంతం,
* సంధ్య,

కమల్ రాజ్యేశ్వరి
హైదరాబాద్ సికిందరాబాద్
శ్రీనివాస్
వరంగల్
3 ఆటలు: 2.30, 6.00, 9.30.
— నవయుగ రిలీజ్ —

4వ దిగ్విజయ సంయుక్త వారం
ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి

ససురాల్

రాజేంద్రకుమార్, నరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుస్సేన్, శుభాఖోటి, దూమల్.

నిర్మాత ప్రసాద్ దర్శకత్వం టి. ప్రకాశరావు సంగీతం శంకర్‌జైకిషన్

రాయల్-హైదరాబాద్ ప్యారడైజ్-సికిందరాబాద్
3 ఆటలు: 3-00, 6-15, 9-30.
రమేశ్ - నిజామాబాద్.
— ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
వకీల్ ప్రొడక్షన్స్ వారి

క్యాయే బంబైహై?

నటీనటులు: నిశి, మారుతి, డబ్ల్యు.ఎమ్.ఖాన్, తుంతుంగ్.

నిర్మాత. దర్శకుడు నానూభాయ్ వకీల్ సంగీతం బిపిన్‌గుప్త

అశోక్-హైదరాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
— రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్ —